అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :294 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ గురువారం- 07 - మే - 2026



## 2028 నాటికి 80% ఏసీలు ఏపీలోనే..
## దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

- శ్రీసిటీలో ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు, వాటిలో 50శాతం మహిళలకే వచ్చాయని వ్యాఖ్య
- 2028 నాటికి దేశంలోని 80శాతం ఏసీలు ఏపీలోనే తయారీ లక్ష్యమన్న మంత్రి
- యువత కోసం మే చివరిలో 'నైపుణ్యం' పేరుతో ఏఐ ఆధారిత స్కిల్ పోర్టల్
- రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- ఏపీని దేశానికి 'కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్

2 లో

ఏపీని దేశంలోనే కీలక పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని, త్వరలోనే రాష్ట్రాన్ని 'భారతదేశపు కూల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ప్రముఖ ఏసీ తయారీ సంస్థ 'క్యారియర్' యూనిట్ ఏర్పాటుకు జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

## 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం : మోదీ



ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని భారత్, వియత్నాం నిర్ణయించాయి. ఆర్థిక, రక్షణ సహకారాన్ని మరింత విస్తరించాలని నిశ్చయించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం

## రైతు సంగ్రామ సదస్సులో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్

- వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ రైతు సంగ్రామ సదస్సు
- కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ఒక నయవంచన అని వెల్లడి
- రైతుల సంక్షేమం కోసం రేవంత్ ఢిల్లీ నుంచి ఒక్క పైసా కూడా తీసుకురాలేదని విమర్శ



2 లో..

వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు.

## తొలి ఎన్నికల్లోనే టీవీకే సంచలనం...
## ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులతో విజయ్ వ్యూహం సక్సెస్


- తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే సత్తా చాటిన టీవీకే
- ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్న విజయ్ పార్టీ
- ఆరుగురు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టిన సీమాన్ పార్టీ ప్రయోగం విఫలం
- 108 స్థానాలతో తమిళనాట అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే



తమిళనాడు రాజకీయాల్లో నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తన తొలి అసెంబ్లీ ఎన్నికల్లోనే సంచలనం సృష్టించింది. ప్రధాన ద్రవిడ పార్టీలన్నీ దూరంగా పెట్టిన ఒక సాహసోపేతమైన ప్రయోగానికి టీవీకే శ్రీకారం చుట్టిం ది. ఇద్దరు బ్రాహ్మణ

## అలా చేస్తే కేసులు వాపస్ : మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

- బాధితులకు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకుంటామన్న న్యాయవాది
- కానీ ఈ కేసులో ఆమె తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం
- మంగ్లీ, ఆమె సోదరుడిపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో కేసులు మోదయ్యాయని వెల్లడి
- వీటికి వారు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న



మైక్రోఫైనాన్స్ కేసులో గాయని మంగ్లీపై న్యాయవాది సుబ్బారావు కీలక సూచన చేశారు. ఈ కేసులోని బాధితులకు మంగ్లీ, ఆమె సోదరుడు డబ్బులు చెల్లిస్తే కేసులు వాపస్ తీసుకోవడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

## భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు

- ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యాయి.
- పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం
- ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం
- చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చ
- మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు
- మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు
- గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం





అక్కడో పని ఇక్కడో పని చేపట్టడం కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టులో చేపట్టిన అన్ని ప్యాకేజీల వివరాలను సమగ్రంగా తయారు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు టీఎంసీ పనులతో సహా అన్నింటిలోనూ భూసేకరణ, జరిగిన పని, చేయాల్సిన పని ఇలా అన్ని వివరాలు ఉండాలని సూచించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మిగతా..2లో

## రఘురాం రాజన్‌తో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్..
### తెలంగాణ అభివృద్ధికి కీలక సూచనలు



- మాజీ ఆర్‌బీఐ గవర్నర్ రఘురాం రాజన్‌తో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై కీలక చర్చ
- విద్యావ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ప్రధానంగా దృష్టి
- నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లను ప్రోత్సహించాలని రాజన్ సూచన

తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్‌తో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిన్న జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మిగతా..2లో

## తమిళనాడులో విజయ్ పార్టీకి కాంగ్రెస్ జై.. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు



2 లో

- తమిళనాడులో విజయ్ పార్టీకి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్
- టీవీకేకు 108 సీట్లు రాగా, మెజార్టీకి మరో 10 సీట్లు అవసరం
- లౌకిక, స్థిరమైన ప్రభుత్వం ఏర్పాటుకే తమ మద్దతన్న కార్తీ చిదంబరం
- తమకు మద్దతు ఇవ్వాలని టీవీకే అధికారికంగా లేఖ రాసిందని వెల్లడి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి మద్దతిచ్చి, ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించాలని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్ణయించింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం బుధవారం ధ్రువీకరించారు. తమిళనాడు ప్రజలు లౌకిక మార్పును కోరుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## శబరిమల సెగ.. కేరళలో ఆ ఇద్దరు మంత్రుల ఓటమికి 'దేవస్వం' కారణమైందా?




2 లో

- కేరళ ఎన్నికల్లో ఇద్దరు దేవస్వం శాఖ మంత్రుల ఓటమి
- విజయన్ ప్రభుత్వంలో పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ పరాజయం
- శబరిమల బంగారు కుంభకోణం ఆరోపణలను ప్రచారాస్త్రంగా వాడిన విపక్షాలు
- లెఫ్ట్ ఫ్రంట్ ఓటమిలో అయ్యప్ప ఆలయ వివాదం పాత్రపై రాజకీయ వర్గాల్లో చర్చ
- ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు శబరిమల అంశం కూడా ప్రభావం చూపిందన్న విశ్లేషణలు

కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలగా, ఇప్పుడు కీలకమైన ప్రశ్న రాజకీయ వర్గాలను తొలిచేస్తోంది. పినరయి విజయన్ ప్రభుత్వంలో రెండు దఫాలుగా దేవస్వం (దేవదాయ) శాఖను పర్యవేక్షించిన ఇద్దరు సీనియర్ మంత్రుల ఓటమికి శబరిమల వివాదానికి ఏమైనా సంబంధం ఉందా? అయ్యప్ప ఆలయ వ్యవహారాలు, దాని చుట్టూ అల్లుకున్న ఆరోపణలు వారి పరాజయాన్ని శాసించాయా..? - మిగతా 2 లో

## రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్.. హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు



- హెల్మెట్ లేని నేతలకు రెట్టింపు జరిమానా విధించాలని మంత్రి ఆదేశం
- అనకాపల్లి జిల్లాలో రోడ్డు భద్రత బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి అనిత
- నిబంధనలు ఉల్లంఘిస్తే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టీకరణ
- హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ప్రజలకు పిలుపు
- నియోజకవర్గంలో రోడ్డు ప్రమాద మరణాలపై ఆవేదన వ్యక్తం చేసిన అనిత

2లో

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు - 39 వేల ఉద్యోగాలు - ఎస్ఐపీబీ కీలక నిర్ణయాలివే..

- సీఎం అధ్యక్షతన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు సమావేశం
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ ఎస్ఐపీబీ ఆమోదం
- రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం, 39 వేల మందికి ఉద్యోగాలు
- గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలి
- అనుమతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడదు
- కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలి



రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో భారీ అడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపీబీ సమా వేశంలో రూ.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలపగా, వీటి ద్వారా దాదాపు 39 వేల మందికి ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. విశాఖలో రిలయన్స్ డేటా సెంటర్‌కు గ్రీన్ సిగ్నల్‌తో పాటు శక్తి, పరిశ్రమలు, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో విస్తృత ప్రాజెక్టులు ముం దుకు వచ్చాయి. అనుమతుల నుంచి ప్రారంభోత్సవం వరకు ప్రతి దశలో వేగం, పారదర్శకతతో ఏపీకి ప్రత్యేక బ్రాండ్ తీసుకురావాలని




2 లో

## ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..
## క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- శ్రీసిటీలో క్యారియర్ ఏసీల తయారీ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి
- రూ.1000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు.. 3000 మందికి ఉపాధి అవకాశాలు
- సీఎం చంద్రబాబు తన గదిని 17డిగ్రీల వద్ద ఉంచుతారని లోకేశ్ సరదా వ్యాఖ్య
- డేటా సెంటర్లను ఆకర్షించడమే కాదు, వాటి తయారీ వ్యవస్థనే నిర్మిస్తున్నామన్న లోకేశ్
- డేటా సెంటర్ల రంగంలో ఏపీ అగ్రగామిగా నిలుస్తుందని ధీమా

ఏపీని పారిశ్రామికంగా, సాంకేతికంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లాలోని శ్రీసిటీలో ప్రపంచ ప్రసిద్ధ ఎయిర్ కండిషనర్ల తయారీ సంస్థ 'క్యారియర్ గ్లోబల్' యూనిట్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం క్యారియర్ సంస్థ సుమారు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,000 మందికి ఉపాధి, జీవనోపాధి అవకాశాలు లభించనున్నాయి.

## 2028 నాటికి 80% ఏసీలు ఏపీలోనే..

## దేశానికి 'కూల్ క్యాపిటల్'గా ఆంధ్రప్రదేశ్: మంత్రి లోకేశ్

**మొదటిపేజీ తరువాయి -** ఆయన మాట్లా డుతూ, 2028 నాటికి భారత దేశానికి అవసరమైన 80 శాతం ఎయిర్ కండిషనర్లను (ఏసీ) ఏపీలోనే తయారు చేసే స్థాయికి ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. శ్రీసిటీ సాధించిన ప్రగతిని వివరిస్తూ... "సుమారు 8,500 ఎకరాల్లో విస్తరించి ఉన్న శ్రీసిటీలో 31 దేశాలకు చెందిన 250 కంపెనీలు తమ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇక్కడి నుంచి ఏటా 6 బిలియన్ డాలర్లకు పైగా విలువైన ఎగుమతులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 70,000 ఉద్యోగాలు సృష్టించబడ్డాయి. అందులో 50 శాతం ఉద్యోగాలు మహిళలకు దక్కడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని లోకేశ్ తెలిపారు. ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ నుంచి ఫుడ్ ప్రాసెసింగ్ వరకు విభిన్న రంగాల్లో శ్రీసిటీ 'మేక్ ఇన్ ఇండియా', 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్'కు ప్రతీకగా నిలుస్తోందని, క్యారియర్ రాకతో ఈ ప్రగతి ప్రస్థానంలో మరో మైలురాయి చేరిందని ఆయన పేర్కొన్నారు. ఏపీని ఏసీ తయారీ రంగంలో అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంపై మాట్లాడుతూ.. "ఇప్పటికే 9 ప్రముఖ ఏసీ తయారీ కంపెనీలు, 30కి పైగా అనుబంధ పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. ఈ ఎకోసిస్టమ్‌లో సుమారు రూ. 12,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 2027 నాటికి దేశంలోని 60% ఏసీలను ఇక్కడే తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పుడు క్యారియర్ రాకతో 2028 నాటికి 80% లక్ష్యాన్ని చేరుకుంటాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి క్లస్టర్ ఆధారిత వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు మంత్రి వివరించారు. "భవిష్యత్తు మొత్తం ఎకోసిస్టమ్స్, క్లస్టర్లదే. ఒక ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులు, పరికరాల నుంచి పూర్తిస్థాయి తయారీ వరకు ఒకేచోట ఉండేలా వర్టికల్ ఇంటిగ్రేషన్‌తో పాటు, మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్య శిక్షణ వంటి అంశాలతో హారిజాంటల్ ఇంటిగ్రేషన్‌పైనా దృష్టి సారించాం" అని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 22 పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఏసీ క్లస్టర్, గ్లాస్ క్లస్టర్, స్పేస్ సిటీ, పునరుత్పాదక ఇంధన క్లస్టర్, డేటా సెంటర్ క్లస్టర్ వంటివి వీటిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న మరో కీలక నిర్ణయాన్ని లోకేశ్ ప్రకటించారు. "యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు 'నైపుణ్యం' పేరుతో ఒక సంభాషణ ఆధారిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్ అసెస్‌మెంట్ పోర్టల్‌ను ఈ మే నెలాఖరులోగా ప్రారంభిస్తున్నాం" అని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

## రైతు సంగ్రామ సదస్సులో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేటీఆర్



**మొదటిపేజీ తరువాయి -** నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించలేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపించారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేతలను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో విజయ్ పార్టీకి

## కాంగ్రెస్ జై.. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు

**మొదటిపేజీ తరువాయి -** ఏఎన్ఐ వార్తా సంస్థతో కార్తీ చిదంబరం మాట్లాడుతూ... "టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతివ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. టీవీకే 108 స్థానాలు గెలుచుకుంది. తమిళనాడు ప్రజలు ఆ పార్టీ నాయకత్వంలోనే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. మెజార్టీకి అవసరమైన సంఖ్యాబలాన్ని సమకూర్చుకోవడానికి టీవీకే అధికారికంగా కాంగ్రెస్ పార్టీని సంప్రదించింది. దీనిపై మా పార్టీలోని అన్ని వేదికల్లో చర్చించి, ఏకగ్రీవంగా మద్దతు ఇవ్వాలని తీర్మానించాం. ప్రజలు కేవలం మార్పునే కాదు, లౌకిక ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. అందుకే తమిళనాడులో ఒక స్థిరమైన, లౌకిక ప్రభుత్వం ఏర్పడటానికి మేము సహాయం చేస్తున్నాము" అని వివరించారు. అంతకుముందు టీవీకే, కాంగ్రెస్ మధ్య పొత్తుపై ఊహాగానాలు రాగా, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి గిరీష్ చోడంకర్ దీనిపై స్పష్టతనిచ్చారు. మద్దతు కోరుతూ టీవీకే తమ పార్టీకి లేఖ రాసిందని, దానిపై ఢిల్లీలోని అధిష్ఠానం చర్చించిందని తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నేతలు, నూతన ఎమ్మెల్యేలతో కలిసి నిర్వహించే మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన చెప్పారు. "మా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు టీవీకే లేఖ ఇచ్చింది. దీనిపై నిన్న ఢిల్లీలో చర్చ జరిగింది. తదుపరి కార్యాచరణను ఉదయం 11 గంటలకు సత్యమూర్తి భవన్‌లో తెలియజేస్తాం" అని చోడంకర్ పేర్కొన్నారు. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. టీవీకే 108 స్థానాల్లో గెలుపొంది మెజార్టీకి 10 సీట్ల దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మద్దతుతో పాటు లెఫ్ట్ ఫ్రంట్ వంటి ఇతర చిన్న పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు టీవీకే సిద్ధమవుతోంది.

### శబరిమల సెగ..

## కేరళలో ఆ ఇద్దరు మంత్రుల ఓటమికి 'దేవస్వం' కారణమైందా?



**మొదటిపేజీ తరువాయి -** అనే దానిపై తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఇటీవల ముగిసిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) సీనియర్ నేతలు, మంత్రులుగా పనిచేసిన కడకంపల్లి సురేంద్రన్, వీఎన్ వాసవన్ అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. 2016-21 మధ్య లెఫ్ట్ ప్రభుత్వంలో దేవస్వం మంత్రిగా పనిచేసిన సురేంద్రన్, కాజకూటం నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. అయితే, బీజేపీ సీనియర్ నేత వి. మురళీధరన్ చేతిలో ఆయన ఓడిపోయారు. అలాగే, 2021-26 మధ్య దేవస్వం శాఖను చూసిన వాసవన్, తన సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నాటకం సురేశ్ చేతిలో పరాజయం చవిచూశారు. ఈ ఓటముల వెనుక ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక సమీకరణాలు ఉన్నప్పటికీ, శబరిమల అంశం ప్రచారంలో ప్రధానంగా నిలిచింది. ముఖ్యంగా 'శబరిమల బంగారు కుంభకోణం' ఆరోపణలను కాంగ్రెస్, బీజేపీలు తమ ప్రచారాస్త్రంగా మార్చుకున్నాయి. ఈ ఇద్దరు మంత్రులనే కాకుండా మొత్తం లెఫ్ట్ ప్రభుత్వంపైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. ఆలయ వ్యవహారాల నిర్వహణలో ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మలచుకోవడంలో విపక్షాలు సఫల మయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కేరళలో శబరిమల కేవలం ఒక పుణ్యక్షేత్రం కాదు, అదొక సున్నితమైన భావోద్వేగ, రాజకీయ అంశం. అయ్యప్ప ఆలయానికి సంబంధించిన ఏ చిన్న వివాదమైనా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ ఎన్నికల్లో ఆ నమ్మకాన్ని, సెంటిమెంట్‌ను విపక్షాలు బలంగా ఉపయోగించుకున్నాయి. దేవస్వం శాఖతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఇద్దరు మంత్రులు ఒకేసారి ఓడిపోవడం యాదృచ్ఛికమా? లేక శబరిమల వివాదాల ప్రభావమా? అనేదానికి స్పష్టమైన సమాధానం చెప్పలేకపోయినా, ఈ పరిణామం లెఫ్ట్ ఫ్రంట్‌కు ఇబ్బందికర ప్రశ్నలను మిగిల్చింది. విశ్వాసం, పాలన ముడిపడి ఉన్న కేరళ రాజకీయాల్లో నమ్మకాలకు సంబంధించిన అంశాలు ఎన్నికల ఫలితాలను ఎంతగా ప్రభావితం చేస్తాయో ఈ తీర్పు స్పష్టం చేస్తోంది.

# కాళేశ్వరం ప్రాజెక్టు పనులపై సమగ్రంగా పూర్తి వివరాలు సమర్పించండి

**మొదటిపేజీ తరువాయి -** శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి ఉమ్మడి నిజామాబాద్‌కు నీటిని మళ్లించే 21, 22 ప్యాకేజీల పనుల గురించి ఇటీవల సీఎం సమీక్షించారు. మాసాని, మంచిప్ప చెరువుల సామర్థ్యం పెంచడానికి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు, మళ్లీ రద్దు చేయడం, కొత్తగా ఐదు టీఎంసీలతో చెరువుల కెపాసిటీని పెంచి నీటిని సప్లై చేయడం తదితర ప్రతిపాదనలపై సమీక్షలో చర్చకు వచ్చాయి. 0.2 టీఎంసీ సామర్థ్యం గల చెరువు నుంచి ఐదు టీఎంసీల నీటిని ఎలా ఇవ్వగలరని, పనులు చేపట్టడం, తర్వాత సమస్యలు రావడం కాకుండా అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మల్లన్నసాగర్ వరకు చేపట్టిన అదనపు టీఎంసీ పనులు కూడా ఆగిపోయాయి.

ఈ పనులు పూర్తయితే గానీ మల్లన్నసాగర్ నుంచి లక్ష్యం మేరకు నీటిని ఇవ్వడం ఏ మాత్రం వీలుకాదు. మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ తాగునీటికి, మూసీ పునరుజ్జీవనానికి 20 టీఎంసీల వినియోగంతో పనులను చేపట్టారు. ఈ పనులు ప్రారంభమై వేగంగా జరుగుతున్నాయి. రెండేళ్లలో వీటిని పూర్తి చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకొంది. ఈ నీటి మళ్లింపు పథకం పూర్తయి ఎల్లంపల్లి నుంచి మల్లన్నసాగర్‌కు అదనపు టీఎంసీ నీటిని మళ్లించే పనులు పూర్తికాకుంటే సమస్య ఉత్పన్నం కావడం తథ్యం. ఈ పనుల్లో 60 నుంచి 70 శాతం వరకు ఇప్పటికే పూర్తయ్యాయి. సర్జ్‌పూల్‌లు, పంపుహౌస్‌లు, డెలివరీ సిస్టర్న్ లాంటి పనులు 80 నుంచి 90 శాతం జరగగా మరో రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తే మొత్తం పనులు పూర్తవుతాయని అధికారులు నివేదికలు సమర్పించారు. ప్యాకేజీల వారీగా వివరాలు అందజేయాలని సీఎం సూచించినట్లు సమాచారం. చేయాల్సిన పని, ఇప్పటివరకు జరిగిన పని, భూసేకరణ ఇంకా ఎంత చేయాలి

పెండింగ్ బిల్లుల మొత్తం ఎంత ఉన్నాయి, ప్రస్తుతం పనులు పూర్తి చేయాలంటే వాస్తవంగా ఎంత బడ్జెట్ అవసరం ఇలా అన్ని వివరాలను సమగ్రంగా వారం రోజుల్లో అందజేయాలని ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న అన్ని రకాల సమస్యలు నివేదికలో ఉండాలని స్పష్టం సీఎం చేసినట్లు తెలిసింది. దీంతో పాటు మల్లన్నసాగర్ దిగువన ఆయకట్టుకు నీటిని సరఫరా చేసే పనులు, కాలువల పనులు, రిజర్వాయర్ల నిర్మాణం ఇలా అన్ని వివరాలను అందజేయాలని సూచించడంతో ఈ వివరాల తయారీలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిమగ్నమయ్యారు.

ఆదిలాబాద్ జిల్లాలోని తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు ప్రాణహిత నది నీటిని మళ్లించే పథకం గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీటిపారుదల శాఖ అధికారులు మరోసారి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మాణ స్థలం, పూర్తి స్థాయి నీటిమట్టం 150 మీటర్లు లేదా 149 మీటర్లు ఇలా పలు అంశాలపై సోమవారం క్యాబినెట్ సమావేశానికి ముందుగా కన్సల్టెన్సీ సంస్థ, నీటిపారుదల శాఖ అధికారులతో చర్చ జరగ్గా, నిర్మాణ స్థలాన్ని పరిశీలించారా? అని సీఎం ప్రశ్నించినట్లు విశ్వసనీయ సమాచారం. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించకుండా చెప్పొద్దని, గాలిలో మేడలు కట్టొద్దని, గత అనుభవాలను చూసి కూడా మళ్లీ అలాగే వ్యవహరిస్తే ఎలా అని కొంతమంది అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తుది నిర్ణయం తీసుకొని ఇప్పుడు పని ప్రారంభించగలమా? అని ప్రశ్నించగా పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు ఆయనకు తెలిపారు. ఇప్పటివరకు ఏం చేశారని, పని ప్రారంభించడానికి ముందు అవసరమైన ప్రక్రియ పూర్తి చేయకుంటే పనుల్లో తీవ్ర జాప్యం జరిగి

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు

**మొదటిపేజీ తరువాయి -** ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 25 ప్రాజెక్టులకు సంబంధించిన భారీ పెట్టుబడులకు కీలక నిర్ణయాలు తీసుకుంది. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ప్రతిపాదనలు ఒప్పం దాలుగా, ఒప్పందాలు నేలమీద పెట్టుబడులుగా మారాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

అను మతుల జారీ విషయంలో ఒక్కరోజు కూడా ఆలస్యం ఉండకూడదని, పరిశ్రమలు త్వరితగతిన స్థాపన దశకు చేరుకునేలా సమన్వయం అవ సరమని స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం, "వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్" లక్ష్యాన్ని సాధిం చడంలో వాటి పాత్ర కీలకమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తు లకు విలువ జోడింపు, గ్యాస్ పైప్‌లైన్ వంటి మౌలిక వసతుల విస్తరణపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టు బడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారా లని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకు స్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దిష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. నంద్యాలలో క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రిడ్ త్రీ రూ.155 కోట్లతో 40 ఉద్యోగాలు, అనంతపురంలో క్లీన్ ఎనర్జీ హైబ్రిడ్ ట్వెల్వ్, థర్టీన్ సంస్థలు చెరో రూ.779 కోట్లతో 125 ఉద్యోగాలు కల్పించనున్నాయి. కడపలో అదానీ హైడ్రో ఎనర్జీ ఎలెవన్ రూ.12,297 కోట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్‌తో 3375 మందికి ఉపాధి, తిరుపతిలో యమాన్కో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్లతో 5820 ఉద్యోగాలు అందిస్తుంది. విజయనగరంలో అమృత శ్రీ బయో సీఎన్‌జీ రూ.89 కోట్లతో 402 ఉద్యోగాలు, నెల్లూరులో బాలాజీ బయోఎనర్జీ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, ఏలూరులో హెచ్‌పీసీఎల్ గ్రీన్ ఎనర్జీ రూ.100 కోట్లతో 150 ఉద్యోగాలు, తిరుపతిలో ఎనర్జియా బయోఫ్యూయల్స్ రూ.59 కోట్లతో 335 ఉద్యోగాలు, తూర్పుగోదావరిలో విభా బయోఫ్యూయల్స్ రూ.67 కోట్లతో 110 ఉద్యోగాలు, ఎన్టీఆర్ జిల్లాలో ఐఓసీ జీపీఎస్ రూ.120 కోట్లతో 200 ఉద్యోగాలు, పలనాడులో డెల్టా బయోగ్యాస్ రూ.100 కోట్లతో 750 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజు కూడా జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనుమతుల జారీ విషయంలో ఏపీ బ్రాండ్ సృష్టించాలని సూచించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఏపీలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు. ఐటీ, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లోనూ కీలక పెట్టుబడులకు ఆమోదం లభించింది. తిరుపతిలో క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ రూ.863 కోట్లతో 721 ఉద్యోగాలు, అమరావతిలో ఎన్ఎస్టీఎల్ క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్లతో 20 ఉద్యోగాలు కల్పించనున్నాయి. అనంతపురం, అన్నమయ్య జిల్లాల్లో స్నేహా ఫార్మ్స్ రూ.277.94 కోట్లతో 435 ఉద్యోగాలు, కర్నూలులో గ్రిడోన్ ఎనర్జీ రూ.3149 కోట్లతో 320 ఉద్యోగాలు, శ్రీసిటీలో అపోలో టైర్స్ రూ.6100 కోట్లతో 1000 ఉద్యోగాలు, నెల్లూరులో ఇఫ్కో సెజ్‌లో ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ రూ.3153 కోట్లతో 172 ఉద్యోగాలు, తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ రూ.2508 కోట్లతో 3 వేల ఉద్యోగాలు సృష్టించనున్నాయి. పల్నాడులో చెట్టినాడ్ సిమెంట్స్ రూ.1340 కోట్లతో 360 ఉద్యోగాలు, కాకినాడలో ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా రూ.171.52 కోట్లతో 102 ఉద్యోగాలు, గుంటూరులో ఐటీసీ రూ.51.65 కోట్లతో 50 ఉద్యోగాలు, తిరుపతిలో హ్యాంగ్యో ఐస్‌క్రీమ్స్ రూ.74.49 కోట్లతో 110 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సమగ్ర పెట్టుబడులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు తీసుకురానున్నాయి. పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో, ఎంఎస్ఎంఈలకు అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఈలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలన్నారు. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ సమావేశంలో సీఎస్ సాయిప్రసాద్, మంత్రులు టీజీ భరత్, అచ్చెన్నాయుడు, సుభాష్, వివిధ శాఖల అధికారులు, వర్చువల్‌గా మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులకు డబుల్ ఫైన్..

## హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి -** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ట్రాఫిక్ నిబంధనల అమలుపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ నాయకులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే రెట్టింపు జరిమానా విధించాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు భద్రత విషయంలో ఎవరికీ మినహాయింపులు ఉండవని, నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టగలమని ఆమె స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాలో 'సురక్షిత రోడ్లు.. సురక్షిత జీవితం' నినాదంతో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడ్డరోడ్డు నుంచి నక్కపల్లి వరకు జరిగిన ఈ బైక్ ర్యాలీలో మంత్రి అనిత మాట్లాడుతూ.. "లక్షల రూపాయలు పెట్టి బైక్ కొనేవారు, ప్రాణాలను కాపాడే వెయ్యి రూపాయల హెల్మెట్‌ను కొని ధరించడానికి ఎందుకు ఆలోచిస్తున్నారు? ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. ప్రాణం విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలి" అని అన్నారు. ఈ సందర్భంగా తన పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను గుర్తుచేసుకుని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు. మన నియోజకవర్గంలో ఒకే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేశాయి. ఇకనైనా మేల్కొని 'హెల్మెట్ ధరిద్దాం-సురక్షితంగా పయనిద్దాం' అనే నినాదాన్ని పాటిద్దాం. మన ప్రాణాలను, మన కుటుంబాల భవిష్యత్తును కాపాడుకుందాం" అని అనిత పిలుపునిచ్చారు. ర్యాలీలో భాగంగా ఆమె పలువురు వాహనదారులకు స్వయంగా హెల్మెట్లు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు.

## ఏపీకి రూ.1000 కోట్ల పెట్టుబడి..

## క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి -** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... క్యారియర్ కేవలం ఒక కంపెనీ కాదని, ప్రపంచ శీతలీకరణ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మార్గదర్శి అని ప్రశంసించారు. తన జీవితంలో కొనుగోలు చేసిన మొట్టమొదటి ఏసీ కూడా క్యారియర్ బ్రాండ్‌దేనని ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుంటూ, సీఎం చంద్రబాబు నాయుడు తన గదిని ఎప్పుడూ 17 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లగా ఉంచుకోవడానికి ఇష్టపడతారని, ఇప్పుడు ఆ గదిలో కూడా క్యారియర్ ఏసీనే ఉందని లోకేశ్ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.

### డేటా సెంటర్ల తయారీ హబ్‌గా ఏపీ

అనంతరం మంత్రి లోకేశ్ రాష్ట్ర భవిష్యత్ ప్రణాళికలపై తన దార్శనికతను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం డేటా సెంటర్లను ఆకర్షించే రాష్ట్రంగా కాకుండా వాటికి అవసరమైన పూర్తి తయారీ పర్యావరణ వ్యవస్థను (ఎకోసిస్టమ్) నిర్మించే హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "మేం కేవలం డేటా సెంటర్లను నిర్మించడం లేదు, వాటికి అవసరమైన పూర్తి వ్యవస్థను ఇక్కడే నిర్మిస్తున్నాం" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో తీవ్రమైన పోటీ నెలకొని ఉందని, ఈ రేసులో ఏపీ ముందు వరుసలో నిలుస్తుందని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. డేటా సెంటర్లకు అత్యాధునిక కూలింగ్ సిస్టమ్స్, అధిక సామర్థ్యం గల చిల్లర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటివి అత్యంత కీలకమని, వీటికి అవసరమైన బలమైన సహాయక పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించామని వివరించారు. ఈ బృహత్తర లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌ను, శ్రీసిటీని ఎంచుకున్నందుకు క్యారియర్ గ్లోబల్ కార్పొరేషన్‌కు ఆయన స్వాగతం పలికారు. ఈ పెట్టుబడి రాష్ట్ర డిజిటల్, పారిశ్రామిక అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు. క్యారియర్ వంటి సంస్థల రాకతో, డేటా సెంటర్లకు అవసరమైన కీలక పరికరాల తయారీ స్థానికంగానే జరిగి, ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంటుందని మంత్రి లోకేశ్ తెలిపారు.

## రఘురాం రాజన్‌తో రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్..

## తెలంగాణ అభివృద్ధికి కీలక సూచనలు

**మొదటిపేజీ తరువాయి -** రఘురాం రాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా రఘురాం రాజన్ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు పెరగాలంటే యువతలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించాలంటే ప్రభుత్వం అనుసరించే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు కీలకం అవుతాయని తెలిపారు. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, మానవ వనరుల అభివృద్ధికి పౌష్టికాహార లోపాన్ని అధిగమించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. తమిళనాడు తరహా పారిశ్రామిక విధానం అనుసరిస్తే మరిన్ని పెట్టుబడులు ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విద్యావ్యవస్థలో పాఠశాల స్థాయి నుంచి ఉన్నత, సాంకేతిక, వైద్య విద్య వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశపెట్టేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలనుకుంటున్నామని, దీనికి సంబంధించి మార్గనిర్దేశం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి.. రఘురాం రాజన్‌ను కోరారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) అభివృద్ధి చేసే ప్రణాళికలను సీఎం వివరించారు. చర్చల అనంతరం, రాబోయే మూడు, నాలుగు నెలల్లో హైదరాబాద్‌ను సందర్శిస్తానని రఘురాం రాజన్ తెలిపారు.

## తొలి ఎన్నికల్లోనే టీవీకే సంచలనం...

## ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులతో విజయ్ వ్యూహం సక్సెస్

**మొదటిపేజీ తరువాయి -** మైలాపూర్ నుంచి పార్టీ కోశాధికారి వెంకటరామన్, శ్రీరంగం నుంచి రమేశ్ అనే ఇద్దరు బ్రాహ్మణ అభ్యర్థులను టీవీకే నిలబెట్టగా, వారిద్దరూ తమ తమ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించారు. దీంతో వీరిద్దరు కొత్త అసెంబ్లీలో బ్రాహ్మణ ప్రతినిధులుగా నిలిచారు. తమిళ రాజకీయాల్లో ఇది ఒక ముఖ్యమైన ఘట్టంగా చెప్పవచ్చు. దాదాపు 35 ఏళ్లలో తొలిసారిగా డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలు ఒక్క బ్రాహ్మణ అభ్యర్థికి కూడా టికెట్ కేటాయించలేదు. దశాబ్దాలుగా ఈ వర్గం ప్రాతినిధ్యం తగ్గుతూ వస్తున్నా, ప్రధాన పార్టీల జాబితా నుంచి పూర్తిగా కనుమరుగు కావడం ఇదే మొదటిసారి. ద్రవిడ రాజకీయాల్లో సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల ప్రాతినిధ్యానికే పెద్దపీట వేస్తున్న తరుణంలో టీవీకే వ్యూహం కొత్త చర్చకు దారితీసింది. ఆసక్తికరంగా సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళర్ కట్చి (ఎన్‌టీకే) కూడా ఈ ప్రయోగాన్ని అనుకరించే ప్రయత్నం చేసింది. బ్రాహ్మణ జనాభా అధికంగా ఉండే టి.నగర్, మైలాపూర్, సైదాపేట్, అలందూర్ వంటి నియోజకవర్గాల్లో ఏకంగా ఆరుగురు బ్రాహ్మణ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే, ఎన్‌టీకే ప్రయోగం పూర్తిగా విఫలమైంది. వారి ఆరుగురు అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. కేవలం ఒక వర్గం వారిని నిలబెట్టినంత మాత్రాన ఎన్నికల్లో గెలవలేరని ఇది స్పష్టం చేస్తోంది. ఈ కుల సమీకరణాలకు అతీతంగా మొత్తం ఎన్నికల ఫలితాల్లో టీవీకే తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. సుమారు 108 స్థానాల్లో గెలుపొంది, అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించింది. వ్యూహాత్మకంగా కొద్దిమందికే అవకాశమిచ్చిన టీవీకే వ్యూహం ఫలించగా, అదే బాటలో వెళ్లిన ఎన్‌టీకే విఫలం కావడం తమిళ రాజకీయాల్లో కొత్త సమీకరణాలను సూచిస్తోంది.

### అలా చేస్తే కేసులు వాపస్ : మంగ్లీకి న్యాయవాది సుబ్బారావు కీలక సూచన

**మొదటిపేజీ తరువాయి -** మైక్రోఫైనాన్స్ కేసులో మంగ్లీ ప్రతిసారి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగ్లీతో పాటు ఆమె సోదరుడు శివపై గద్వాల్, గచ్చిబౌలి, నల్గొండలలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులకు సంబంధించి వారు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మైక్రోఫైనాన్స్ కేసులో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని తాము డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసినట్లు తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలుస్తామని అన్నారు. బాధితులకు న్యాయం జరగాలని ఆయన తెలిపారు. మైక్రోఫైనాన్స్ పేరిట అధిక లాభాలు వస్తాయని నమ్మించి మంగ్లీ, ఆమె సోదరుడు సహా మరికొంతమంది కోట్లాది రూపాయల మోసగించారని పలువురు బాధితులు సికింద్రాబాద్‌కు చెందిన న్యాయవాది సుబ్బారావును కలిశారు. ఈ విషయం తెలుసుకోవడానికి సుబ్బారావు సంప్రదించగా, మంగ్లీ బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మరోవైపు, తనపై దుష్ప్రచారం చేసి సుబ్బారావు ప్రాచుర్యం పొందాలనుకుంటున్నారని మంగ్లీ న్యాయవాది సుబ్బారావుపై అదే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశం : మోదీ



**మొదటిపేజీ తరువాయి -** సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్న అవగాహనకు వచ్చాయి. భారత పర్యటనకు వచ్చిన వియత్నాం అధ్యక్షుడు టో లాం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో మోదీ ప్రసంగించారు. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వియత్నాం సహకారంతో ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం వియత్నాంతో కలిసి భారత్ పని చేస్తుందని తెలిపారు. ఆర్థిక అనుసంధానతను పెంపొందించేందుకు రెండు దేశాల కేంద్ర బ్యాంకుల మధ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మోదీ వెల్లడించారు. ఇందులో భాగంగా యూపీఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం చేయనున్నట్లు ప్రధాని వివరించారు. 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 25 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మోదీ తెలిపారు. ఇరు దేశాల మధ్య భద్రత సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు వియత్నాం అధ్యక్షుడు టో లాం తెలిపారు.

## బోయిని వారి పెళ్లివేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణంలోని ఎస్ వి ఎస్ గార్డెన్ కన్వెన్షన్ శిల్పారామం నందు నిర్వహించిన బోయిని రాజేశ్వరి రాజు దంపతుల ఏకైక పుత్రిక అంజలి శ్రీకాంత్ ముదిరాజ్ ల వారి వివాహ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి ఆనందాన్ని పంచుకున్నారు. పులిమామిడి రాజుకు వివాహ వేడుక నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు మరియు స్థానికులుపాండు, సుధాకర్, హన్మంతు, నర్సింలు, కృష్ణమూర్తి, పోచయ్య, అశోక్, శంకరయ్య, భూమేష్ మొదలగు వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. వివాహం అనేది రెండు కుటుంబాల కలయిక అని, వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

## మాల మహానాడు ఆధ్వర్యంలో మేయర్ కు వినతి



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్ మాల మహానాడు ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం నగర మేయర్ కు వినతిపత్రం సమర్పించి మాల కమ్యూనిటీ హాల్ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన స్మశాన వాటికల అభివృద్ధి అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ వంటి పలు డిమాండ్ల ను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు మాలల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరారు మేయర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు

## పెంచిన గ్యాస్ సిలిండలను వెంటనే తగ్గించాలని సిపిఐ నిరసన



**విజేత,సంగారెడ్డి ప్రతినిధి/సదాశివపేట :** కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కమర్షియల్ మరియు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లపై పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని ఈరోజు సిపి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏం. తాజుద్దీన్ మాట్లాడుతూ కేంద్రం తన ఇష్టానుసారంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లపై భారీగా ధరలు పెంచి మధ్యతరగతి ప్రజానీకానిపై భారం మోపింది మోపిన భారాన్ని కేంద్రం ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని సిపిఐ కేంద్ర ప్రభుత్వన్నీ డిమాండ్. చేస్తుంది . అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమలు పెరుగుతే అట్టి భారాన్ని ప్రజలపై రుద్దుతుంద మరో ప్రక్క అంతర్జాతీయ మార్కెట్లో గ్యాస్ చమురు ధరలు తగ్గినప్పుడు ఏమాత్రం తగ్గించదు తమకేమి తెలియనట్టు వ్యవహరిస్తుంది కేంద్రం తమ దొంగ నీతిని ప్రదర్శిస్తూ డబుల్ గేమ్ ఆడుతుంది ప్రజలపై మోపిన భారాలని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐ కేంద్రాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ,సాధకలి,ముస్తఫా, యాకుబ్ అలీ,పూలమ్మ తస్లిమ్, గోరిబీ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరాజనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** మండలంలో పెద్దనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరాజనేయ స్వామి ఆలయం విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ కమిటీ అద్వర్యంలో ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలోకాకినాడ జిల్లా ఎంపీపీ సమాఖ్య అధ్యక్షుడు ఏలేశ్వరం మండలం పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు పాల్గొన్నారు. శ్రీ వీరాజనేయ స్వామి వారి పూజలలొ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. వీరాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా బుజ్జి తెలిపారు. పలువురు కూటమి పార్టీ శ్రేణులు,భక్తులు గ్రామ ప్రజలు, స్వామి వారిని దర్శించుకున్నారు.

## నీలాద్రిక్షేత్రంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి





**విజేత,సత్తుపల్లి :** పెనుబల్లి మండలం నీలాద్రిక్షేత్రంలో వెలసిన శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ పుణ్య కార్యక్రమాల్లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రతిష్ఠాపన ఏర్పాట్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నీలాద్రి ఆలయ చైర్మన్ చిన్న నరసింహారావు, ఆలయ ఈవో, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుమర్తి విశ్వనాధ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## రైతులను క్షోభపెడుతున్న కాంగ్రెస్ పార్టీకీ ,అన్నదాతల ఉసురు తాకుతుంది



ఎంపీ రవిచంద్ర

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బి ఆర్ ఏస్ ప్రముఖులతో కలిసి రైతు సంగ్రామ సదస్సుకు హాజరు

శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకొని రైతు సదస్సు మీటింగ్ కు హాజరైన కేటీఆర్





**విజేత, వరంగల్ బ్యూరో :** అష్టకష్టాలలో ఉన్న అన్నదాతల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు గాను బీఆర్ఎస్ వరంగల్ నగరంలో బుధవారం "రైతు సంగ్రామ సదస్సు" నిర్వహించింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఈ సదస్సుకు రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.రైతులను క్షోభపెడుతున్న కాంగ్రెస్ పార్టీ,2 లక్షల రుణమాఫీ చేస్తాం, రైతు బంధు పెంచుతాం. పండించిన పంటకు బోనస్ ఇస్తాం, ఇలా అమలు కానీ హామీలతో రైతులను ఏవిధంగా మోసం చేశారో కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వం రైతు డిక్లరేషన్ అంటూ మాయమాటలను ప్రొజక్టర్ ద్వారా రైతులకి కళ్ళకి కట్టినట్టు చూపించారు. ఈ విధంగా అన్నదాతలను మోసం చేసి అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి విద్యుత్, నీటి సమస్యలతో,క్షోభ పెడుతున్నాది అని ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు,మాజీ మంత్రి కే.టీ. రామారావు అన్నారు. ఈ సదస్సుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య,ఎర్రబెల్లి దయాకర్ రావు, రెడ్యానాయక్, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, సతీష్ కుమార్, నన్నపనేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ను సందర్శించిన బిజెపి నాయకులు





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం వడ్ల కొనుగోలు కేంద్రం ను బిజెపి నాయకులు సందర్శించారు. ముఖ్యంగా గత వారం రోజుల నుండి ఆ గ్రామానికి సంబంధించిన అనేక మంది రైతులు వడ్ల కొనుగోలు అవకతవకులు జరుగుతున్నాయి అని చెప్పడంతో వెంటనే భారతీయ జనతా పార్టీ వీరపట్నం మండల అధ్యక్షుడు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సందర్శించారు. గవర్నమెంట్ కొనుగోలు కేంద్రాల వద్ద ఒక బస్తా 40 కిలోల 700 గ్రాములకు గాను 42 కిలోలు తూకం వేయడం జరుగుతుంది. ఇలా ఎందుకు అదనంగా ఒక బస్తా కి ఒక్క కిలో 300 గ్రాములు వేస్తున్నారని ఐకెపి నిర్వహణ చేస్తున్న వారిని ప్రశ్నించగా మిల్లర్లు వడ్లు దింపుకోవడం లేదు దాని కారణంగా 42 గ్రాములు జోకడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ... వడ్ల పేరుతో రైతులను మోసం చేయడం జరుగుతుందని, ముఖ్యంగా కాయా, తాలు అని సాకు చెప్పి అదనంగా రైతుల నుండి ఒక క్వింటాలకి సుమారుగా రెండు నుంచి మూడు కిలోలు జోకడం జరుగుతుంది, దీనివలన రైతులు చాలా నష్టపోతున్నారు. ఒక క్వింటాలకు సగటుగా రెండున్నర కిలోలు అదనంగా జోకిన దండుమైలారం ఐకెపి సెంటర్లో ఒక సీజన్ కి 80 వేల నుండి లక్ష బస్తాలు కొనుగోలు చేయడం జరుగుతుంది. సుమారుగా 640 క్వింటాళ్ల ధాన్యం అదనంగా రైతుల నుండి ఐకెపి సెంటర్ వారు, అధికారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను సుమారు 25 లక్షల రూపాయలను ముంచడం జరుగుతుంది. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీసం అకాలంగా వర్షాలు పడితే ఐకెపి సెంటర్ తరపున ఇవ్వవలసిన కవర్లను కూడా ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా కల్లాల వద్ద రైతులు మధ్యాహ్నం పూట సేద తీరడానికి కనీస ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కొంచెం చొరవ తీసుకొని ఈ అధికారుల పైన మిల్లర్లపైన ఐకేపీ సెంటర్ నిర్వాహకుల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలి లేనియెడల కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల శాఖ హెచ్చరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోసుపల్లి ప్రతాప్, రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నెరపల్లి గ్రామ సర్పంచ్ శ్రీహరి, వేణుగోపాల్ రెడ్డి, మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసినటువంటి జిల్లా నాయకులు మండల నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా శ్రీ వేణుగోపాలస్వామి నాలుగోవ వార్షికోత్సవ వేడుకలు



కన్నుల పండుగ తిలకించిన శ్రీకృష్ణుని కళ్యాణ వేడుకలు....

అన్న వితరణ ను ప్రారంభించిన ఎస్ఐ చల్ల రాజు....





**విజేత,వెంకటాపూర్, (రామప్ప):-** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం (శ్రీకృష్ణ ఆలయం)లో నాలుగోవ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. బుధవారం రోజున ఉదయం నుంచే పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమాలు ఉదయం 6.00 గం.లకు సుప్రభాతం, 8.00 గం.లకు అష్టోత్తర శతకలశ ఆవాహన పూజ, 10.30 గం.లకు అష్టోత్తర శతకలశ పూజ అభిషేకం,మరియు మూలమంత్ర హోమం,1.30 గం.లకు పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం గోదా రుక్మిణీ సహిత శ్రీకృష్ణ కళ్యాణం తర్వాత మంగళహారతులు,భక్తిగీతాలపన, కోలాటం,నృత్యాలు, భజన బృందాలతో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను కన్నుల పండుగగా వీక్షించారు. శ్రీకృష్ణ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీకృష్ణ నామంతో భక్తిపారవాసంతో దేవాలయం మారుమోగింది. గ్రామం లోని పోలీస్ అధికారులు కళ్యాణ వేడుకలో అన్న వితరణ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన మండల ఎస్ఐ చల్ల రాజు అర్చకులు ప్రత్యేకం గా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామం లో పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమం ను ప్రారంభించడం జరిగింది. నల్లగుంట ఆలయ కమిటీ అధ్యక్షుడు జనగాం రవి ముఖ్య అతిథిగా వచ్చిన ఎస్ఐ చల్ల రాజు కు మరియు గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్, ఉప సర్పంచ్ మోరే లింగస్వామి,గ్రామ ఆలయ కమిటీ సభ్యులకు,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి రమేష్,గ్రామ పెద్దలకు,కోలాట బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ అధ్యక్షులు, గుడి కమిటీ సభ్యులు,పురోహితులు, అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు మార్లు నోటీసులు ఇచ్చిన పట్టించుకోని బ్రాండ్ షాప్ యజమానూలు

పార్కింగ్ లేక రోడ్ల పైనే వాహనాలు

ట్రాఫిక్ జామ్ ఏర్పడి గ్రామ ప్రజలకు,

వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు

మరుగుదొడ్లు, మూత్రశాలలు

లేక రోడ్లపైనే మలమూత్ర విసర్జన

ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్ ను

కలిసిన సర్పంచ్ మరియు పంచాయతీ పాలకవర్గం

సమస్యలకు నిలయంగా మారిన మద్యం షాపు లైసెన్సును

రద్దుచేసి, మద్యం షాపు

యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్

దంపతులు మరియు పంచాయతీ పాలకవర్గం



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి రెండు వైన్ షాపులకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అందులో ఒక షాపు నిర్వాహకులు రోడ్డు ప్రక్కనే మద్యం షాపును నిర్వహించడం వలన, ఆ మద్యం షాప్ కు పార్కింగ్ లేకపోవడంతో..అక్కడికి వచ్చే మద్యం ప్రియులు..వారు తెచ్చుకునే ద్విచక్ర వాహనాలను రోడ్లపైనే నిలిపివేయడం వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడి, అటువైపుగా వెళ్లే ప్రజలు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. జమ్మికుంట, చిట్యాల, పరకాల పట్టణ ప్రాంతాలకు ముఖ్య కూడలిగా ఉన్న మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో మద్యం షాప్ కు వచ్చే మద్యం ప్రియులు విచ్చలవిడిగా రోడ్ల పైన వాహనాలను నిలపడంతో పాటు మద్యం షాపులో మూత్రశాలలు మరుగుదొడ్లు లేని కారణంగా మద్యం ప్రియులు రోడ్లపైనే మలమూత్ర విసర్జన చేయడంతో దుర్వాసనతో పాటు అటువైపుగా వెళ్లే మహిళలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుంది. ఇట్టి విషయాన్ని గ్రహించిన మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం పార్కింగ్ స్థలంతో పాటు, మరుగుదొడ్లు, మూత్రశాలలు ఏర్పాటు చేసుకుని ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని గ్రామపంచాయతీలో తీర్మానం చేసి, మూడుసార్లు మద్యం షాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ మద్యం షాప్ యజమానులు పట్టించుకోకపోవడంతో సర్పంచ్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్పించిన ఊరుకునే ప్రసక్తే లేదని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ సూపర్డెంట్ లను కలిసి మద్యం షాపు వల్ల కలిగే సమస్యల తీవ్రతను వివరించి.. గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి నోటీసులను జారీ చేసిన విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు అసౌకర్యం కల్పిస్తూ..లెక్కలేని తనంతో గ్రామంలో సమస్యలకు నిలయంగా మారిన మద్యం షాపును సీజ్ చేసి, మద్యం షాప్ నిర్వాహవులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మరియు పంచాయతీ పాలకవర్గం సంబంధిత అధికారులను కోరింది. స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు ఎక్సైజ్ సూపరిండెంట్లు మద్యం షాప్ నిర్వాహణపై విచారణ జరిపించి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు వారు తెలిపారు.

## 10వ తరగతిలో ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాదించిన పద్మశాలి ముద్దు బిడ్డలకు సన్మానం



**విజేత చొప్పదండి :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసినా 10వ తరగతి ఫలితాల్లో పద్మశాలి ముద్దు బిడ్డలు అత్యుత్తమ ర్యాంకులు సాదించిన సందర్భంగాచొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి విద్యార్థిని విద్యార్థులను స్థానిక భక్త మార్కండేయ దేవాలయం నందు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమల్లో చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి,యువజన సంఘం అధ్యక్షుడు అనుమల్ల సత్యం, పట్టణ సంఘం, ప్రధాన కార్యదర్శ వల్లాల జగన్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్, దండే రాజయ్య,జాయింట్ సెక్రటరీ దూస రాము, ఉపాధ్యక్షులు దూస శంకర్,బొద్దుల వెంకటేశం, అనుమల్ల రమేష్, అనుమల్ల లక్ష్మిరాజం,జక్కని మల్లేశం, వల్లాల మహేష్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కళ్యాణదపు శ్రీనివాస్, కస్తూరి వెంకటసాయి యువజన సంఘం ముఖ్య సలహాదారుడు మంచికట్ల మల్లేశం, కుల బాంధవులువిద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళా మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించిన బీజేపీ


వేముల మహేందర్ గౌడ్



**విజేత:జయభూపాలపల్లి :** బీసీ మహిళా మంత్రిగా..అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి దేవాలయాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి..కోట్లాది రూపాయల నిధులతో దేవాలయాలను అభివృద్ధి చేస్తూ..రాష్ట్రంలో ఆధ్యాత్మిక శోభ సంతరించేలా కృషి చేస్తున్న మహిళా ఫైర్ బ్రాండ్..బీసీల ముద్దుబిడ్డ..ఓరుగల్లు రుద్రమదేవిగా పేరు ప్రఖ్యాతలు గడించిన మంత్రి కొండా సురేఖమ్మ వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరించి, బీసీలపై విషం కక్కుతుందని, హిందువులంటే కేవలం బ్రాహ్మణులే కాదని, బీసీలు కూడా ఉన్నారని బీజేపీ గ్రహించాలని, బీసీ మహిళా మంత్రి కొండా సురేఖమ్మ తెలంగాణలో దేవాలయాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే..బీజేపీ పార్టీ జీర్ణించుకోలేకపోతుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం వరంగల్ లో జరిగిన రైతు మేళాలో మంత్రి కొండా సురేఖమ్మ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బీజేపీ పార్టీ మీటింగులు పెట్టి జైశ్రీరామ్ అనడం తప్పు..రాష్ట్రంలోని దేవాలయాలకు గానీ, రాష్ట్ర అభివృద్ధికి గానీ ఒక్క పైసా నిధులు కేటాయించకపోవడం, రాష్ట్ర ఆలయాల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ..ఇతర రాష్ట్రాలకు నిధులను కేటాయిస్తూ..వివక్ష చూపుతోందని కేంద్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర బీజేపీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తే..ఆ మాటలను బీజేపీ నాయకులు వక్రీకరించడమంటే..బీసీలపై బీజేపీకి ఎంత ప్రేమ ఉందో స్పష్టమవుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన బీజేపీ..బీసీలను బలహీన పరచడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బ్రాహ్మణ భావజాలం కలిగిన కమలనాథులు బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగాల పరంగా ఎదగకుండా కుట్రలు చేస్తుందని, జన గణనలో బీసీ కుల గణన చేపట్టకుండా, జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలను దగా చేస్తుందని, ఈ కుట్రలను బీసీ సమాజం చూస్తూ సహించబోదని, బీసీ సమాజమంతా ఏకమై బీజేపీని కాలగర్భంలో కలపడం ఖాయమని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు.

## తగ్గుతున్న ప్రభుత్వ పాఠశాలల ఫలితాలునాణ్యమైన విద్య ఎక్కడ?

అయోమయంలో పేద విద్యార్థుల భవిష్యత్తు".




**విజేత,సత్తుపల్లి :** రాష్ట్రంలో ఈమధ్యనే విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో నెలకొన్న లోపాలను మరోసారి బహిర్గతం చేశాయి. ఫలితాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేయగా, అనేక ప్రభుత్వ పాఠశాలలు ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించలేకపోవడం పేద విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలపైనే ఆధారపడుతున్నారు. కూలీ పనులు చేసే తల్లిదండ్రులు, చిన్న రైతులు, దినసరి కూలీలు తమ పిల్లలకు మంచి చదువు అందించాలనే ఆశతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. కానీ అక్కడ సరైన బోధన లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం, విద్యా ప్రమాణాలు తగ్గిపోవడం వల్ల ఈ విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడలేక వెనుకబడిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత ఇప్పటికీ అనేక చోట్ల తీవ్రంగా కనిపిస్తోంది. సరైన తరగతి గదులు లేకపోవడం, ల్యాబ్ సదుపాయాలు లేకపోవడం, డిజిటల్ బోధనకు అవసరమైన పరికరాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ కాకపోవడం విద్యార్థుల అభ్యాసంపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కొంతమంది పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు పలువురు తరగతులకు బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ తగ్గిపోతోంది. ఇక మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు భారీ ఫీజులు వసూలు చేస్తూ ఆధునిక సదుపాయాలు, ప్రత్యేక కోచింగ్, ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఉత్తీర్ణత సాధిస్తున్నాయి. దీని వల్ల విద్య ఒక వ్యాపారంగా మారిపోతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేద విద్యార్థులకు ఈ అవకాశాలు అందకపోవడం వల్ల వారు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. విద్యా రంగంపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, ఉపాధ్యాయుల పనితీరుపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, ఫలితాల విశ్లేషణ జరిపి బలహీనతలను సరిదిద్దకపోవడం వంటి అంశాలు ప్రభుత్వ పాఠశాలల పనితీరును ప్రభావితం చేస్తున్నాయి. పేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలంటే ప్రభుత్వం వెంటనే అప్రమత్తం కావాలి. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన అందేలా చూడాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ఆధునిక సాంకేతిక వసతులు కల్పించాలి. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి. తల్లిదండ్రులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతిపై చర్చించాలి. "పేద పిల్లలకు కూడా ప్రైవేట్ స్థాయి విద్య అందితేనే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది" అని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకపోతే, పేద విద్యార్థుల భవిష్యత్తు చీకట్లో కలిసిపోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## నల్లబెల్లిలో అప్రకటిత కరెంటు కోతలు ప్రజల జీవితాలు అస్తవ్యస్తం



**విజేత నల్లబెల్లి :** మండలంలో గత వారం రోజులుగా అప్రకటిత కరెంటు కోతలు తీవ్రమయ్యాయి. రాత్రివేళల్లో ఒక్కసారిగా కరెంటు వెళ్లిపోవడంతో ఇళ్లలో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగటికాలంలో విద్యుత్ కోతలతో మండుతున్న వేడి ప్రజలను మరింతగా వేధిస్తోంది. ప్రకటిత కోతల పేరిట విద్యుత్ శాఖ అనుసరిస్తున్న తీరుపై ప్రజల్లో ఆగ్రహం ఉబికి వస్తోంది. గ్రామాల్లో మోటార్లు ఆగిపోవడంతో రైతుల సాగు పనులు నిలిచిపోయాయి. బోర్లలో నీరు తగ్గిపోగా పంటలపై ప్రభావం పడుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేయక పనులు నిలిచిపోతున్నాయి. బ్యాంకుల వద్ద ట్రాన్సాక్షన్లు కూడా అంతరాయం కలుగుతున్నాయి. వ్యాపారులు కస్టమర్లు లేక అమ్మకాలు పడిపోతున్నాయని బాధపడుతున్నారు. రోడ్లపై చీకటి వ్యాపించడంతో రాత్రివేళల్లో మహిళలు, విద్యార్థులు బయటకు రావడానికి భయపడుతున్నారు. ప్రజల పునరావృత ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కార దిశగా చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరెంటు కోతలు కొనసాగితే ఆందోళనలు చేపట్టే పరిస్థితి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి

తహసిల్దారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్..



బుధవారం ఐడిఓసి కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా, బల్క్ భూ సమస్యలు తదితర అంశాలపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీలో అందిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. అలాగే సాదాబైనామల సమస్యలను కూడా జాప్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. దరఖాస్తు దారులకు నోటీసులు అందించి సత్వరం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పలు మండలాల్లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ డి కుసుమ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు అల్పాహారం

2026-27 నుంచి అమలుకు రూ.400కోట్లు ఖర్చు

ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ ద

వరకు అమలు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం



వచ్చే విద్యాసంవత్సరం (2026- 27) ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీయట్ విద్యార్థుల వరకు ఉదయం అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చెప్పారు. దీనివల్ల మహేశ్వరం నియోజకవర్గంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు కడుపునిండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందుతుందని కేఎల్ఆర్ , తెలిపారు. మహేశ్వరం మండలం 54, కందుకూర్ మండలం 54, బాలాపూర్ మండలంలో 38 పాఠశాలతోపాటు 3 ఇంటర్మీడియట్ కాలేజీలు ఉన్నాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లో ఉన్న బడుల్లో చదివే పేద విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందనుందని మాజీ లెక్చరర్ కేఎల్ఆర్, హర్షం వ్యక్తం చేశారు. పాలు, రాగి జావా, ఉప్మా , వెజ్ బిర్యానీ, కిచ్చిడీ, పులిహోరా, పూరీలు రోజూ ఒక ఐటెంను వడ్డించాలని ప్రభుత్వం నిర్ణయించిందని లక్ష్మారెడ్డి, తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల పాఠశాలల్లో దాదాపు 18 లక్షల మంది విద్యార్థుల కోసం రూ. 400 కోట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఖర్చు చేయనున్నట్లు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు . ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకానికి రూ. 360 ఖర్చు చేస్తుందని గుర్తు చేశారు. కేఎల్ఆర్ ,ట్రస్ట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పేద విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తుంది. ప్రభుత్వానికి సైతం విద్యార్థుల ఇబ్బందులను నివేదిక రూపంలో లీడ్ ఇండియా టీం అందజేస్తుంది

## ఎసిబి కి చిక్కిన అవినీతి చేప

20,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి ఎం శరత్ కుమార్, 20000 లంచం తీసుకుంటుండగా ఎసిబి రంగారెడ్డి డిఎస్పి ఏపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ ఆనంద్ కుమార్, తెలిపిన వివరాల ప్రకారం వెల్జాల్ సెక్రటరీ ఎం.శరత్ కుమార్ విషయాలను మీడియాతో వెల్లడించారు.ఒక వ్యక్తి ప్లాట్‌లో పేరు మార్పిడి అనంతరం తమ వద్ద 30.వేలు డిమాండ్ చేసి 20వేలు ఇస్తుండగా ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

## ఏడుపాయల దుర్గాదేవిని దర్శించుకున్న బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి



**విజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాదేవిని బుధవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో చైర్మన్ సీతా దయాకర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారికి సీత దయాకర్ రెడ్డి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతాదయాకర్ రెడ్డికి ఘనంగా సత్కరించి అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. చైర్మన్ వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన, వచన్ కుమార్, బండి అపర్ణ, ప్రేమ్ లత అగర్వాల్, దేవస్థాన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి దూరంగా ఆదివాసీ గ్రామాలు తక్షణమే రోడ్లు, వైద్య సౌకర్యాలు కల్పించాలి: పూర్క బాపూరావ్



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని గిరిజయి, ఇంద్రనగర్, ఉమాడా వంటి మారుమూల ఆదివాసీ గ్రామాలను తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పూర్క బాపూరావ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా ఈ గ్రామాలు ఇంకా ప్రాథమిక సదుపాయాలకు నోచుకోకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ చేరక చాలామంది మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. విద్యా సౌకర్యాల లేమితో గ్రామాల్లోని విద్యార్థులు పై చదువులకు వెళ్లలేక మధ్యలోనే చదువు మానేసి కూలి పనులపై ఆధారపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో లేకపోవడంతో చిన్న చిన్న వ్యాధులు కూడా పెద్ద సమస్యలుగా మారుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆదివాసుల జీవన పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ గ్రామాలకు తక్షణమే రోడ్డు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించి ఆదివాసుల జీవన స్థితిని మెరుగుపర్చాలని పూర్క బాపూరావ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు పూర్క చిత్రు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో డీఎంఏసీ మొదటి సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి పరిచయం చేసుకున్నారు. 2026 - 2028 కాల వ్యవధికి సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈ సమావేశంలో పరిశీలన జరిపారు. 252 జీ.ఓ నిబంధనలకు లోబడి అర్హత కలిగిన దరఖాస్తులకు కమిటీ సభ్యులు ఆమోదం పలుకగా, కమిటీ ఛైర్ పర్సన్, కలెక్టర్ మంజూరు చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు, అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ సజావుగా, పూర్తి పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. తదుపరి వచ్చే దరఖాస్తులను కూడా ఇదే తరహాలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారిణి ఎన్.పద్మశ్రీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఎం.ఉమేష్ చంద్రరావు, ఆర్టీసీ పీ.ఓ పద్మజ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఏ.నర్సింలు, ఆర్.భూపతి, జి.సాయి ప్రసాద్, సీ.హెచ్.జాన్సన్, ఎంఏ.మాజిద్, కే.రాందయానంద్, ఎండీ.గౌస్, ఎల్.బాల్ కుమార్, ఎస్.శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

కలెక్టర్ రాహుల్ శర్మ:



**విజేత:జయశంకర్ భూపాలాపల్లి :** మహాదేవపూర్ మండలంలోని మహదేవ పూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతో ముకాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మరియు రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లని మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రులు



**విజేత మహేశ్వరం :** రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర హోంగార్డ్ శాఖ మంత్రి, సివిల్ డిఫెన్స్ శాఖ మంత్రి జైళ్ల శాఖ మంత్రి ధరంవీర్ ప్రజాపతి, వారితోపాటు నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, జాపాల భావన సుధాకర్, ఎక్స్ కౌన్సిలర్ తుక్కుగూడ, సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ , జాపాల పూజ హరిబాబు, బేగంపేట్ సర్పంచ్, దోనాదుల మహేష్, బొడ్డుపల్లి రవి, ఎగిరిశెట్టి రాజు, జాపాల ఈశ్వర్, కుమ్మరి నరేష్, బాచుపల్లి ఉపసర్పంచ్, రావులకోలు నరేష్, శ్రీశైలం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సహకార భావం రైతు బలం, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక





**విజేత, గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని రైతు వేదికలో సహకార భావం రైతు బలం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఒక్క రైతు కంటే సమిష్టి రైతు శక్తి ఎంతో గొప్పదని రైతుల ఐక్యతతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందిఅని పేర్కొన్నారు. సహకార సంఘాల బలోపేతం, రైతుల ఐక్యత, ఎఫ్‌పీఓల ద్వారా సమిష్టి మార్కెటింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారఅధికారి,పిఎసిఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, చెల్పూర్ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పెద్ద స రైతులు సంఖ్యలో పాల్గొన్నారు.

# శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు!

సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ వేసవి ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బ్యాంకుకు మరియు మండల రెవెన్యూ కార్యాలయం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం రక్షకభట నిలయం వివిధ ప్రభుత్వ కార్యాలయమునకు వచ్చే ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శివంపేట గ్రామస్తులు యువకులు తదితరులు చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బజార్ హత్నూర్‌లో రైతుల సమస్యలు వెల్లువెత్తిన ప్రజాపాలన ప్రగతి సమావేశం





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో రైతుల సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా యూరియా యాప్ విధానం గ్రామీణ రైతులకు భారంగా మారిందని పేర్కొంటూ, బజార్ హత్నూర్ మండలాన్ని యాప్ నుంచి మినహాయించాలని కోరారు. పీఏసీఎస్‌లో ఉన్న ఖాతాల సంఖ్య, రైతులకు ఇచ్చిన రుణాల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. 2023కు ముందు మండలంలో సుమారు 300 మార్టేజ్ రుణాలు ఉండగా, 2023 తర్వాత అవి 1050కు పెరిగినట్లు తెలిపారు. రైతుబంధు సకాలంలో అందకపోవడం, వ్యవసాయ వ్యయాలు పెరగడం వల్ల రైతులు రుణాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మక్క కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉండటంతో రైతులు తమ పంటను విక్రయించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే గన్నీ బ్యాగుల సరఫరా పెంచాలని అధికారులను కోరారు. గతంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో ఇబ్బందులు లేకుండా సాగు జరిగేదని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని విమర్శించారు. మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలలో 52 గ్రామాలు ఉండగా, వీటిలో మెజారిటీ ఆదివాసి గ్రామాలే ఉన్నాయి. ఈ గ్రామాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటం వల్ల యూరియా యాప్ వంటి డిజిటల్ విధానాలపై రైతులకు అవగాహన లేకపోవడంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల ఈ మండలానికి ప్రత్యేకంగా సడలింపులు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# అత్యాషాకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దు

సైబర్ నేరాల నివారణలో అవగాహనే ముఖ్యం

పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్






**విజేత,పాపన్నపేట :** అత్యాశకు వెళ్ళి ఆర్థికంగా నష్ట పోవద్దని సైబర్ నేరాలు రోజురోజుకుపెరిగిపోతున్నాయని రైతులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలకు సైబర్ నేరాలు, దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. అరుగాలం కష్టించి పండించిన ధాన్యం విక్రయించిన డబ్బులు రైతుల ఖాతాల లో ప్రభుత్వం వేయడంతో సైబర్ నేరగాళ్ళు లేని పోనీ లింకులు పంపుతూ, వ్యక్తిగత సమాచారం రాబట్టెందుకు కుతంత్రాలు పన్నుతారని జాగ్రతగాఉండాలనిసూచించారు. రైతులు తెలిసి తెలియక సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి డబ్బులు పొడగొట్టు కుంటున్నారని, ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీసు స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు, వివిధగ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో దొంగతనం

గుర్తుతెలియని వ్యక్తులు దేవాలయంలోకి ప్రవేశం

హుండీలోని డబ్బుల అపహరణ




**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామ శివారు తాటి వనంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం రాత్రి దొంగతనం జరిగినట్లు గౌడ కులస్తుడు మెరుగు బిక్షపతి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోకి ప్రవేశించి హుండీలో ఉన్న సుమారు 5వేల రూపాయల నగదును అపహరించినట్లు ఫిర్యాదుదారు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం నియామకం

అధ్యక్షుడుగా బోయిని విజయ్ కుమార్ ఎన్నిక.




**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని నవాబుపేట గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మే 1వ తేదీన అధ్యక్షుడు బోయిని సంపత్ పూలే ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడు పదవికి ఇద్దరు సభ్యులు పోటీపడగా ఎన్నిక నిర్వహించడంతో బోయిని విజయ్ కుమార్ ఈ ఎన్నికలో గెలుపొందాడు. ఇదిలా ఉండగా బుధవారం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా సుద్దాల రవీందర్,ప్రధాన కార్యదర్శి బోయిని సతీష్,కార్యదర్శి మట్టెల విజయ్,సహాయ కార్యదర్శి బోయిని శంకర్,గుండె బాబు,కోశాధికారి గడిపే సాగర్,సహాయ కోశాధికారి ఎడేల్లి బాబు,బోయిని శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శి బోయిని సంపత్ పూలే,రాజు,శ్రావణ్ నాస్తిక్,బెజ్జెంకి సంజీవ్,ప్రచార కార్యదర్శి ఎనగందుల గణేష్,మట్టెల శివ, బోయిని శ్రీకాంత్,రాం చరణ్,కార్యవర్గ సభ్యులు కాశపాక పెద్ద సంపత్,ఎడేల్లి హనుమంత్,బోయిని రాం లక్ష్మణ్,శరయ్య, రాజయ్య,సంపత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోనే కానీ మండలంలోనే కానీ దళిత సామాజిక వర్గాల ప్రజలను కుల వివక్ష,అంటారనితనంతో ఇబ్బందులకు గురి చేస్తే రాజ్యాంగ స్పూర్తితో ఎంతటి పోరాటానికైనా వెనుకాడమన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో సంఘటితమై కలిసి ముందుకురావాలని,రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మెంబర్ బోయిని వేణు గోపాల్,బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు,ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు బోయిని ఆదిమల్లయ్య,సదయ్య,మనోజ్ కుమార్,శ్రీనివాస్, ల,చంద్రం,బాబు,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కాశపాక పెద్ద సంపత్,శంకర్,సంపత్, సుంకే సుధాకర్,అయిలపాక సాగర్,ఎడేల్లి బాబు,దొణుగు సతీష్,రాజశేఖర్, మ్యాకల సురేష్,అజయ్, సతీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలి

ఏర్గట్లలో నల్ల జెండాలతో రైతుల భారీ ధర్నా.

వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతుల ఆక్రోశం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసిల్దార్ కు మెమొరాండం







**విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలో రైతులు నిరసన చేపట్టారు. పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తూ, పార్టీలకు అతీతంగా రైతులందరూ కలిసి బస్టాండ్ వద్ద భారీ ధర్నా మరియు రాస్తారోకో నిర్వహించారు. అన్నదాతను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ రైతులు నల్ల జెండాలు చేతబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పని చేయకపోవడంతో ధాన్యం కుప్పలు తెప్పలుగా కళ్లాల్లోనే నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల వల్ల అకాల వర్షాలు కురిస్తే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీటిపాలవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వల్ల తేమ శాతంలో మార్పులు వచ్చి, తూకంలో రైతులకు భారీ నష్టం జరుగుతోందని వారు వాపోయారు. ధర్నా అనంతరం రైతులు ర్యాలీగా వెళ్లి మండల తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. “దేశానికి అన్నం పెట్టే రైతును కన్నీళ్లు పెట్టించవద్దు” అని, పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగైదు రోజుల్లోగా నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న దిగుమతుల నిలిపివేతతో రైతుల ఆగ్రహం సిపిఐ మద్దతుతో రైతుల రాస్తారోకో



**విజేత నల్లబెల్లి :** మండలంలో హమాలీలకు బకాయిలు చెల్లించకపోవడంతో గోదాముల్లో మొక్కజొన్న దిగుమతి నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుపై వందలాది వాహనాలు నిలిచిపోవడంతో రైతులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోకు సిపిఐ నాయకులు బట్టు సాంబయ్య మద్దతు ప్రకటించారు. రైతులు పండించిన పంటను అమ్ముకునే పరిస్థితి లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆయన విమర్శించారు. మార్క్‌ఫెడ్ సెంటర్ ఏర్పాటు చేసి నమ్మకాలు ఇచ్చిన ప్రభుత్వమే రైతులను మోసం చేసిందని ఆయన అన్నారు. గన్ని సంచులు, రక్షిట్లు, హమాలీలు, వాహన ఖర్చులు అన్నీ ప్రభుత్వమే భరిస్తామని చెప్పినా క్షేత్రస్థాయిలో ఎక్కడ చూసినా లంచాలే కనిపిస్తున్నాయన్నారు. మధ్య దళారీలు పిఎసిఎస్ సిబ్బందితో కుమ్మక్కై రైతుల నుండి క్వింటాలుకు కనీసం 1600--1800కే కొనుగోలు చేస్తూ దోపిడీ కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రైతులు తెచ్చిన పంటను గోదాముల్లోకి తీసుకోకుండా ట్రక్ సీట్లు మధ్య దళారీల ట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నెలరోజులుగా కళల వద్ద పంటను ఉంచి రైతులు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. క్వింటాల్‌కు 2400 ఇస్తామని చెప్పిన ప్రభుత్వ హామీ భ్రమనిరసనగా మారిందన్నారు. రైతుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ఉధృతమైంది. రోడ్డు పూర్తిగా ఆగిపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్ మధ్యవర్తిత్వంతో హమాలీలతో, పిఎసిఎస్ సిబ్బందితో చర్చలు జరిగాయి. కేవలం 18 మంది హమాలీల సమస్యను పరిష్కరించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

# కాగజ్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నదాన సత్రం మూసివేయించే ప్రయత్నం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** పేద ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ కొనసాగిస్తున్న నిత్య అన్నదాన సత్రాన్ని రాజకీయ కక్షతో అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తీవ్రంగా ఆరోపించారు. పేదలకు ఒక పూట అన్నం పెడుతుంటే అది కూడా కొందరికి కడుపుమంటగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మున్సిపల్ అధికారులు అకస్మాత్తుగా నోటీసులు జారీ చేసి, 7 రోజులలోగా అన్నదాన సత్రం ఖాళీ చేయాలని చెప్పడం వెనుక రాజకీయ కుట్ర ఉందని కోనప్ప పేర్కొన్నారు. 800 గజాల స్థలంలో 1600 గజాలు కబ్జా చేశామని చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని,వారు పేర్కొన్నారు మేము ఒక్క గజం భూమి కూడా ఆక్రమించలేదు. ప్రజల సమక్షంలోనే స్థలం కొలిచి చూపించాం. అయినప్పటికీ అసత్య ఆరోపణలతో నోటీసులు ఇవ్వడం చాలా విచిత్రంగా ఉంది అని కోనప్ప అన్నారు. పేద ప్రజలకు ఉచితంగా భోజనం అందించే సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం బాధాకరమని, అధికారులు మరియు పాలకులు ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించాలని ఆయన కోరారు. అన్నదాన సత్రాన్ని మూసివేయించే ప్రయత్నం చేస్తే దేవుడు కూడా క్షమించడు అని హెచ్చరించారు. ఇద్దరు నాయకులు వెనకుండి ఈ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ, ఎవరు అడ్డుకున్నా తాను తన శాయశక్తులా పేదలకు అన్నం పెట్టడం కొనసాగిస్తానని కోనప్ప స్పష్టం చేశారు ఒక్కవేళ 10వ తేదీ లోపు తమ లేఖకు సమాధానం ఇవ్వకపోతే అన్నదాన సత్రం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని ఆయన ప్రకటించారు

## చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ సచివాలయం నందు కిషోర్ వికాసం కార్యక్రమం





**విజేత వేలూరు :** నాదెండ్ల సిడిపిఓ ప్రసన్న కుమారి మాట్లాడుతూ కిషోర బాలికలు జీవన నైపుణ్యాలను పెంపొందించుకొని వ్యక్తిగత పరిశుభ్రతతో ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేసారు. కిషోర్ వికాసం అవగాహన కార్యక్రమం గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అమృత కుమారి, రేచల్ కుమారి కిరణ్ కుమారి లావణ్య పున్నమ్మ లతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988-1989వ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన చిన్ననాటి మిత్రులు దాదాపు 50మంది సోషల్ మీడియా వేదికగా కలుసుకొని సమావేశం అయ్యారు.37సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు.గడచిన రోజులను,కుటుంబ పరిస్థితులను, జీవనోపాధిని గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.బిజీ బిజీ జీవితంలోను ఒక పిలుపుతో అందరూ ఒకే చోట కలవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని వారికి శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి ఒకే చోట సాహపక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాదు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.చిగురుమామిడి ఆర్ఐగా ఇటీవల పనిచేసిన పూదరి రాజు గౌడ్ తమ బ్యాచ్ లో ఉండటం గర్వంగా ఉందని తోటి స్నేహితులు చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు లక్ష్మీనారాయణ,పన్యాల భూపతిరెడ్డి,భూపతి నరసింహారెడ్డి,రాజేశం,పూర్వ విద్యార్థులు గొల్లపల్లి సదాచారి,కరీంనగర్ ఆర్ఐ పూదరి రాజు,చకిలం శ్రీనివాస్,కొమ్మెర మల్లారెడ్డి, మెరుగు శ్రీనివాస్,మకుటం సంపత్,జెట్టి రాజు,నిరుమాళ్ళ శ్రీనివాస్,పన్యాల శ్యాంసుందర్ రెడ్డి,ఎనగందుల కొమరయ్య, చంద్రకళ,శోభ,అమూల్య,లక్ష్మి తిరుమల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘాల ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే 8 లోగా తెలపాలి

### చేనేత సహాయ సంచాలకులు సాగర్



**విజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లాలో ఆరు చేనేత సహకార సంఘాలు సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సంఘాల ప్రాథమిక ఓటర్ల జాబితాను బుధవారం విడుదల చేసినట్లు సిద్దిపేట చేనేత- జౌళి శాఖ సహాయ సంచాలకులు సాగర్ తెలిపారు. ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 8 వ తేదీలోగా ఆక్షేపనలు సంబంధిత ఆధారపత్రాలతో కలిసి నిర్ణీత గడువులోగా సంబంధిత సంఘ కార్యాలయం / సహాయ సంచాలకులు, సిద్ధిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో సమర్పించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన ఆక్షేపణలను పరిగణలోకి తీసుకోబడవని పేర్కొన్నారు. తదుపరి తుది ఓటర్ల జాబితా ను నిర్ణీత తేదీన ప్రకటించబడునని అసిస్టెంట్ డైరెక్టర్ సాగర్ వివరించారు.

## దంతాలు పచ్చగా ఎందుకు మారుతాయి..? కారణాలు తెలిస్తే అవాక్కే..



తరచుగా బ్రష్ చేస్తున్నప్పటికీ మీ దంతాలు పసుపు రంగులో కనిపిస్తే..దానికి రెండు కారణాలు ఉండవచ్చు. పసుపు దంతాలు నోటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో దంతాలు పసుపు రంగులోకి మారడానికి కారణం ఏమిటో..? నిపుణుల ఏమంటున్నారో..? ఈ స్టోరీలో తెలుసుకుందాం.. మంచి చిరునవ్వు మన ఆత్మవిశ్వాస స్థాయిని పెంచడానికి పనిచేస్తుంది. కానీ దంతాలు పసుపు రంగులో ఉన్నప్పుడు ఇబ్బంది పడతాం. ఈ రోజుల్లో దంతాలు పసుపు రంగులోకి మారడం ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది ఆత్మవిశ్వాసాన్ని తగ్గించడమే కాకుండా నోటి ఆరోగ్యానికి కూడా హానికరం. ఎక్కువ టీ, కాఫీ, సరిగ్గా బ్రష్ చేయకపోవడం వల్ల దంతాలపై పసుపు పొర ఏర్పడుతుంది. దంతాలు ఈ కారణాల వల్ల మాత్రమే పసుపు రంగులోకి మారవు. దాని వెనుక ఇంకా 2 కారణాలు ఉన్నాయి.మీ దంతాలు కూడా పసుపు రంగులో ఉంటే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి.

### దంతాలు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి..?

దంతాల పసుపు రంగులోకి మారడం రెండు కారణాల వల్ల జరుగుతుంది. ఒకటి బాహ్య మరకలు, అంతర్గత మరకలు. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల బాహ్య మరకలు వస్తాయి. మరికొన్ని ఆహారపు అలవాట్ల వల్ల కూడా సంభవించవచ్చు. పసుపు ఎక్కువగా తినడం, టీ లేదా కాఫీ ఎక్కువగా తాగడం లేదా ఏదైనా ఐరన్ మందు తీసుకోవడం వంటివి. మీరు పొగాకు లేదా పొగ తింటే, దాని వల్ల కూడా దంతాలు పసుపు రంగులోకి మారడం ప్రారంభిస్తాయి. అదే సమయంలో దంతాలను పసుపు రంగులోకి మార్చే కొన్ని మందులు ఉన్నాయి. దీనికి మరొక కారణం దంతాల ఎనామిల్ అరిగిపోవడం. మీ వయస్సు పెరిగే కొద్దీ, దంతాల ఎనామిల్ తగ్గిపోయే కొద్దీ.. దంతాల రంగు మారుతుంది. కొంతమందికి దంతాలలో జన్యుపరంగా పసుపు రంగు ఉంటుంది. తెల్లటి రంగు ఉన్నవారికి చాలా తెల్లటి దంతాలు ఉండవు. అదే సమయంలో ముదురు రంగులో ఉన్నవారి దంతాలలో కొంచెం ఎక్కువ తెల్లదనం ఉంటుంది. నీటిలో ఫ్లోరోసిస్ అధికంగా ఉండటం వల్ల దంతాల రంగు కూడా ప్రభావితం అవుతుంది. అదే సమయంలో బాల్యంలో దంతాల అభివృద్ధి సరిగ్గా జరగకపోతే, దాని కారణంగా దంతాల రంగు కూడా పసుపు రంగులోకి మారుతుంది.

### దంతాల పసుపును ఎలా తొలగించాలి?

దంతాల పసుపును తొలగించడానికి.. వైద్యులను సంప్రదించాలి. వారు బ్లీచింగ్ ఏజెంట్లతో దంతాల పసుపును తొలగిస్తారు. దీంతో పాటు మీరు ఇంట్లో బేకింగ్ సోడా, కొబ్బరి నూనె, పసుపు ఉపయోగించి దంతాలను తెల్లగా చేసుకోవచ్చు.

## ట్రంప్ పేక మేడ కూలడం ఖాయం.. ఆయన స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

### అమెరికా ఆర్థికవేత్త స్టీవ్ హాంకె తీవ్ర విమర్శలు



ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకె తెలిపారు. సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని పనికిమాలినదిగా ఆయన అభివర్ణించారు. ట్రంప్ లెక్కలన్నీ తప్పుడు తడకలని ఆయన విమర్శించారు. ట్రంప్ కట్టిన పేక మేడ కూలిపోవడం ఖాయమని, సుంకాల కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రకంపనలు ట్రంప్ పేకమేడను కూల్చివేస్తాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌పై విధించిన సుంకాన్ని 50 శాతానికి పెంచిన నేపథ్యంలో ప్రొఫెసర్ హాంక్ ఎన్‌డీటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నెపోలియన్ సలహాను పాటించడం అత్యుత్తమని ఆయన అన్నారు. తనను తాను నాశనం చేసుకునే ప్రక్రియలో శత్రువు విషయంలో ఎన్నడూ కల్పించుకోరాదని నెపోలియన్ చెప్పారని, ఇప్పుడు ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ప్రొఫెసర్ చెప్పారు. భారత్ విషయానికి వస్తే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొద్దికాలం మౌనంగా వేచి ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. జీడీపీ కన్నా అధికంగా అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న కారణంగా భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

### అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బ తీశారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ వ్యాఖ్యానించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై భారీ సుంకాలను విధించడం.. భారత్‌ను కాదని చైనా పట్ల పక్షపాతం చూపడమేనని ఆయన విమర్శించారు. 01 ట్రంప్ చర్యలు తీవ్ర తప్పిదంగా ఆయన అభివర్ణిస్తూ అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సుంకాల విధింపుతో అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, చైనాకు తక్కువ సుంకాలు విధించి తమకు భారీ సుంకాలు విధించడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించిందని ఆయన అన్నారు. ఆ మూడు దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా చేతులు కలిపే అవకాశం ఉందన్నారు.

## పదో తరగతి టాపర్లను సత్కరించిన జిల్లా కలెక్టర్





**విజేత గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులను పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి కలెక్టర్ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పరీక్షా ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులను అభినందించి ఘనంగా సత్కరించారు. లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలను అధిరోహించాలని సూచించారు. దేవరపల్లి కి చెందిన పల్లికొండ వినీలా జాస్మిన్. ను సాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జెసి మేఘ స్వరూప్. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా. డీఈవో వాసుదేవరావు. మండల విద్యాశాఖ అధికారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమవరంలో పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ ప్రారంభం

### ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు. మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఏపిఐఐసి చైర్మన్ రామరాజు....





**విజేత,భీమవరం ;** తల్లిదండ్రులు వారి పిల్లలను తప్పకుండా చదివించాలని, విద్యతోనే భవిష్యత్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయలు (అంజిబాబు) అన్నారు. భీమవరం - చిన అమిరంలో బుధవారం పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించడం, మెరుగైన వాతావరణం కల్పించడం ఎంతో ముఖ్యమని, ఇటువంటి ప్రీ స్కూల్స్ ద్వారా పిల్లల భవిష్యత్తుకు మంచి పునాది వేస్తాయన్నారు. భీమవరం పట్టణం విద్యా వైద్య రంగంలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. పల్లవ ఎర్లీ లెర్నింగ్ సెంటర్ హెడ్ తేజస్వి, రాకేష్ వర్మ, మంతెన కనక దుర్గా ప్రసాద్ రాజు మాట్లాడుతూ నిరంతర టీచర్లు హెల్పర్స్ ఆయాల పర్యవేక్షణలో అనుభవం అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందిస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే..




**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కో-ఆప్షన్ ఎన్నికల్లో జనరల్ కేటగిరీ కో-ఆప్షన్ సభ్యుడిగా శ్రీ సజ్జనపు స్వామి, మహిళా కేటగిరీలో శ్రీమతి చల్లా రేణుక, మైనారిటీ జనరల్ కేటగిరీలో శ్రీ ఎం.డి అబ్దుల్ హఫీజ్, మైనారిటీ మహిళా కేటగిరీలో శ్రీమతి ఎం.డి మిన్హాజ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే లిగంద్ర సత్యనారాయణ రావు పాల్గొని నూతనంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ప్రజలకు అంకితభావంతో, నిబద్ధతతో పని చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్,డిసిసి ప్రెసిడెంట్ బట్టు కరుణాకర మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినికి స్నేహితులు సన్మానం

### ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యధిక మార్కులు సాధించిన ఇటికల జనని



**విజేత. దేవరకొండ :** దేవరకొండ ప్రభుత్వ బాలికల ఉన్నంత పాఠశాల 2025 -26 సంవత్సరానికి గాను ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 520/600. 520 నుండి సాధించిన విద్యార్థినీ ఇటికల జనని తండ్రి ఇటికల అయ్యప్ప తోటి స్నేహితులు బంధువులు ఈ సందర్భంగా విద్యార్థినీ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో చదువుకొని 520 మార్కులు సాధించిందని అందుకు గర్వంగా ఉందని విద్యార్థిని తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన ఈ విజయాన్ని సాధించినట్లు విద్యార్థిని అన్నారు ఈ విజయం పట్ల విద్యార్థిని అభినందిస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు విద్యను అభ్యసించిన విద్యార్థునీ లు ఉన్నత స్థానాలలో . రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ఫలితాలతో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు ఈ విజయం పట్ల తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని పాఠశాల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బంధువులు తోటి మిత్రులు తెలిపారు

# వరదను వదిలి బురద రాజకీయం

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుటిల రాజకీయాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. లక్షల క్యూసెక్కుల వరదను సైతం తట్టుకొని నిలబడి, తెలంగాణ ప్రజల బతుకులను నిలబెడుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టును కూల్చేందుకు హస్తం పాలకులు చేస్తున్న కుట్రలు కుళ్లి కంపు కొడుతున్నాయి. కమిటీల మీద కమిటీలు, కమిషన్ల మీద కమిషన్లు వేస్తూ కొండను తవ్వి ఎలుకను అయినా పట్టుకోలేకపోయామని తెగ బాధ పడిపోతున్న హస్తం ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకున్నది. కరువు నేలపై సిరులు పండించిన ప్రాజెక్టును పండబెట్టేందుకు, తెలంగాణను ఎండబెట్టేందుకు పాలకులు చేస్తున్న కుతంత్రాల సాగును చూసి సాగుదారులు సలసల మరిగిపోతున్నారు. గోదావరి వరదను వదిలి బురద రాజకీయాలు చేస్తూ కరువును ఆహ్వానిస్తున్న తీరుపై కర్షకులు కన్నెర్ర జేస్తున్నారు. ఒకప్పటి నా తెలంగాణ కరువుకు కేరాఫ్ అడ్రస్, వలస పాలకుల పాపాలకు చితికిపోయి చితికి చేరే అన్నదాతలకు శాశ్వత చిరునామా. తలాపున గోదారి పారుతున్నా గొంతు తడారని దుస్థితి. ఆరు దశాబ్దాల పాటు మనపై అధికారం చెలాయించిన వలస పాలకులు రోత చేశారే తప్ప, మన రాత మార్చలేదు. మనల్ని గోసపుచ్చారే తప్ప, మన గోడు తీర్చలేదు. పంటలు పండక, కడుపులు నిండక, డొక్కలు ఎండిన తెలంగాణ బిడ్డలకు కాటికి దారులు వేశారే తప్ప, కన్నీళ్లు తుడవలేదు. మన దుఃఖంతో నిండి పరుగులు పెడుతున్న గోదారికి అడ్డుకట్ట వెయ్యలేదు కానీ, వాళ్లు మాత్రం ఆనకట్టలు కట్టుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనే ఉద్యమనేత కేసీఆర్ నీళ్లను ఒక ఉద్యమ నినాదంగా మలిచారు. మన నరనరాన పారించారు. మన కన్నీళ్లనే నీళ్లుగా తలచి తెలంగాణ ఉద్యమ సాగు చేశారు. క'నీళ్ల' సాగుబడితో వచ్చిన దిగుబడి మన తెలంగాణ. కాబట్టి, స్వరాష్ట్రంలో నీళ్లను తొలి ప్రాధాన్య అంశంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే గంగమ్మను దివి నుంచి భువికి తేవాలని సంకల్పించారు. అభినవ భగీరథుడి అవతారమెత్తారు. నిత్యం మేధోమథనం చేసి, రేయింబవళ్లు శ్రమించి గంగమ్మను నెత్తిన మోస్తున్న కాళేశ్వరుడి పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. గోదారమ్మను తెలంగాణ తల్లి ఒడికి చేర్చారు. పాతాళంలో పారుతున్న గోదారికి తెలంగాణకు దారి చూపించారు. ఆ గోదారమ్మ రాకతోనే తెలంగాణ ఇంట సిరుల పంట పండింది. అట్లాంటి ప్రాజెక్టుపైనే నేడు కాంగ్రెస్ పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆరోపణల అబాంఢాలు వేసి కూలగొట్టాలని చూస్తున్నారు. పచ్చని తెలంగాణ మోడుబారేలా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే కమిషన్



పేరు చెప్పుకొని, పనికిరాని కాగితాలను ముందటేసుకొని కారుకూతలు కూస్తున్నారు.

తెలంగాణను నిలబెట్టిన ప్రాజెక్టును పడగొట్టాలని కాంగ్రెస్ సర్కారు టక్కు టమార విద్యలన్నీ ప్రదర్శిస్తున్నది. లక్షల ఎకరాల బీడు భూమి గొంతు తడిపిన ప్రాజెక్టుపై, కోట్ల మందికి అన్నం పెట్టిన ప్రాజెక్టుపై ఎన్నో కమిటీలు, కమిషన్లు వేస్తున్నది. ఇప్పటి ఘోష్ కమిషన్ మాత్రమే కాదు, గతంలో అనేక కమిటీలు కాళేశ్వరాన్ని కదిలించలేక చతికిల పడ్డాయి. మేడిగడ్డ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్రపరుగులు మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పర్రెల మధ్య పుర్రెలు పెట్టి వెతికింది.

# ఆటో డెబిట్ చెల్లింపులపై ఆర్‌బీఐ కొత్త రూల్




డిజిటల్ చెల్లింపులు ఇటీవల పెరిగిపోయాయి. ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ ఉండటంతో నెట్, మొబైల్ బ్యాంకింగ్‌తో పాటు యూపీఐ సౌకర్యాన్ని ఎక్కువమంది ఉపయోగించుకుంటున్నారు. ఈ విధానాల ద్వారా డిజిటల్ విధానంలో చెల్లింపులు చేస్తున్నారు. డిజిటల్ చెల్లింపులను మరింత వేగవంతం చేసేందుకు =దీ× కొత్త రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటోమేటిక్ ఇ-మాండేట్ ట్రాన్సాక్షన్లకు సంబంధించి కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఇక నుంచి కొత్త కార్డు పొందినప్పుడు పాత కార్డుపై ఉన్న ఇ- మాండేట్ చెల్లింపులు కొత్త కార్డుకు ఆటోమేటిక్‌గా బదిలీ అవుతాయి. ఇ-మాండేట్ చెల్లింపులను సులభతరం చేయడం, సురక్షితంగా కస్టమర్లు నిర్వహించేందుకు ఆర్బీఐ ఈ రూల్స్ ప్రవేశపెట్టింది. కంపెనీలు, వ్యక్తుల నుంచి వచ్చిన సూచనల ఆధారంగా ఇ-మాండేట్ నిబంధనల్లో ఆర్బీఐ మార్పులు చేసింది. అలాగే ఆటోమేటెడ్ చెల్లింపులపై ఆర్బీఐ మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది. ఇప్పటివరకు పేమెంట్స్ కోసం ఓటీపీ ఎంటర్ చేయాల్సి వచ్చేది. కానీ ఇక నుంచి నెలకు రూ.15 వేల వరకు జరిగే ఆటోమేటిక్ చెల్లింపులకు ఎలాంటి ఓటీపీ, పాస్ వర్డ్ అవసరం లేదని ఆర్బీఐ తెలిపింది. ఇంతకంటే ఎక్కువ పేమెంట్స్‌కు మాత్రమే ఓటీపీ లేదా పాస్ వర్డ్ ధృవీకరణ అవసరమవుతుందని స్పష్టం చేసింది. ఇక ఓటీటీ సబ్‌స్క్రిప్షన్లు, కరెంట్ బిల్లుల చెల్లింపుల కోసం ఇ-మాండేట్ ఎంచుకున్న వినియోగదారుల నుంచి ఎలాంటి సర్వీస్ ఛార్జీలు రుసుములు వసూలు చేయవద్దని బ్యాంకులకు ఆర్బీఐ సూచించింది. ఇక ఇ-మాండేట్ ట్రాన్సాక్షన్లకు సంబంధించి కస్టమర్ల సమస్యలను పరిష్కరించేందుకు పటిష్టమైన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని బ్యాంకులను ఆదేశించింది. ఇక ఇన్సూరెన్స్ ప్రీమియంలు, మ్యూచవల్ ఫండ్స్ వాయిదాలు, క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులకు ఓటీపీ లేకుండా రూ.లక్ష వరకు ట్రాన్సాక్షన్ చేయవచ్చని ఆర్బీఐ స్పష్టం చేసింది. డిజిటల్ లావాదేవీలను మరింత వేగంగా నిర్వహించేందుకు ఈ నిర్ణయాలు ఉపయోగపడనున్నాయి.

# ఆన్‌లైన్ గేమింగ్‌కు కొత్త నిబంధనలు మే 1 నుంచి అమలు..!



ఈ కొత్త నిబంధనలు ఆన్‌లైన్ గేమింగ్‌లో పారదర్శకతను పెంచడంతో పాటు, ముఖ్యంగా యువ, పిల్లలు గేమింగ్ వ్యసనానికి గురికాకుండా, ఆర్థికంగా నష్టపోకుండా రక్షణ కల్పిస్తాయి. మే 1 నుండి గేమింగ్ కంపెనీలు ఈ నిబంధనలను తూచా తప్పకుండా. భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ రంగాన్ని క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్' కింద రూపొందించిన కొత్త నిబంధనలు మే 1, 2026 నుండి అమలులోకి రానున్నాయి. దీనివల్ల డ్రీమ్11, వింజో, ఎంపీఎల్ వంటి రియల్ మనీ గేమింగ్ యాప్స్ పై ప్రభావం పడనుంది.

**రియల్ మనీ గేమ్స్ అంటే ఏమిటి? రిజిస్ట్రేషన్ ఎవరికి అవసరం:** ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపిన వివరాల ప్రకారం.. డబ్బుతో సంబంధం లేని గేమ్స్: మీరు ఆడే ఆటలో ఎటువంటి డబ్బు లావాదేవీలు (ఖీవవం) లేకపోతే, వాటికి రిజిస్ట్రేషన్ అవసరం లేదు.

# పెట్రోల్‌పై లీటరుకు రూ. 20, డీజిల్‌పై లీటరుకు రూ. 100 నష్టం



ఒకవైపు, ప్రపంచ అనిశ్చితి నడుమ పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రభుత్వం వినియోగదారులను కాపాడుతోంది. దీనివల్ల ఇంధన రిటైలర్లు నష్టాలను చవిచూస్తున్నారు. హిందుస్థాన్ టైమ్స్ నివేదిక ప్రకారం.. పశ్చిమ ఆసియా సంక్షోభం ఎక్కువ కాలం కొనసాగి, అంతర్జాతీయ ఇరాన్‌లో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయి. ప్రపంచ ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా, అనేక దేశాలు ఇప్పటికే పెరిగిన ఖర్చులను వినియోగదారులపై మోపాయి. ఇదిలా ఉండగా, భారతదేశంలో పెట్రోల్, డీజిల్ చిల్లర ధరలు చాలా కాలంగా స్థిరంగా ఉన్నాయి. దీని ఫలితంగా ఇంధన వ్యాపారులు గణనీయమైన నష్టాలను చవిచూస్తున్నారట. వీరు పెట్రోల్‌పై లీటరుకు రూ.20, డీజిల్‌పై లీటరుకు రూ.100 నష్టపోతున్నట్లు చెబుతున్నారు.

**నష్టాల్లో నడుస్తున్న రిఫైనరీలు:** ఒకవైపు, ప్రపంచ అనిశ్చితి నడుమ పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా ఉంచడం ద్వారా ప్రభుత్వం వినియోగదారులను కాపాడుతోంది. దీనివల్ల ఇంధన రిటైలర్లు నష్టాలను చవిచూస్తున్నారని చెబుతున్నారు.

# పేటీఎంకు బిగ్ షాక్ లైసెన్స్ రద్దు కారణాలు ఇవే!




పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు ఆర్‌బిఐ భారీ ఎదురుదెబ్బ తగిలించింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ కఠిన ఆంక్షలు విధించింది. ఇది బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. డిజిటల్ చెల్లింపులు, లక్షలాది కస్టమర్ల నిధుల భద్రత, బ్యాంక్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. డిజిటల్ పేమెంట్స్ రంగంలో ప్రముఖ సంస్థగా ఎదిగిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. తీసుకున్న తాజా నిర్ణయాలతో ఆ బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన ఆర్‌బిఐ, పేమెంట్స్ బ్యాంక్ కార్యకలాపాలపై కఠిన ఆంక్షలు విధించింది. సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆ బ్యాంక్ నిర్వహణ, ఆపరేషన్లు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా లేవని తేలింది. అలాగే పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌కు సంబంధించిన కీలక షరతులను పాటించడంలో విఫలమైందని ఆర్‌బిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఇప్పటికే అమల్లో ఉన్న నిషేధాన్ని కొనసాగిస్తూ, మరిన్ని పరిమితులు విధించారు. ఇప్పటికే గతంలో కూడా ఆర్‌బిఐ ఈ బ్యాంక్‌పై పలు చర్యలు తీసుకుంది. ముఖ్యంగా 2022 మార్చి 11 నుంచి కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిలిపివేయడం, అలాగే ఖాతాల్లో డిపాజిట్లు, వాలెట్ టాప్-అప్‌లు వంటి సేవలపై పరిమితులు విధించడం జరిగింది. తాజా నిర్ణయాలతో ఈ ఆంక్షలు మరింత కఠినమయ్యాయి. ఈ పరిణామాలతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా ఈ బ్యాంక్ సేవలను వినియోగిస్తున్న లక్షలాది కస్టమర్లపై దీని ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే వినియోగదారుల నిధుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్‌బిఐ తగిన చర్యలు తీసుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# సాధారణ రైలు, వందే భారత్ లోకో పైలెట్ల జీతాల్లో తేడా ఉంటుందా ఆశ్చర్యపోయే నిజాలు



భారత రైల్వేలో లోకో పైలట్ల జీతాలు వారి అనుభవం, బాధ్యతలను బట్టి మారుతుంటాయి. అసిస్టెంట్ లోకో పైలట్‌లు రూ.25,000-35,000 సంపాదిస్తే, రాజధాని, శతాబ్ది డ్రైవర్లు ర̄ూ.35,000-55,000 అందుకుంటారు. వందే భారత్ వంటి ఆధునిక రైళ్లను నడిపే వారికి అత్యధికంగా రూ.70,000 నుండి రూ.1.1 లక్ష వరకు జీతం లభిస్తుంది. భారతదేశంలో ప్రజల రవాణా వ్యవస్థలో రైల్వే కీలక పాత్ర పోషిస్తోంది. సామాన్యుల నుంచి ధనికుల వరకు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడంలో రైళ్లు ప్రధాన సాధనం. ఈ భారీ వ్యవస్థను సజావుగా నడిపించడంలో లోకో పైలట్ల (రైలు డ్రైవర్లు) పాత్ర అత్యంత కీలకం. అయితే ఈ బాధ్యతాయుతమైన ఉద్యోగానికి వారికి ఎంత జీతం లభిస్తుందనే విషయం చాలామందికి ఆసక్తికరమే. రైల్వేలో డ్రైవర్ కెరీర్ సాధారణంగా అసిస్టెంట్ లోకో పైలట్ (ూూౌ)గా ప్రారంభమవుతుంది. ప్రారంభ బేసిక్ జీతం సుమారు రూ.19,900 ఉంటుంది. వివిధ అలవెన్సులు కలుపుకుని నెలకు రూ.25,000 నుంచి రూ.35,000 వరకు ఆదాయం పొందుతారు. అనుభవం పెరుగుతూ, ప్రమోషన్లు పొందిన కొద్దీ సీనియర్ లోకో పైలట్, చీఫ్ లోకో పైలట్ స్థాయిలకు చేరుకుని జీతం కూడా గణనీయంగా పెరుగుతుంది. అత్యంత ప్రాధాన్యత గల రైళ్లైన రాజధాని, శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లను నడిపే లోకో పైలట్లకు అధిక అనుభవం అవసరం. వీరికి అదనపు అలవెన్సులు, దూరాన్ని బట్టి చెల్లింపులు కూడా లభిస్తాయి. సాధారణంగా వీరి నెల జీతం రూ.35,000 నుంచి రూ.55,000 మధ్య ఉంటుంది. సీనియారిటీ ఆధారంగా ఈ మొత్తం మారుతుంది. ఇటీవలి కాలంలో ప్రవేశపెట్టిన ఆధునిక రైళ్లలో వందే భారత్ ప్రత్యేక స్థానం సంపాదించింది. అధునాతన సాంకేతికతతో అధిక వేగంతో నడిచే ఈ రైళ్లను నడిపే లోకో పైలట్లకు ఎక్కువ అనుభవం, నైపుణ్యం అవసరం.

# మీ ఇంట్లోని కూలర్ ఏసీలా పనిచేయాలా ఈ చిన్న చిట్కాలు పాటిస్తే చాలు వేసవి తాపం మాయం!



గత ఏడాది కన్నా ఈసారి వేసవి వేడి ఎక్కువగా ఉంది. ఉదయం 8గంటల వరకే సూర్యుడు భగ్గుమంటూ మండిపోతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రజలు తమ పాత ఏసీలు , కూలర్లకు మరమ్మతులు చేయించడం ప్రారంభించారు. కొందరు కొత్త ఏసీలు, కూలర్లు కొనాలని నిర్ణయించుకున్నారు. అయితే, అందరికీ కొత్త కూలర్, ఏసీలు కొనుగోలు చేసే స్తోమత ఉండదు. అలాంటి వారికి ఇది బెస్ట్ న్యూస్. ఎండలు మండిపోతున్న వేసవి కాలంలో మీ ఇంట్లోని సాధారణ ఎయిర్ కూలర్ కూడా ూజ లాగా చల్లటి గాలిని అందించడానికి పాటించాల్సిన సులభమైన చిట్కాలు మరియు మెయింటెనెన్స్ టిప్స్ ఇక్కడ ఉన్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఏసీ కొనేంత బడ్జెట్ లేకపోయినా, ఇంట్లో ఉన్న కూలర్‌తోనే ఏసీ లాంటి చల్లదనాన్ని పొందవచ్చు. కూలర్ సరిగ్గా పనిచేయాలంటే కేవలం నీరు పోస్తే సరిపోదు, కొన్ని సాంకేతిక జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. ఎండలు మండిపోతున్న వేసవి కాలంలో మీ ఇంట్లోని సాధారణ ఎయిర్ కూలర్ కూడా ూజ లాగా చల్లటి గాలిని అందించడానికి పాటించాల్సిన సులభమైన చిట్కాలు, మెయింటెనెన్స్ టిప్స్ ఇక్కడ ఉన్నాయి. సరైన స్థానంలో ఉంచడం వేసవిలో ఏసీ కొనే స్తోమత లేని వారికి ఎయిర్ కూలర్ ఒక వరప్రదాయిని. అయితే, కూలర్ నుండి ఏసీ స్థాయి చల్లదనం పొందాలంటే కొన్ని పద్ధతులు పాటించాలి. చాలా మంది కూలర్‌ను గది మూలలో ఉంచుతారు. ఇది తప్పు. కూలర్‌ను ఎప్పుడూ కిటికీ దగ్గర లేదా బయటి గాలి లోపలికి వచ్చే చోట ఉంచాలి. బయటి వేడి గాలిని కూలర్ ప్యాడ్లు చల్లబరిచి లోపలికి పంపుతాయి. గాలి బయటకు వెళ్లే మార్గం లేకపోతే గదిలో ఉక్కపోత పెరుగుతుంది. కూలింగ్ ప్యాడ్ల శుభ్రత: కూలర్ ప్యాడ్లపై దుమ్ము పేరుకుపోతే గాలి సరిగ్గా లోపలికి రాదు. అందుకే వారానికి ఒకసారి ప్యాడ్లను శుభ్రం చేయాలి. ఒకవేళ మీ కూలర్‌లో పాత గడ్డి ప్యాడ్లు ఉంటే, వాటిని మార్చి 'హనీకోంబ్' ప్యాడ్లను అమర్చుకోవడం వల్ల చల్లదనం ఎక్కువ సేపు ఉంటుంది.

# మోదీ సర్కార్ కీలక నిర్ణయం నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ఆర్థికవేత్త అశోక్ లాహిరి



కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ కుమార్ లాహిరిని నీతి ఆయోగ్ తదుపరి వైస్-ఛైర్మన్‌గా నియమించారు. నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్-ఛైర్మన్ సుమన్ బేరి స్థానంలో లాహిరి బాధ్యతలు స్వీకరిస్తారు. సుమన్ బేరి మే 2022లో ఈ పదవిని చేపట్టారు. కేబినెట్ మంత్రితో సమానమైన హోదాను కలిగి ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ కుమార్ లాహిరిని నీతి ఆయోగ్ తదుపరి వైస్-ఛైర్మన్‌గా నియమించారు. నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్-ఛైర్మన్ సుమన్ బేరి స్థానంలో లాహిరి బాధ్యతలు స్వీకరిస్తారు. సుమన్ బేరి మే 2022లో ఈ పదవిని చేపట్టారు. కేబినెట్ మంత్రితో సమానమైన హోదాను కలిగి ఉన్నారు. కాగా అశోక్ లాహిరి ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ, మమతా బెనర్జీకి చెందిన తృణమూల్ కాంగ్రెస్ మధ్య తీవ్రమైన రాజకీయ పోరు జరుగుతున్న తరుణంలో అశోక్ లాహిరి పేరు తెరపైకి వచ్చింది. లాహిరి ప్రస్తుతం బాలూర్‌ఘాట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. ఆయన అనుభవం విషయానికొస్తే, లాహిరి భారత ప్రభుత్వానికి 12వ ప్రధాన ఆర్థిక సలహాదారుగా పనిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో, 2002 డిసెంబర్‌లో ఆయన ఈ పదవికి నియమితులయ్యారు. ఆయన 2007 జూన్‌లో ఈ పదవికి రాజీనామా చేసి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో కూడా కొనసాగారు. అశోక్ లహిరి కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఆయన ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, బంధన్ బ్యాంక్, మరియు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ వంటి సంస్థలలో బోధన, పరిశోధనలు నిర్వహించడంతో పాటు నాయకత్వ పదవులను కూడా నిర్వహించారు. ఆయన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధిలో కూడా పనిచేశారు. ఈ నియామకంతో మరో పేరు తెరపైకి వచ్చింది. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఇమ్యునాలజీ రంగంలో పనిచేసిన శాస్త్రవేత్త గోబర్ధన్ దాస్, ఐఐఎస్ఈఆర్ భోపాల్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. బీజేపీతో అనుబంధం ఉన్న గోబర్ధన్ దాస్, 2021 పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో పూర్వస్థలి నార్త్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ తన ఉనికిని బలోపేతం చేసుకుంటున్న తరుణంలో, ఆ రాష్ట్రానికి చెందిన మరియు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న ఆర్థికవేత్తను నీతి ఆయోగ్ వంటి కీలక సంస్థకు నాయకత్వం వహించేలా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదేవిధంగా, గతంలో పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో పోటీ చేసిన శాస్త్రవేత్త గోబర్ధన్ దాస్ (××రాజు= భోపాల్ మాజీ డైరెక్టర్) పేరు కూడా ప్రస్తావనకు రావడం, విద్యా మరియు శాస్త్రీయ రంగాల్లో నిపుణులను విధాన నిర్ణేతలుగా గుర్తించే ప్రక్రియను సూచిస్తోంది.

# మే నెలలో 12 రోజులు బ్యాంకులు బంద్..!




మీరు బ్యాంక్ ద్వారా డ్రాఫ్టులు తీయాలన్నా లేదా ముఖ్యమైన డాక్యుమెంట్లు సమర్పించాలన్నా, పై తేదీలను దృష్టిలో ఉంచుకుని ముందే మీ పనులను ప్లాన్ చేసుకోండి. దీనివల్ల చివరి నిమిషంలో కంగారు పడకుండా ఉండవచ్చు. అలాగే బ్యాంకులు. మే నెల మొదలవ్వబోతోంది.. ఎండలు మండుతున్న వేళ బ్యాంకు పనుల కోసం బయటకు వెళ్లే ముందు సెలవుల జాబితాను ఒకసారి చూసుకోవడం చాలా అవసరం. భారత రిజర్వ్ బ్యాంక్ (=దీ×) మే 2026 నెలకు సంబంధించి బ్యాంక్ సెలవుల క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈ నెలలో ఆదివారాలు, శనివారాలతో పాటు వివిధ పండుగల కారణంగా మొత్తం 12 రోజులు బ్యాంకులు పనిచేయవు.

మే 2026లో బ్యాంక్ సెలవుల పూర్తి జాబితా:

మే 1 (శుక్రవారం): బుద్ధ పూర్ణిమ / మే డే (మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సెలవు).

మే 3 (ఆదివారం): దేశవ్యాప్తంగా సాధారణ సెలవు.

మే 9 (శనివారం): రెండో శనివారం, రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి (దేశవ్యాప్తంగా సెలవు).

మే 10 (ఆదివారం): దేశవ్యాప్తంగా సెలవు.

మే 16 (శనివారం): కొన్ని రాష్ట్రాల్లో 'రాష్ట్ర దినోత్సవం' సందర్భంగా సెలవు.

మే 17 (ఆదివారం): దేశవ్యాప్తంగా సెలవు.

మే 23 (శనివారం): నాలుగో శనివారం (దేశవ్యాప్తంగా సెలవు).

మే 24 (ఆదివారం): దేశవ్యాప్తంగా సెలవు.

మే 26 (మంగళవారం): కాజీ నజ్రుల్ ఇస్లాం జయంతి (కొన్ని రాష్ట్రాల్లో సెలవు).

మే 27 (బుధవారం): బక్రీద్ (ఈద్-ఉల్-జుహా) -- దేశంలోని మెజారిటీ రాష్ట్రాల్లో సెలవు.

మే 28 (గురువారం): బక్రీద్ సందర్భంగా మరికొన్ని రాష్ట్రాల్లో అదనపు సెలవు.

మే 31 (ఆదివారం): దేశవ్యాప్తంగా సెలవు.

**మే నెలలో 'లాంగ్ వీకెండ్'**

ఇది కూడా చదవండి: వెండి కొంటున్నారా జాగ్రత్త! ప్రతి ముగ్గురిలో ఒకరు మోసపోతున్నారట.. సర్వేలో షాకింగ్ నిజాలు..!

నెల ప్రారంభంలోనే మే 1 (శుక్రవారం) సెలవు రావడంతో ఆ తర్వాత శని, ఆదివారాలు కలిపి ప్రయాణాలు చేసే వారికి ఇది మంచి వీకెండ్‌గా ఉపయోగపడుతుంది. అయితే మే 2వ తేదీన బ్యాంకులు పనిచేస్తాయని గమనించగలరు.

# పీఎం కిసాన్‌పై బిగ్ అప్‌డేట్ 23వ విడత వచ్చేది అప్పుడే డబ్బులు పడాలంటే ఇలా చేయండి



పీఎం కిసాన్ 23వ విడత జూలైలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నిధులు పొందాలంటే లబ్ధిదారులు తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి. మీ నెంబర్ అప్‌డేట్ చేయకపోతే 23వ విడత సాయం అందకపోవచ్చు. కాబట్టి ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్‌లోనే మొబైల్ నెంబర్ ఎలా అప్‌డేట్ చేసుకోవాలో చూద్దాం. దేశంలోని రైతన్నలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో పీఎం కిసాన్ పథకం కింద ఏడాదికి రూ.6వేల పెట్టుబడి సాయాన్ని అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఇప్పటికే ఈ పథకం కింద ప్రభుత్వం 22వ విడతల్లో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసింది. గత నెల 13నే గౌహతిలో ప్రధాని మోదీ 22వ విడత విడుదల చేశారు. దీంతో ఇప్పుడు రైతులంతా 23వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సాధారణంగా, ఈ పథకం కింద ప్రతి 4 నెలలకు ఒకసారి రైతుల ఖాతాల్లో విడుదలవుతాయి. 22వ విడత మార్చిలో వచ్చింది కాబట్టి, 23వ విడత జూలైలో వచ్చే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం నుంచి వచ్చే పెట్టుబడి సాయం మీరు పొందాలంటే మీ మొబైల్ నంబర్ అప్‌డేట్‌గా ఉండటం చాలా ముఖ్యం. లేకపోతే మీ ఈ సారి డబ్బులు అంతనట్టే. కాబట్టి ఆన్‌లైన్‌లో మొబైల్ నెంబర్ ఎలా అప్‌డేట్ చేసుకోవాలో చూద్దాం..

ఆన్‌లైన్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ చేసే విధానం

మీ మొబైల్ నంబర్ మీ ఆధార్ కార్డుతో లింక్ అయి ఉంటే, మీరు సులభంగా ఇ-కేవైసీ ద్వారా నంబర్ మార్చుకోవచ్చుముందుగా కిసాన్ అధికారిక అప్షన్‌పై క్లిక్ చేయండి అక్కడ మీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి సెర్చ్‌పై పై క్లిక్ చేయండి. ఇప్పుడు మీరు అప్‌డేట్ చేయాలనుకుంటున్న కొత్త మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయండి.

గెట్ ఓటీపీ పై క్లిక్ చేస్తే, మీ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.

అంతే వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత మీ నంబర్ అప్‌డేట్ అవుతుంది.

ఇలా కూడా అప్‌డేట్ చేసుకోవచ్చు

జూజ సెంటర్: ఒకవేళ మీకు ఆన్‌లైన్‌లో చేయడం వీలుకాకపోతే, మీ దగ్గర్లోని సీఎస్‌సీ సెంటర్‌కు వెళ్లి అక్కడ అప్‌డేట్ చేసుకోవచ్చు. అక్కడ బయోమెట్రిక్ ద్వారా మీ ఇ-కేవైసీ పూర్తి చేసి, కొత్త నంబర్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు.

## బరువు తగ్గాలని ప్లాన్ చేస్తున్నారా 7 డే ప్లాన్‌తో వండర్‌ఫుల్ ఛేంజ్



శరీర బరువును అదుపులో ఉంచుకోవడం అనేది నేటి కాలంలో ఒక పెద్ద సవాలుగా మారింది. చాలా మంది గంటల తరబడి శ్రమించి వ్యాయామాలు చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తుంటారు. అయితే మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారం మీద ఎనభై శాతం ఆధారపడి ఉంటుంది. మనం రోజూ తినే పదార్థాలు మన శరీర జీవక్రియను మరియు శక్తిని ప్రభావితం చేస్తాయి. ఓ ఫిట్?నెస్? ఇన్?ఫ్లూయన్సర్? మాత్రం కేవలం తన ఇంటి భోజనాన్ని క్రమబద్ధీకరించుకోవడం ద్వారా ఇరవై కిలోల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచారు. వెయిట్ లాస్ ప్రణాళికలో కేవలం ఆకలిని చంపుకోవడం కాకుండా శరీరానికి కావాల్సిన అన్ని పోషకాలు అందేలా జాగ్రత్తలు తీసుకున్నారు. సరైన సమయంలో సరైన మోతాదులో ఆహారం తీసుకోవడం వల్ల శరీరం లోపల పేరుకుపోయిన కొవ్వు కరగడానికి అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో మొదటి రెండు రోజులు శరీరాన్ని కొత్త ఆహారపు అలవాట్లకు అలవాటు చేయడం మీద దృష్టి పెట్టారు.మొదటి మూడు రోజులు తొలి రోజు ఉదయం అల్పాహారంగా కూరగాయలతో కూడిన అటుకుల ఉప్మా తీసుకోవాలి. మధ్యాహ్నం సమయంలో సొరకాయ కూరతో పాటు పెసర పప్పు మరియు జొన్న రొట్టెలు తీసుకోవడం మంచిది. రాత్రి వేళల్లో తేలికగా అరిగే గోధుమ రవ్వ ఉప్మా, పెరుగు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. రెండవ రోజు శనగపిండితో తయారు చేసిన అట్టు మరియు పుదీనా పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కూరగాయల అన్నం మరియు పెరుగు పచ్చడి తీసుకోవచ్చు. మూడవ రోజు అల్పాహారంగా ఓట్స్ తో చేసిన జావ తీసుకోవాలి. మధ్యాహ్నం రెండు రొట్టెలు మరియు పప్పు కూర తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత బలం లభిస్తుంది. ముఖ్యంగా ఈ సమయంలో మధ్య మధ్యలో ఆకలి వేసినప్పుడు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం తేమను కోల్పోకుండా ఉంటుంది. పండ్ల రసాల కంటే నేరుగా పండ్లను తీసుకోవడం వల్ల పీచు పదార్థం అధికంగా అందుతుంది. దీనివల్ల కడుపు నిండుగా అనిపించి అనవసరమైన పదార్థాల మీదకు మనసు వెళ్లకుండా ఉంటుంది. ఈ మూడు రోజులు శరీరం లోపల శుద్ధి ప్రక్రియ మొదలవుతుంది. తర్వాతి నాలుగు రోజులు నాల్గవ రోజు ఉదయం కూరగాయలతో చేసిన ఉప్మా మరియు పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం కిచిడీ మరియు బీట్రూట్ ముక్కలు తీసుకోవడం వల్ల రక్తహీనత వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఐదవ రోజు పెసరపప్పుతో చేసిన అట్టు తీసుకోవాలి. మధ్యాహ్నం బెండకాయ కూర మరియు పెరుగు తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన కాల్షియం లభిస్తుంది. ఆరవ రోజు అల్పాహారంగా ఇడ్లీ మరియు కొబ్బరి పచ్చడి తీసుకోవాలి. మధ్యాహ్నం తక్కువ నూనెతో చేసిన రాజ్మా కూర మరియు అన్నం తీసుకోవచ్చు. ఏడవ రోజు ఇంటి వద్ద తయారు చేసిన కూరగాయల రొట్టె మరియు మధ్యాహ్నం మెంతి ఆకు కూర తీసుకోవాలి. చివరి రోజు రాత్రి సమయంలో పనీర్ ముక్కలు మరియు సూప్ తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. ఈ ఏడు రోజులు కేవలం భోజనం మీద మాత్రమే కాకుండా మధ్యలో తీసుకునే చిరుతిండి మీద కూడా దృష్టి పెట్టాలి. వేయించిన శనగలు లేదా బాదం పప్పులు తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది. చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలకు దూరంగా ఉండాలి. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని గుర్తించాలి. మన ఇంటి వంటలతోనే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉన్నప్పుడు కృత్రిమ పద్ధతులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ఈ ప్రణాళికను క్రమం తప్పకుండా పాటిస్తే ఫలితాలు స్పష్టంగా కనిపిస్తాయి.

## లైఫ్‌కు తగ్గట్టుగా డైట్ ఛేంజ్ చేసుకోండి భారం అనిపించకుండానే వెయిట్ లాస్



బరువు తగ్గడం అనేది చాలామంది దృష్టిలో ఒక పెద్ద ప్రహసనం. కఠినమైన ఆహార నియమాలు, గంటల తరబడి జిమ్‌లో కష్టపడటం వంటివి చేస్తేనే ఫలితం ఉంటుందని భావిస్తారు. కానీ సోషల్ మీడియాలో 'కోచ్ కెవ్'గా ప్రసిద్ధి చెందిన ఫిట్‌నెస్ నిపుణుడు ఒక భిన్నమైన విషయాన్ని చెబుతున్నారు. ఇప్పటివరకు 900 మందికి పైగా క్లయింట్లు 20 నుండి 100 పౌండ్ల బరువు తగ్గడానికి ఆయన సహాయపడ్డారు. కోచ్? కెవ్? చెప్పే అతి ముఖ్యమైన సూత్రం ఏమిటంటే.. "డైట్ కోసం మీ జీవితాన్ని మార్చుకోకండి, మీ జీవితానికి అనుగుణంగా డైట్‌ను మలచుకోండి". సాధారణ నియమాలను పాటిస్తే 40 ఏళ్ల వయసులో ఉన్న వ్యక్తి కూడా 50 ఏళ్లకు చేరుకునే సరికి ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటాడు. ఇది కేవలం బరువు తగ్గడం కోసం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం అవసరమైన మార్పు. ఆ సుస్థిరమైన 4-స్టెప్ ప్లాన్ విశేషాలు ఇప్పుడు చూద్దాం. పోషణ, శిక్షణ బరువు తగ్గడంలో ఆహారం అత్యంత కీలకమైన అంశం. కోచ్ కెవ్ ప్రకారం, మీ ప్రస్తుత దినచర్యను మార్చుకోకుండానే ఆహార ఎంపికలను మెరుగుపరచుకోవాలి. మీరు ఖర్చు చేసే క్యాలరీల కంటే 500 క్యాలరీలు తక్కువగా తీసుకోవాలి. అలాగే శరీర బరువులో ప్రతి పౌండ్‌కు 0.8 గ్రాముల ప్రోటీన్ అందేలా చూసుకోవాలి. ప్రతిరోజూ కొత్త వంటకాల కోసం వెతకకుండా, మీకు నచ్చిన 5 నుండి 10 ఆరోగ్యకరమైన వంటకాలను పదే పదే మార్చి తీసుకోవడం వల్ల గందరగోళం తగ్గుతుంది. ఇక వ్యాయామం విషయానికి వస్తే, వారానికి 3 నుండి 4 సార్లు, రోజుకు 45 నుండి 60 నిమిషాల పాటు వెయిట్ లిఫ్టింగ్ చేయడం వల్ల కండరాలు దృఢంగా మారి కొవ్వు త్వరగా కరుగుతుంది. శారీరక శ్రమ, నిద్ర శరీర బరువును బట్టి వారానికి 1 నుండి 3 పౌండ్ల బరువు తగ్గడం ఆరోగ్యకరం. దీనికోసం రోజూ కనీసం 10 వేల అడుగులు నడవాలి. రోజువారీ నడక వల్ల సుమారు 400 నుండి 500 క్యాలరీలు అదనంగా ఖర్చవుతాయి, ఇది వారానికి ఒక పౌండ్ కొవ్వు తగ్గడానికి సమానం. వారానికి రెండు లేదా మూడు సార్లు 20 నుండి 40 నిమిషాల పాటు సాధారణ కార్డియో వ్యాయామాలు చేయాలి. వీటన్నింటితో పాటు నిద్ర చాలా ముఖ్యం. రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర లేకపోతే ఆకలిని ప్రేరేపించే హార్మోన్లు పెరిగి, జంక్ ఫుడ్ తినాలనే కోరిక కలుగుతుంది. పడుకునే ముందు స్క్రీన్ చూడటం మానేసి, చల్లని మరియు చీకటి గదిలో నిద్రపోవడం వల్ల మెటబాలిజం మెరుగుపడుతుంది.

## మీకూ ఉన్నట్లుండి ఊపిరి బిగపట్టి.. ఉక్కిరిబిక్కిరి అవుతుందా ఇలా ఎందుకు జరుగుతుందంటే



కొన్ని సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తుంది. ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి అర్థం కాదు. పైగా దీనిని సాధారణ విషయంగా పరిగణించి నిర్లక్ష్యం వహిస్తుంటారు. ఇలాంటి శ్వాస సంబంధిత సమస్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగా అంచనా వేయకూడదు. ఎందుకంటే. నేటి కాలంలో శ్వాసకోశ సంబంధిత ఆరోగ్య సమస్యలు చాలా మందిని వెంటాడుతున్నాయి. కానీ దీని గురించి శ్రద్ధ తీసుకునే వారికంటే నిర్లక్ష్యం చేసే వారే ఎక్కువ. ఇలాంటి సమస్యలకు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోవడం చాలా ప్రమాదకరం. అది శరీరం పలు తీవ్ర సమస్యలకు సంకేతం కావచ్చు. కాబట్టి శ్వాసకోశ సంబంధిత సమస్యలకు కారణమేమిటి? దీని లక్షణాలు ఏమిటి? ఈ రకమైన సమస్య బారిన పడే ప్రమాదం ఎవరికి ఎక్కువగా ఉంది? అనే విషయాలు ఇక్కడ తెలుసుకుందాం. శ్వాస ఆడకపోవడానికి కారణాలు అధిక శారీరక శ్రమ, శరీర బలహీనత, అధిక బరువు, మానసిక ఒత్తిడి, ఆందోళన వంటివి శ్వాస సమస్యలకు కారణం కావచ్చు. దుమ్ము, కాలుష్యం, వాతావరణ మార్పులు, అలెర్జీ సమస్యలు కూడా శ్వాసను ప్రభావితం చేస్తాయి. ఏయే వ్యాధులకు ఇది సంకేతం నిరంతరాయంగా ఆయాసం రావడం అనేది ఆస్తమా, బ్రాంకైటిస్, ఇతర ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధుల లక్షణం. అంతేకాకుండా గుండె వైఫల్యం, రక్తనాళాలలో అడ్డంకులు వంటి గుండె సంబంధిత సమస్యలు కూడా ఆయాసానికి కారణం కావచ్చు. రక్తహీనత ఉన్నవారి శరీరానికి తగినంత ఆక్సిజన్ అందకపోవడం వల్ల ఆయాసం వచ్చే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ అసమతుల్యతలు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు కూడా దీనికి కారణం కావచ్చు. ఒకవేళ ఆయాసంతో పాటు ఛాతీ నొప్పి, తల తిరగడం, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## ఇలా చేస్తే దుమ్ము పట్టిన మీ సీలింగ్ ఫ్యాన్ చిటికెలో తళతళలాడుతుంది



ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ శుభ్రం చేయడం ఓ పెద్ద టాస్క్. గంటల తరబడి రుద్ది శుభ్రం చేయడానికి గృహిణులు ఆపసోపాలు పడుతుంటారు. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గిస్తుంది. గాలి కూడా వేడెక్కడం మొదలవుతుంది. మీ ఇంటిని మురికి చేయకుండా, ఏమాత్రం సమయం తీసుకోకుండా ఫ్యాన్‌ను సులువుగా చిటికెలో శుభ్రం చేయవచ్చు. అదెలాగో ఇక్కడ తెలుసుకుందాం. గాలిలోని తేమ, ధూళి కణాలు కలిసి ఫ్యాన్ రెక్కలపై నల్లటి జిగురు పొరను ఏర్పరుస్తాయి. ఈ మురికి ఫ్యాన్ వేగాన్ని తగ్గించి, గాలి వేడెక్కేలా చేస్తుంది. అందువల్ల క్రమం తప్పకుండా సీలింగ్ ఫ్యాన్ శుభ్రపరచడం చాలా ముఖ్యం. పాత దిండు కవరును తీసుకుని నిచ్చెన లేదా స్టూల్ ఎక్కి ఫ్యాన్ రెక్కలలో ఒకదాని లోపల పెట్టాలి. రెక్క కవరు లోపల ఉంటుంది.

## ఎండల్లో చల్లగా ఉంటుందని కూల్‌డ్రింక్స్ తాగేస్తున్నారా ఈ మ్యాటర్ తెలుసుకోకపోతే బాడీ షెడ్డుకే




వేసవిలో ఉపశమనం కోసం తాగే శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరం. అధిక సుక్రోజ్, హానికర రసాయనాల వల్ల ఊబకాయం, మధుమేహం, దంత సమస్యలు, ఫ్యాటీ లివర్ వంటి రోగాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరినీళ్లు వంటి సహజ పానీయాలు ఆరోగ్యానికి శ్రేయస్కరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండలు దంచికొడుతున్నాయి.. భానుడి భగభగలు, ఉక్కపోత, వేసవితాపంతో జనం అల్లాడుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందడానికి చాలామంది శీతల పానీయాలను ఆశ్రయిస్తుంటారు. దీంతో కూల్ డ్రింక్స్‌కు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. అయితే, ఈ పానీయాలు తాత్కాలికంగా చల్లదనాన్ని, ఉపశమనాన్ని కలిగించినప్పటికీ, వాటిలో ఉండే అధిక సుక్రోజ్ దీర్ఘకాలికంగా అనేక అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కూల్ డ్రింక్స్‌లో అధికంగా సుక్రోజ్, ఫ్రక్టోజ్, కార్న్ సిరప్, కార్బోనేటెడ్ వాటర్, కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్ వంటి హానికరమైన పదార్థాలు ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల ఊబకాయం, మధుమేహం (టైప్ 2), పోషకాహార లోపం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయి. ఈ పానీయాలు తాగినప్పుడు వెంటనే శక్తి స్థాయిలు పెరిగినట్లు అనిపించినా, అది చక్కెర వల్ల కలిగే తాత్కాలిక ప్రభావం మాత్రమే.. క్రమంగా శరీరం వీటికి అలవాటుపడిపోతుంది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఎవరికైనా శీతల పానీయాలను క్రమం తప్పకుండా సేవించడం మంచిది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. శీతల పానీయాల్లోని ఆమ్లాలు పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. దీనివల్ల పంటి నొప్పి, సున్నితత్వం, క్యావిటీస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అదనంగా, పానీయాల్లోని రంగులు దంతాలపై మరకలను ఏర్పరుస్తాయి. పోషకాహార విలువలు చాలా తక్కువగా ఉండే ఈ డ్రింక్స్‌లో నీళ్లు, చక్కెర, కృత్రిమ రుచులు తప్ప విటమిన్లు, మినరల్స్ వంటివి దాదాపు ఉండవు. వీటిని రోజూ తీసుకోవడం వల్ల శరీరంలో అవసరమైన పోషకాలు లోపించి, బలహీనత, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి. సుక్రోజ్ అనేది ఒక రకమైన చక్కెర, ఇది ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్స్, డ్రింక్స్‌లో ఉపయోగిస్తారు. అధిక చక్కెర వినియోగం బరువు పెరగడానికి, శరీరంలో కొవ్వు నిల్వలు పెరిగి ఊబకాయానికి దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాన్ని గణనీయంగా పెంచుతుంది. కాలేయం అధిక చక్కెరను ప్రాసెస్ చేయలేనప్పుడు ఫ్యాటీ లివర్ సమస్య కూడా ఉత్పన్నమవుతుంది. కార్బోనేటెడ్ వాటర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేయగా, ఫాస్ఫోరిక్ యాసిడ్ ఎముకల నుండి కాల్షియంను తగ్గించి, వాటిని బలహీనపరుస్తుంది.

ఎండల్లో ఈ డ్రింక్స్ తాగండి: ఈ నేపథ్యంలో, వేసవిలో శీతల పానీయాలకు బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తరచుగా మంచినీళ్లు తాగడంతో పాటు, చెరుకు రసం, సబ్జా గింజల వాటర్, కొబ్బరినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి సహజమైన పానీయాలు ఆరోగ్యానికి చాలా మంచివి. మజ్జిగను పలచగా, చల్లని నీటితో కలిపి, కొద్దిగా ఉప్పు వేసుకొని తాగడం డీహైడ్రేషన్ నివారిస్తుంది. నిమ్మరసంలో కూడా తక్కువ ఉప్పు, చక్కెర కలుపుకొని పరిమిత పరిమాణంలో తీసుకోవడం మంచిది. బార్లీ వాటర్ కూడా వేసవిలో డీహైడ్రేషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మొత్తంగా, వేసవి తాపానికి తాత్కాలిక ఉపశమనం కోసం కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం కంటే, పైన పేర్కొన్న సహజ, ఇంట్లో తయారుచేసిన పానీయాలను తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. నిపుణులు సూచించిన విధంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ఎంతో ముఖ్యం. ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలున్నా.. సందేహాలున్నా వైద్య నిపుణులను సంప్రదించండి.

## అశ్వగంధ ఆకులు వాడుతున్నారా ఆయుర్వేద మూలికపై వచ్చిన కొత్త రూల్స్ గురించి తెలుసా


తాజా అడ్వైజరీ ప్రకారం, హెల్త్ సప్లిమెంట్లు, ఇతర ఆహార ఉత్పత్తులలో కేవలం అశ్వగంధ వేర్లు, వాటి నుంచి తీసిన సారాన్ని మాత్రమే వాడాలి. కొన్ని కంపెనీలు అశ్వగంధ ఆకులను కూడా పొడి రూపంలోనో లేదా ఇతర రూపాల్లోనో వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు, ఇది నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు. అశ్వగంధ ఆయుర్వేదంలో దీనికి ఉన్న ప్రత్యేకత గురించి మనందరికీ తెలిసిందే. నేటి ఆధునిక కాలంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మంచి నిద్ర కోసం ప్రపంచవ్యాప్తంగా చాలామంది అశ్వగంధ సప్లిమెంట్లను వాడుతున్నారు. అయితే, పెరుగుతున్న డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత ఆహార భద్రత మరియు ప్రమాణాల అధికారం (ఖీూూా×) కీలకమైన హెచ్చరికను జారీ చేసింది. అశ్వగంధ ఉత్పత్తుల తయారీలో ఏ భాగాలను వాడాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

**ఆకులు ఎందుకు వాడకూడదు:** అశ్వగంధ వేర్లు శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ఔషధంగా వాడుకలో ఉన్నాయి. కానీ ఆకులు, కాడలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆకుల్లో ఆల్కలాయిడ్స్ ఎక్కువగా ఉంటాయి, ఇవి మన జీర్ణవ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా కాలేయంపై విషప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం అశ్వగంధ ఆకుల వాడకంపై నిషేధం విధించింది. కంపెనీలు తమ ఉత్పత్తుల ప్యాకెట్ల మీద ఏ భాగాన్ని వాడారో స్పష్టంగా పేర్కొనాలని ఎఫ్ఎస్-ఎస్ఏఐ ఆదేశించింది. చాలా బ్రాండ్లు కేవలం 'అశ్వగంధ' అని మాత్రమే రాస్తున్నాయని, ఇది వినియోగదారులను అయోమయానికి గురిచేస్తుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



**మోతాదు మించితే ముప్పే!:** అశ్వగంధ ఔషధ గుణాలు కలిగిన మూలిక కాబట్టి, దానిని ఆహారంలా ఎంతపడితే అంత తీసుకోకూడదు. సాధారణంగా రోజుకు 300 నుండి 600 మి.గ్రా మోతాదు మాత్రమే సురక్షితమని డైటీషియన్లు సూచిస్తున్నారు. ఒకవేళ 1000 మి.గ్రా కంటే ఎక్కువ మోతాదు తీసుకుంటే వికారం, డయేరియా వంటి జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మరీ ముఖ్యంగా థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు ఇతర మందులు వాడుతున్న వారు అశ్వగంధను వైద్యుల సలహా లేకుండా అస్సలు వాడకూడదు. మీరు ఏదైనా అశ్వగంధ సప్లిమెంట్‌ను కొనేటప్పుడు అది వేర్లతో తయారైందా లేదా అనేది ఖచ్చితంగా గమనించండి. ఏ ఆరోగ్య ప్రయోజనం కోసమైనా దీనిని 8 నుండి 12 వారాల కంటే ఎక్కువ కాలం వాడకూడదు. సరైన జాగ్రత్తలు పాటించి ప్రకృతి అందించిన ఈ మూలికతో ఆరోగ్యాన్ని పదిలపరుచుకోండి.

## బాలింతలకు వెంటనే పాలు పట్టాలంటే ఈ నెరదు కూర పర్ఫెక్ట్ జన్మలో మర్చిపోలేని రుచితో




బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరదుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. మరి, ఇంకెందుకు లేట్ దీనిని ఎలా చేయాలో ఇక్కడ చూద్దాం. మటన్ నెరదుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరదు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. మటన్ నెరదుకూరకు కావాల్సిన పదార్థాలు : అరకిలో మటన్ నెరదు , రెండు ఉల్లిపాయలు, రెండు టమోటాలు, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, మూడు పచ్చిమిర్చి , ఒక టేబుల్ స్పూన్ కారం , అర టేబుల్ స్పూన్ పసుపు , రుచికి సరిపడా ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ గరం మసాలా, మూడు టేబుల్ స్పూన్స్ నూనె , నాలుగు కరివేపాకు, కొత్తిమీరను తీసుకోవాలి. ముందుగా మటన్ నెరదును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరదు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. ముందుగా మటన్ నెరదును ఇలా ఉడికించాలి: కుక్కర్ తీసుకుని మటన్ నెరదు, అర టేబుల్ స్పూన్ పసుపు, ఉప్పు, ఒక గ్లాస్ నీళ్లు వేసి 5 విజిల్స్ వచ్చే వరకు స్టవ్ మీదే బాగా ఉడికించాలి. ఇలా చేస్తే తినడానికి కూడా రుచిగా ఉంటుంది. దీనిని ఎక్కువగా పాత రోజుల్లో బాగా చేసుకుని తినేవాళ్ళు. మీరు కూడా ఈ ఆదివారం తినండి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. మసాలాలు వేసి ఈ విధంగా ఉడికించాలి: ఒక పాన్ తీసుకుని దానిలో ఆయిల్ వేసి, కరివేపాకు, నాలుగు పచ్చిమిర్చి, కట్ చేసిన ఉల్లిపాయలు గోల్డ్ రంగులోకి మారే వరకు వాటిని వేయించాలి. అలాగే, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు టమోటాల , ఒక టేబుల్ స్పూన్ కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరదుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. అంతే, గ్యాస్, ఎసిడిటీ కూడా సమస్యలు రాకుండా ఉంటాయి. ఇమ్యూనిటీ పవర్ కూడా పెరుగుతుంది. బాలింతలకు ఈ కూర ఓ వరం: డెలివరీ తర్వాత బాలింతలు ఈ మటన్ నెరదుకూర తింటే వెంటనే పాలు పడతాయి. ఇంకా వారిలో షుగర్ లెవెల్స్ కంట్రోల్ చేస్తాయి. ఇంకా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.) కానీ, బాలింతలు ఈ కూరను తినేటప్పుడు వైద్యున్ని సంప్రదించి తినాలి. ఎందుకంటే, ఇది తిన్న తర్వాత కొందరికి పడదు. కాబట్టి, తినే టప్పుడు జాగ్రత్త. ఇక తినే వాళ్ల వారంలో ఒకసారి తింటే సరిపోతుంది. (నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.)

# బంగారం ధరలపై బిగ్ బాంబ్.. త్వరలో రూ.2 లక్షల మార్క్..? షాకింగ్ రీజన్ ఇదే..



బంగారం ధరలపై బాంబ్ పేల్చే వార్త ఒకటి బయటికి వచ్చింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, ఫెడ్ వడ్డీ రేట్లలో కొత్త విధిస్తే పసిడి ధరలు ఒకేసారి భారీగా పెరిగే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. రూ.2 లక్షల మార్క్‌కు కూడా చేరుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు. బంగారం ధరలపై పెద్ద షాకింగ్ న్యూస్ ఒకటి వెలువడింది. అదేంటంటే.. బంగారం ధరలు రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం భవిష్యత్తులో ఉందంట. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య శాంతికి చర్చలు జరుగుతున్నా.. ఇంకా చల్లబడటం లేదు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్నాయి. దీని ప్రభావంతో గత వారంలో బంగారం ధరలు పెరగ్గా.. ఈ వారంలో కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ఇదే కొనసాగితే బంగారం ధరలు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు.

**ఈ ఏడాదిలో రూ.2 లక్షల మార్క్..?**

గత నెలలో గోల్డ్ రూ.1.90 లక్షల మార్క్‌కు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. ఆ తర్వాత దిగుతూ వచ్చాయి. ప్రస్తుతం రూ.1.60 లక్షల వద్ద ఊగిసలాడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది నెలల్లో గోల్డ్ రేట్లు పెరగొచ్చని విశ్లేషిస్తున్నారు. ఇక ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఇంకా స్పష్టత రాలేదు. వడ్డీ రేట్లను తగ్గిస్తుందా.. లేదా పెంచుతుందా అనేది క్లారిటీ రాలేదు. చాలాకాలంగా దీని గురించి పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొత్త విధించవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే బంగారం ధరలు భగ్గుమంటాయి. ఎందుకంటే వడ్డీ తగ్గించడం వల్ల పెట్టుబడులపై వచ్చే ఆదాయం తగ్గుతుంది. దీని వల్ల బంగారంలో పెట్టుబడులు పెడతారు.

**ఈ రెండే కీలకం**

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, వడ్డీ రేట్లలో కొత్త జరిగితే మాత్రం గోల్డ్ రేట్లు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకునే అవకాశముందని చెబుతున్నారు. అయితే వీటికి సంబంధించి స్పష్టమైన నిర్ణయాలు వచ్చేంతవరకు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని అంటున్నారు. దీంతో బంగారం ధరలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 2025 నుంచి గోల్డ్, వెండి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. గత నెలలో జీవితకాలపు గరిష్ట స్థాయిని తాకగా.. ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో ఇంకెంత పెరుగుతాయనేది దానిపై పెట్టుబడిదారులు, సామాన్య ప్రజల్లో ఆసక్తి నెలకొంది. మరి నిజంగానే గోల్డ్ రూ.2 లక్షల మార్క్‌కు చేరుకుంటుందా.. లేక తగ్గుతుందా అనేది వేచి చూడాలి.

# పీఎఫ్ రూల్స్‌లో భారీ మార్పులు.. కేంద్రం కీలక నిర్ణయం.. ఇక నుంచి మళ్లీ ఆ పథకం స్టార్ట్




ఈపీఎఫ్‌వో మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈపీఎఫ్‌వో అధిక పెన్షన్ ఆప్షన్ సెలక్ట్ చేసినవారికి శుభవార్త అందించింది. 2014కి ముందు పెన్షన్ కోసం అధిక మొత్తంలో చెల్లించినవారికి ఊరట కలిగించింది. తిరిగి ఈ ఆప్షన్‌కు ప్రవేశపెడుతున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలు.. ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కలిగించింది. ఈపీఎఫ్‌వో పెన్షన్ రూల్స్‌లో తాజాగా భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. గతంలో 2014 వేతన సీలింగ్‌కు ముందు తమ పూర్తి జీతం ఆధారంగా పెన్షన్‌కు నగదు కాంట్రిబ్యూట్ చేసేవారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నారు. అర్హత కలిగిన చందాదారులకు పూర్తి జీతంతో అనుసంధానించిన అధిక పెన్షన్ ఎంపికను పునరుద్ధరించారు. ఇక నుంచి అధిక పెన్షన్ ప్రయోజనాన్ని పొందటం వారు కొనసాగించవచ్చని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది. 2014 సీలింగ్ సవరణ తర్వాత పెన్షన్ లెక్కపై గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఆ నిబంధనపై ఇప్పుడు పూర్తి స్పష్టత ఇచ్చింది.

**2014 నిబంధనపై క్లారిటీ**

2014లో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నియమాలను సవరించింది. ఈపీఎఫ్ కనీస వేతన పరిమితిని రూ.వెయ్యిగా నిర్ణయించగా.. పెన్షన్ పొందదగిన జీతాన్ని నెలకు రూ.15 వేలకు పరిమితం చేసింది. ఒక ఉద్యోగికి ఎక్కువ బేసిక్ శాలరీ ఉన్నప్పటికీ.. నెలలకు రూ.15 వేలు మాత్రమే పొందేలా నిబంధనలు జారీ చేసింది. దీని వల్ల చాలామంది ఖాతాదారులకు గరిష్ట నెలవారీ పెన్షన్ రూ.7,500కే పరిమితమైంది. అయితే రూ.15 వేలు కంటే అధిక జీతాలు అందుకునేవారు వాస్తవ జీతం ఆధారంగా పెన్షన్ చెల్లించడానికి అనుమతి లేదు. దీని వల్ల అధిక ఆదాయం సంపాదించేవారికి పెన్షన్ సొమ్ము తగ్గుతుంది.

**2014కి ముందు ఎలా ఉండేదంటే..?**

అయితే 2014కి ముందు ఉద్యోగులు తమ వాస్తవ జీతం ఆధారంగా పెన్షన్‌కు అధిక మొత్తంలో చెల్లించవచ్చు. దీని వల్ల చాలామంది అధిక పెన్షన్ చెల్లించేందుకు ముందుకొచ్చారు. అయితే 2014లో చేసిన సవరణల తర్వాత ఆ ఎంపికను నిలిపివేశారు. దీని వల్ల రెండు సంవత్సరాలు అధిక మొత్తంలో చేసే చెల్లింపులు ఆగిపోయాయి. దీంతో పెన్షన్ కోసం అధిక సొమ్ము చెల్లించేవారిలో గందరగోళం నెలకొంది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. అంటే 2014కి ముందు అధిక పెన్షన్ ఎంపిక చేసుకునేవారు ఇప్పుడు మళ్లీ అదే విధానాన్ని అనుసరించవచ్చు. కానీ అధిక పెన్షన్ కోసం ఎక్కువ మొత్తంలో చెల్లించాలంటే యజమాని సమ్మతి అవసరమని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది. యజమాని అంగీకరించకుండా ఉద్యోగులు అధిక మొత్తంలో పెన్షన్ పొందలేరు. అయితే 2014కి ముందు అధిక సహకారాలను ఎంచుకోని ఖాతాదారులకు మాత్రం ప్రస్తుం ఉన్న రూ. 15 వేల కనీస వేతన పరిమితి కొనసాగుతుంది. కాగా 2014కి ముందు అధిక పెన్షన్ ఎంచుకున్నవారికి మాత్రం ఈపీఎఫ్‌వో తాజా నిర్ణయంతో ఊరట కలిగిందని చెప్పవచ్చు.

# దేశంలోనే తొలి హైస్పీడ్ మెట్రో వచ్చేసింది.. మోదీ చేతుల మీదుగా ప్రారంభం.. అబ్బురపరిచే సౌకర్యాలు ఇవే..



ప్రధాని మోదీ యూపీలోని మీరట్‌లో దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో, నమో భారత్ సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మెట్రోలో ప్రయాణించారు. నమో భారత్ రైలు వల్ల మీరట్-ఢిల్లీ మధ్య గంట ప్రయాణ సమయం తగ్గుతుందని రైల్వే శాఖ చెబుతోంది. భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. మీరట్ సౌత్ నుంచి మోడీపురం వరకు ఈ మెట్రో నడుస్తోంది. ఈ హైస్పీడ్ మెట్రో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దేశంలోని ఇప్పటివరకు ఉన్న మెట్రో సర్వీసుల్లో అత్యంత వేగవంతమైన మెట్రో ఇదేనని చెప్పవచ్చు. వేగవంతమైన ప్రయాణంతో పాటు సమర్థవంతమైన హైస్పీడ్ ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని ఇది అందిస్తుంది. 12 స్టేషన్ల మీదుగా 21 కిలోమీటర్ల కారిడార్‌లో ఇది ప్రయాణిస్తుంది. పూర్తిగా ఎయిర్ కండీషన్డ్ కోచ్‌లు మూడు ఉండగా.. ఆకుపచ్చ, నీలం, నారింజ రంగుల్లో తేలికైన స్టెయిన్ లెస్ స్టీల్ డిజైన్లను ఇవి కలిగి ఉంటాయి. సీటీటీవీ, యూఎస్‌బీ పోర్ట్, ఆధునిక రైలు ఆటోమేషన్ వ్యవస్థ, పునరుత్పత్తి బ్రేకింగ్ వంటి ఫీచర్లు ఇది కలిగి ఉంది.

**ఎంతమంది ప్రయాణించవచ్చంటే..?**

ఈ మెట్రో రైళ్లల్లో ఒకేసారి 700 మంది ప్రయాణం చేయవచ్చు. వీటిల్లో 173 సీట్లు అందుబాటులో ఉంటాయి. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకమైన రిజర్వ్‌డ్ సీట్లు ఉంటాయి. ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. రవాణా పెరుగుదల, సమర్థవంతమైన పట్టణ ప్రయణంతో పాటు వేగవంతమైన ఇంటర్ సిటీ కదిలికలకు ఈ మెట్రో ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు. రోడ్డు రద్దీని తగ్గించడం, వాహన కార్బన్ దయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించడానికి ఇది సహాయపడుతుందని పేర్కొన్నారు.

**నమో భారత్ సేవలు ప్రారంభం**

అటు మెట్రో పాటు నమో భారత్ సేవలను కూడా ప్రధాని మోదీ ఇవాళ ప్రారంభించారు. శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌ను సందర్శించిన మోదీ.. ఇక్కడ మెట్టమొదటి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. దాదాపు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మీరట్-ఢిల్లీ నమో భారత్ రైలు కారిడార్ 82 కిలోమీటర్ల వరకు ఉంటుంది. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. సాహిబాబాద్, ఘజియాబాద్, మోడీ నగర్, మీటర్ వంటి ప్రాంతాలను ఢిల్లీలో ఇది కలుపుతుంది. దీని వల్ల ప్రయాణ సమయం గంట పాటు తగ్గుతుంది. ప్రారంభోత్సవం అనంతరం మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం నేడు ఒక కొత్త విప్లవం వచ్చింది. ఒకే వేదిక నుండి నమో భారత్ ర్యాపిడ్ రైల్, మెట్రో సర్వీస్ ఒకే రోజున ప్రారంభించబడ్డాయి. వీటిని జాతికి అంకితం చేస్తున్నా. వికసిత్ భారత్ లక్ష్యం వైపు మా ప్రభుత్వం ముందుకెళ్తుంది" అని పేర్కొన్నారు.

# ప్రయాణికులకు రైల్వేశాఖ సూపర్ ఛాన్స్.. 5 నిమిషాల ముందు కూడా బోర్డింగ్ స్టేషన్ మార్పు.. ఎలా అంటే..?



రైల్వేశాఖ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతోంది. త్వరలోనే ట్రైన్ బయలుదేరడానికి కొద్ది నిమిషాల ముందే బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకునే అవకాశం కల్పించనుంది. ఈ మేరకు త్వరలోనే మార్పులు చేయనుందని తెలుస్తోంది. దీనిపై చర్చలు జరుగుతుండగా.. త్వరలోనే రైల్వే బోర్డు ఆమోదించనుంది. రైల్వే ప్రయాణికులకు భారీ శు భవార్త. ఇక నుంచి రెండో రిజర్వేషన్ ఛార్ట్ ప్రిపేర్ అయ్యేలోపు ప్రయాణికులు తమ బోర్డింగ్ పాయింట్ మార్చుకోవచ్చు. ఈ మేరకు త్వరలోనే రైల్వేశాఖ సిస్టమ్‌లో మార్పులు చేయనుంది. ప్రస్తుతం ఉన్న రూల్స్ ప్రకారం రైలు బయలుదేరడానికి 10 నుంచి 20 గంటలకు ముందు తొలి చార్ట్ ప్రిపర్ అయిన తర్వాత బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవడానికి అనుమతి లేదు. తొలి రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అవ్వడానికి ముందు ప్రయాణికులు ఎప్పుడైనా బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకునే అవకాశముంది. అయితే రిజర్వేషన్ టికెట్లకు బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకోవడానికి మరింత గడువు పొడిగించే అంశాన్ని రైల్వేశాఖ వర్గాలు ప్రస్తుతం పరిశీలిస్తున్నాయి.

**ప్రయాణికులకు పెద్ద ఊరట**

ప్రయాణికులకు పెద్ద ఊరట కలిగించే న్యూస్ రైల్వేశాఖ తెలిపింది. ఇక నుంచి రెండో రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అయ్యే వరకు బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకునే అవకాశం కల్పించనుంది. త్వరలోనే దీనిని రైల్వేశాఖ అమలు చేయనుంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం షెడ్యూల్ చేయబడిన రైలు బయలుదేరడానికి 10 నుంచి 20 గంటల ముందు మొదటి ఛార్ట్ రూపొందిస్తున్నారు. దీని తర్వాత బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశం లేదు. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఈ గుడుపును పొడిగించాలని రైల్వేశాఖ భావిస్తోంది. ఇక నుంచి రెండో రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అవ్వడానికి ముందు వరకు మార్చుకునేందుకు అవకాశం కల్పించనుంది. అంటే రైలు బయలుదేరే 30 నిమిషాల నుంచి 5 నిమిషాల వరకు ప్రయాణికులు తమ బోర్డింగ్ స్టేషన్‌ను సవరించుకోవచ్చన్నమాట. కొత్త ప్రతిపాదనతో ముందుకు సాగడానికి సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి వీలైనంత త్వరగా నివేదికను సమర్పించాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌ను రైల్వేశాఖ ఆదేశించింది. జ=×ూ నివేదిక వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకోబడుతుంది. ఆమోదం పొందితే చివరి నిమిషంలో ప్రయాణంలో మార్పులు చేసుకునే ప్రయాణీకులకు ఈ చర్య గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నారు. ఇది అనవసరమైన రద్దులను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది.

ప్రయోజనాలు ఏంటంటే..?

చివరి నిమిషంలో ప్లాన్‌లో మార్పులు జరిగినప్పుడు ప్రయాణికకులకు సౌలభ్యంగా ఉంటుంది -టికెట్లను రద్దు చేసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది మరింత ప్రయాణ సౌలభ్యం లభిస్తుంది -ప్రస్తుతం ఈ నిర్ణయం సమీక్ష దశలో ఉండగా.. సాధ్యసాధ్యాలను పరిశీలించాల్సిందిగా సీఆర్ఐఎస్‌కి సూచించింది -సీఆర్ఐఎస్ నుంచి నివేదిక వచ్చిన అనంతరం రైల్వే బోర్డు తుది నిర్ణయం తీసుకోనుంది -అనంతరం కొత్త వ్యవస్థ అమల్లోకి రానుంది

# పైసా రిస్క్ లేదు.. ప్రాఫిట్ మాత్రమే.. నెలకు రూ.17 వేల ఆదాయం ఇచ్చే సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?




జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును ఎక్కడ దాచుకోవాలి? రిటైర్మెంట్ తర్వాత ఎవరిపైనా ఆధారపడకుండా గౌరవంగా బ్రతకడం ఎలా? ఈ ప్రశ్నలకు సమాధానమే ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్. ఈ పోస్టాఫీసు పథకంలో మీరు ఒక్కసారి పెట్టుబడి పెడితే.. నెలకు రూ.17,000 వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చు. ఉద్యోగం చేసేటప్పుడు ఎంత సంపాదించామన్నది ఎంత ముఖ్యమో.. పదవీ విరమణ తర్వాత ఆ డబ్బును ఎలా పెట్టుబడి పెట్టామన్నది కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక నకిలీ పథకాలు ఇన్వెస్టర్లను ఊరిస్తుండటంతో సామాన్యులు తమ కష్టార్జితాన్ని ఎక్కడ దాచుకోవాలో తెలియక సందిగ్ధంలో పడుతున్నారు. ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యంత సురక్షితమైన, లాభదాయకమైన పథకమే సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్. ఈ పథకం ద్వారా నెలకు వేలల్లో వడ్డీని ఎలా పొందాలో ఇప్పుడు వివరంగా చూద్దాం..

**ఆకర్షణీయమైన వడ్డీ రేటు**

ప్రస్తుతం పోస్టాఫీసు ద్వారా అందుబాటులో ఉన్న ఈ పథకంపై ప్రభుత్వం 8.2 శాతం వడ్డీని అందిస్తోంది. ఇతర ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఇది మెరుగైన లాభాలను ఇస్తోంది. ముఖ్యంగా వయసు పైబడిన వారు రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం పొందడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

నెలకు రూ.17,000 ఆదాయం ఎలా సాధ్యం?

ఈ పథకంలో గరిష్టంగా ఒక వ్యక్తి రూ.30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఒకవేళ మీరు రూ.25 లక్షలను ఈ పథకంలో డిపాజిట్ చేస్తే..8.2శాతం ప్రకారం సంవత్సరానికి రూ.2,05,000 వడ్డీ లభిస్తుంది. దీనిని నెలవారీగా లెక్కిస్తే.. మీకు సుమారు రూ.17,000 పైగా వడ్డీ రూపంలో ఆదాయం అందుతుంది.

**ఐదేళ్లలో భారీ మొత్తం..**

SCSS పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు. మీరు రూ.25 లక్షలు పెట్టుబడి పెడితే ఐదేళ్ల తర్వాత మీకు లభించే మొత్తం ఇలా ఉంటుంది..

**మొత్తం వడ్డీ: రూ.10,25,000**

మెచ్యూరిటీ తర్వాత: అసలు ం వడ్డీ కలిపి రూ.35,25,000 మీ సొంతమవుతుంది.

**పథకం ముఖ్య ఉద్దేశ్యం**

పదవీ విరమణ చేసిన వ్యక్తులు ఆర్థికంగా ఎవరిపైనా ఆధారపడకుండా, గౌరవప్రదమైన జీవనాన్ని గడపడానికి ఈ పథకం తీసుకొచ్చారు. ఇందులో వడ్డీని త్రైమాసికానికి ఒకసారి క్లెయిమ్ చేసుకునే సౌకర్యం కూడా ఉంది.

# తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో నామినీ లేకపోతే మరణం తర్వాత పిల్లలు డబ్బులను క్లెయిమ్ చేసుకోవడం ఎలా?




పొదుపు, స్థిర డిపాజిట్లు కాకుండా చాలా మందికి అనేక పాలసీలు, మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ ఖాతాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు దీని గురించి తెలియకపోవడం కూడా జరుగుతుంది. దీని కారణంగా డబ్బు సంవత్సరాల తరబడి బ్యాంకులో ఉంటుంది.. అకస్మాత్తుగా ఒకరి తండ్రి లేదా తల్లి చనిపోయిన తర్వాత అకౌంట్లో ఉన్న మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడం లేదా ఏవైనా డబ్బులను క్లెయిమ్ చేసుకోవడానికి వారి పిల్లలు గానీ, ఇతర కుటుంబ సభ్యులు గానీ బ్యాంకుకు వెళ్లితే ఖాతాలో నామినీ లేరని తెలిస్తే అప్పుడు ఒక్కసారిగా షాక్‌కు గురికావచ్చు. ఇలాంటి సంఘటనలు చాలా మందికి జరుగుతాయి. ఇంత క్లిష్ట సమయాల్లో ఖాతా నుండి డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలి? సాధారణంగా భర్త డిపాజిట్లపై నామినీ పేరు భార్య పేరు ఉంటుంది. అలాగే భార్య డిపాజిట్లపై నామినీ పేరు భర్త పేరు ఉంటుంది. కొన్ని అకౌంట్లకు అసలు నామినీ పేరే ఉండదు. అప్పుడు జీవించి ఉన్న పిల్లలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. భార్య భర్తలు చనిపోయిన సందర్భంలో ఇలాంటి ఇబ్బందులు పిల్లలకు రావచ్చు. అటువంటి సందర్భంలో అవసరమైన మొదటి పత్రం మరణ ధృవీకరణ పత్రం. దీనితో పాటు మీకు ఖాతా వివరాలు, సంబంధ రుజువు అంటే మీరు చట్టపరమైన వారసుడు అని ధృవీకరించే ధృవీకరణ పత్రం కూడా అవసరం. దీని కోసం కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం లేదా వారసుడి ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించవచ్చు. ఈ పత్రాల ఆధారంగా మీరు అర్హత కలిగిన వారసుడని బ్యాంకు నిర్ణయిస్తుంది. తండ్రి లేదా తల్లి బ్యాంకు ఖాతాలో నామినీ లేకపోతే బ్యాంకు శాఖను సంప్రదించి మరణం గురించి తెలియజేయండి. బ్యాంకు ఇప్పుడు మీకు క్లెయిమ్ ఫారమ్ ఇస్తుంది. మీరు అవసరమైన పత్రాలతో పాటు ఈ ఫారమ్‌ను సమర్పించాలి. అవసరమైతే బ్యాంకు అఫిడవిట్ లేదా అఫిడవిట్‌ను కూడా అడగవచ్చు. ఈ సందర్భంలో దరఖాస్తుదారునికి తోబుట్టువులు ఉంటే వారికి సమాచారం ఇవ్వాలి. లేకుంటే తరువాత చట్టపరమైన సమస్యలు తలెత్తవచ్చు. అటువంటి సందర్భాలలో (నామినీ లేకుండా), బ్యాంక్ సాధారణంగా వారసత్వ ధృవీకరణ పత్రం లేదా వారసత్వ ధృవీకరణ పత్రాన్ని అడుగుతుంది. ఈ ధృవీకరణ పత్రాన్ని సివిల్ కోర్టు నుండి సమర్పించవచ్చు. ఈ ధృవీకరణ పత్రంతో బ్యాంకుకు సంబంధించిన అన్ని పనులు సులభంగా చేయవచ్చు. బహుళ వారసులు ఉంటే వారందరూ కలిసి దరఖాస్తు చేసుకోవాలి. లేదా వారిలో ఒకరికి డబ్బును క్లెయిమ్ చేసుకునే హక్కు ఇవ్వాలి. అలాంటి సందర్భంలో బ్యాంకు ఇతర వారసుల నుండి అంటే ఇతర తోబుట్టువుల నుండి సమ్మతి లేఖ లేదా అభ్యంతర ధృవీకరణ పత్రాన్ని అడుగుతుంది. పొదుపు, స్థిర డిపాజిట్లు కాకుండా చాలా మందికి అనేక పాలసీలు, మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ ఖాతాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు దీని గురించి తెలియకపోవడం కూడా జరుగుతుంది. దీని కారణంగా డబ్బు సంవత్సరాల తరబడి బ్యాంకులో ఉంటుంది. అలాంటి సందర్భాలలో ఈ పత్రాలను ఉపయోగించి డబ్బు ఉపసంహరణకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# 7 రోజుల్లో రూ.1500 కోట్ల లాభం.. పతంజలి షేర్ల జోరుతో ఇన్వెస్టర్ల పంట పండినట్లే..




స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది.. త్రైమాసిక ఫలితాలు వెల్లడైనప్పటి నుండి ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. కేవలం ఏడు రోజుల్లోనే కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా రూ.1,500 కోట్లు పెరగడం గమనార్హం. లాభాల్లో 60 శాతం వృద్ధిని నమోదు చేస్తూ మార్కెట్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. యోగా గురు రామ్‌దేవ్ బాబా నేతృత్వంలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో సునామీ సృష్టిస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాల ప్రకటన తర్వాత, ఈ కంపెనీ షేర్లు రాకెట్లా దూసుకుపోతున్నాయి. కేవలం ఏడు ట్రేడింగ్ సెషన్లలోనే పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.1,500 కోట్లు పెరగడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 11న త్రైమాసిక ఫలితాలు వెల్లడైనప్పటి నుండి పతంజలి షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపిస్తోంది. ఫిబ్రవరి 11న రూ.522 వద్ద ముగిసిన షేర్ ధర, ఫిబ్రవరి 20 నాటికి రూ.535.55కు చేరుకుంది. కేవలం వారం రోజుల్లోనే 2.59శాతం మేర వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.56,789 కోట్ల నుండి రూ.58,263 కోట్లకు పెరిగింది. అంటే పెట్టుబడిదారులకు రూ.1,474 కోట్ల నికర లాభం చేకూరింది. వంట నూనెల రంగంలో అగ్రగామిగా ఉన్న పతంజలి ఫుడ్స్.. ఈసారి ఊహించని రీతిలో లాభాలను ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.370.88 కోట్లుగా ఉన్న లాభం.. ఇప్పుడు ఏకంగా 60శాతం పెరిగి రూ.593.44 కోట్లకు చేరింది. కంపెనీ ఆదాయం కూడా రూ.9,020 కోట్ల నుండి రూ.10,541.12 కోట్లకు పెరిగింది.

**ఫలితాల వెనుక అసలు కారణాలు**

పతంజలి ఫుడ్స్ కేవలం వంట నూనెలకే పరిమితం కాకుండా ఖీవీజ+ విభాగంలో దూసుకుపోవడం ఈ విజయానికి ప్రధాన కారణం. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా బ్రాండెడ్ నూనెల విక్రయాలు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. బిస్కెట్లు, నెయ్యి, పర్సనల్ కేర్ ఉత్పత్తుల అమ్మకాలు ఏకంగా 39శాతం పెరగడం గమనార్హం. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ దిగుమతి ధరలు తగ్గడం కూడా కంపెనీ లాభాల మార్జిన్ పెరగడానికి దోహదపడింది.

## ప్రతిరోజూ కేవలం 6 నిమిషాలు ఏదైనా పుస్తకం చదవండి..! ఇది మీ శరీరం, ఆరోగ్యంపై చేసే మ్యాజిక్ తెలిస్తే..




మనం ఖాళీ దొరికితే చాలు మొబైల్ తీసి సోషల్ మీడియాలో స్క్రోలింగ్ చేస్తూ గడిపేస్తుంటాం. ఇది మనకు తాత్కాలిక సంతోషాన్ని ఇచ్చినప్పటికీ, దీర్ఘకాలంలో ఏకాగ్రత లోపించడం, అశాంతికి కారణమవుతోంది. రీల్స్, షార్ట్స్ చూడటం వల్ల మన ఏకాగ్రత దెబ్బతింటోందని, మానసిక ప్రశాంతత కరువవుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు. దీంతో మనకు నిరంతర జ్ఞానంతో పాటు మానసిక ప్రశాంతతను అందిస్తుంది. అదేలాగో పూర్తి వివరాల్లోకి వెళితే. నేటి డిజిటల్ యుగంలో మనలో చాలా మంది మన సమయాన్ని మొబైల్ స్క్రీన్‌లను స్క్రోల్ చేయడానికే కేటాయిస్తున్నాము. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు, మనం ఎక్కువ టైమ్ మొబైల్ స్క్రీన్‌లను స్క్రోల్ చేస్తూనే గడుపుతాము. విచ్చలవిడి ఇంటర్ నెట్ ప్రభావంతో మనం సమాచార వరదలో కొట్టుకుపోతున్నాం. కానీ, ఈ రీల్స్, షార్ట్స్ ప్రపంచంలో మనం మన ఏకాగ్రతను, మానసిక ప్రశాంతతను కోల్పోతున్నామనే విషయాన్ని ఎవరు గుర్తించటం లేదు. చాలా మందికి చదవడం ఇష్టం, కానీ, ఫోన్ వాడే అలవాటు ఎంతగా పాతుకుపోయిందంటే, ప్రతి ఐదు నిమిషాలకు, ఎవరి నుంచైనా సందేశం వచ్చినా రాకపోయినా, వారి చేయి ఫోన్ వైపు వెళ్తుంది. ఒక్కసారి ఫోన్ అన్‌లాక్ చేశాక, తర్వాతి 10-15 నిమిషాలు అలా గడిచిపోతాయి. అంతే సోషల్ మీడియా చూసే అలవాటును ఎలా వదిలించుకోవాలో, చదవడం పట్ల ప్రేమను ఎలా పెంపొందించుకోవాలో కొన్ని చిట్కాలను నేర్చుకుందాం.

**సోషల్ మీడియా ఃం పుస్తక పఠనం:** సోషల్ మీడియా వల్ల ఆలోచనల్లో గందరగోళం పెరుగుతుంది. అదే పుస్తకం చదివితే మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిరంతరం రీల్స్ చూడటం వల్ల మన అటెన్షన్ స్పాన్ తగ్గుతుంది. పుస్తకాలు చదవడం వల్ల ఊహాశక్తి, జ్ఞాపకశక్తి మెరుగుపడతాయి. ఇతరుల జీవితాలతో మనల్ని మనం పోల్చుకోవడం వల్ల ఒత్తిడి వస్తుంది. పుస్తకం చదవడం వల్ల మనతో మనం సంభాషించుకునే అవకాశం లభిస్తుంది. ప్లాస్టిక్ బాటిల్ ఉంటే చాలు,ఇంట్లోనే తాజా వెల్లుల్లిని పండించొచ్చ పుస్తకాలు చదివే అలవాటును పెంచుకోవడానికి చిట్కాలు: 5-10 పేజీల సూత్రం: ఒకేసారి పెద్ద పుస్తకం చదవాలని అనుకోకండి. రోజుకు కేవలం 5 లేదా 10 పేజీలు చదవాలనే చిన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. ఇది మీ మెదడుకు భారం అనిపించదు.

**బెడ్‌రూమ్‌లో మొబైల్ వద్దు:** నిద్రపోయే అరగంట ముందు మొబైల్‌ను పక్కన పెట్టండి. డిజిటల్ స్క్రీన్ నుండి వచ్చే బ్లూ లైట్‌కు బదులుగా పుస్తకాన్ని చదవడం వల్ల మంచి నిద్ర పడుతుంది.

మీకు నచ్చిన విషయం ఎంచుకోండి: చదవడం అంటే కేవలం క్లిష్టమైన తత్వశాస్త్రం లేదా పెద్ద నవలలే కాదు. మీకు వంటలు, పెట్టుబడులు, ప్రయాణాలు లేదా జోక్స్ అంటే ఇష్టమైతే, అక్కడి నుండి ప్రారంభించండి.

**చదవటం ఒక దివ్యౌషధం:** పరిశోధనల ప్రకారం, కేవలం 6 నిమిషాల పాటు ప్రశాంతంగా చదవడం వల్ల ఒత్తిడి 68శాతం తగ్గుతుంది. ఇది మీ పదజాలాన్ని పెంచుతుంది, సంభాషణ చాతుర్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు ప్రపంచాన్ని చూసే కొత్త దృక్పథాన్ని అందిస్తుంది. పుస్తకాలు మనం జేబులో పెట్టుకుని తిరగగలిగే ఏకైక మాయాజాలం. కాబట్టి నేటి నుండే మీ పఠన ప్రయాణాన్ని ప్రారంభించండి.

## చిటికెలో రక్తాన్ని పెంచే బీట్ రూట్ పెరుగు పచ్చడి.. తింటే, లేవలేనోళ్లు కూడా లేచి పరిగెడతారు





దీవవ్‌తీశీశ్ జూవతీబస్త్రబ జుఖఎష్త్రుఃఎఱ తీవఎఱజూవ అఅ వశ్రీబస్త్రబ: రక్తం లేని వాళ్లకి ఈ బీట్ రూట్ పచ్చడి వరం లాంటిదనే చెప్పుకోవాలి. వీళ్ళు వారంలో మూడు సార్లు తింటే రక్తం బాగా పడుతుంది. ఇంకా వేడి వేడి అన్నంలో లేదా రోటీతో తింటే చాలా చాలా టేస్టీగా ఉంటుంది. ఎలా చేయాలంటే

**కావాల్సిన పదార్థాలు:** రెండు బీట్‌రూట్ లు, ఒక కప్పు పెరుగు, నాలుగు పచ్చిమిర్చి, రుచికి తగినంత ఉప్పు , ఒక టేబుల్ స్పూన్ నూనె , అర టేబుల్ స్పూన్ ఆవాలు , అర టేబుల్ స్పూన్ జీలకర్ర, నాలుగు కరివేపాకులు, 6 వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా బీట్‌రూట్ తీసుకుని పైన తొక్క తీసి వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి లేదా తురుముకున్నా కూడా మంచిగా ఉంటుంది.ఆ తర్వాత నీళ్లతో వీటిని మెత్తగా బాగా ఉడికించాలి. ముందుగా బీట్‌రూట్ తీసుకుని పైన తొక్క తీసి వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి లేదా తురుముకున్నా కూడా మంచిగా ఉంటుంది.ఆ తర్వాత నీళ్లతో వీటిని మెత్తగా బాగా ఉడికించాలి. ఆ తర్వాత నాలుగు పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, ఉప్పు కూడా కొద్దిగా మిక్సీలో లేదా మెత్తగా పట్టుకోవాలి. ఇలా చేస్తే పచ్చడికి మంచి రుచిని ఇస్తుంది. ఆ తర్వాత పెరుగును తీసుకుని కవ్వంతో కొద్దిగా తిప్పుకోవాలి. ఆ తర్వాత నాలుగు పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, ఉప్పు కూడా కొద్దిగా మిక్సీలో లేదా మెత్తగా పట్టుకోవాలి. ఇలా చేస్తే పచ్చడికి మంచి రుచిని ఇస్తుంది. ఆ తర్వాత పెరుగును తీసుకుని కవ్వంతో కొద్దిగా తిప్పుకోవాలి. ఆ తర్వాత ఉడికించిన బీట్‌రూట్ తీసుకుని దానిలో పెరుగు పేస్ట్ ను వేసి కలపాలి. ఆ తర్వాత మిక్సీ పట్టుకున్న మసాలాను వేసి బాగా కలుపుకోవాలి. ఆ తరవాత దీనిని పోపు పెట్టుకోవాలి. పాన్‌లో మళ్లీ ఆయిల్ వేసి కొద్దిగా ఆవాలు, జీలకర్ర కూడా బాగా వేయించాలి. ఆ తర్వాత ఉడికించిన బీట్‌రూట్ తీసుకుని దానిలో పెరుగు పేస్ట్ ను వేసి కలపాలి. ఆ తర్వాత మిక్సీ పట్టుకున్న మసాలాను వేసి బాగా కలుపుకోవాలి. ఆ తరవాత దీనిని పోపు పెట్టుకోవాలి. పాన్‌లో మళ్లీ ఆయిల్ వేసి కొద్దిగా ఆవాలు, జీలకర్ర కూడా బాగా వేయించాలి. ఈ పోపును తీసుకుని పెరుగు-బీట్‌రూట్ పై పోసి బాగా మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. ఈ పచ్చడి చల్లగా లేదా ఇంకా వేడి వేడి అన్నంలో లేదా రోటీతో తింటే టేస్టీగా ఉంటుంది. ఈ పోపును తీసుకుని పెరుగు-బీట్‌రూట్ పై పోసి బాగా మిక్స్ అయ్యేలా కలుపుకోవాలి. ఈ పచ్చడి చల్లగా లేదా ఇంకా వేడి వేడి అన్నంలో లేదా రోటీతో తింటే టేస్టీగా ఉంటుంది

## రోజూ 1 కిలోమీటర్ వాకింగ్ చేస్తే.. నెల తర్వాత మీ బరువు ఎంత తగ్గుతుందో తెలుసా



బరువు తగ్గడానికి, ఒంట్లో పేరుకుపోయిన కొవ్వు కరిగించుకోవడానికి రకరకాల చిట్కాలు ప్రయత్నిస్తుంటారు. కొందరు ఉపవాసం చేస్తుంటే, మరి కొందరు కీటో డైట్ పాటిస్తున్నారు. ఇంకొందరు డీఎన్ఏ డైట్ లేదా డిటాక్స్ డ్రింక్స్ ఎంచుకుంటున్నారు. ఈ మధ్య సోషల్ మీడియాలో 'ప్రతిరోజూ 1 కిలోమీటరు నడవడం' అనే కొత్త ట్రెండ్ కనిపిస్తోంది. రోజుకు కేవలం 1 కిలోమీటరు నడవడం ద్వారా బరువు తగ్గడం సాధ్యమేనా? ఒక నెలలో ఫలితాలు ఎలా ఉండవచ్చు? అనే సందేహం మాత్రం ప్రతి ఒక్కరిలో ఉంటాయి. ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం. నడక (వాకింగ్) అనేది ఏ వయసు వారైనా సునాయాసంగా చేయగలిగే ఒక వ్యాయామం. నడక శరీరాన్నే కాకుండా మనసును కూడా ఆరోగ్యంగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది మిమ్మల్ని ప్రకృతికి దగ్గర చేస్తుంది. మీకంటూ సమయం కేటాయించుకునే అవకాశాన్ని ఇస్తుంది. శరీరాన్ని సహజంగా చురుకుగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా వాకింగ్ చేయడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. పోషకాహార నిపుణురాలు డాక్టర్ గీతికా చోప్రా ఏం చెబుతున్నారంటే.. ప్రతిరోజూ 1 కిలోమీటరు నడవడం వల్ల ఎంత బరువు తగ్గుతారనే దానికి నిర్దిష్టమైన సంఖ్య ఏదీ లేదు. ఇది పూర్తిగా మీ శరీరాకృతి, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. 1 కిలోమీటరు నడవడం ఒక అలవాటుకు మంచి ప్రారంభం కావచ్చు. కానీ కొవ్వును గణనీయంగా తగ్గించడానికి ఇది సరిపోదు. మీరు మీ ఆహారపు అలవాట్లను మార్చుకోకుండా ప్రతిరోజూ 1 కిలోమీటరు నడిస్తే నెలలో మీ శరీరం సుమారు 1200 నుంచి 2000 కేలరీలను ఖర్చు చేస్తుంది. వైద్యపరంగా చెప్పాలంటే దీనివల్ల నెలలో కేవలం 0.15 నుండి 0.25 కిలోగ్రాముల కొవ్వు మాత్రమే తగ్గుతుంది. అంటే అద్దంలో మీ రూపం చూసుకుంటే మీకు ఎలాంటి స్పష్టమైన మార్పు కనిపించదు. కానీ దీనిలోని సానుకూల అంశం ఏమిటంటే మీ శరీరం చురుకుగా ఉంటుంది.

## రోజుకు ఒక కిలోమీటర్ నడిస్తే ఎన్ని క్యాలరీలు కరుగుతాయి నిపుణులు చెబుతున్న సింపుల్ లెక్క ఇదే!



బరువు తగ్గడానికి జిమ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. క్రమం తప్పకుండా నడిస్తే చాలు అని వైద్యులు చెబుతుంటారు. అయితే, మనలో చాలా మందికి ఒక సందేహం ఉంటుంది. నేను రోజుకు ఇంత దూరం నడుస్తున్నాను కదా, దీనివల్ల ఎన్ని క్యాలరీలు ఖర్చవుతున్నాయి? అని. దీనికి సంబంధించిన శాస్త్రీయ విశ్లేషణను ఇప్పుడు చూద్దాం. బరువు తగ్గాలనుకునే వారికి నడక అత్యంత సులభమైన వ్యాయామం. అయితే, ఒక కిలోమీటర్ నడిస్తే ఖచ్చితంగా ఎన్ని క్యాలరీలు కరుగుతాయనేది వ్యక్తి, బరువు, నడిచే వేగంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒక కిలోమీటర్ నడకలో ఖర్చయ్యే క్యాలరీలు మీ శరీర బరువుపై ఆధారపడి ఉంటాయి. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక కిలోమీటర్ నడిస్తే సగటున 62 నుండి 65 క్యాలరీలు ఖర్చవుతాయి. మీ బరువు ఎక్కువగా ఉంటే (ఉదాహరణకు 80-90 కిలోలు), అదే ఒక కిలోమీటర్ నడకకు మీరు 80 నుండి 90 క్యాలరీలు ఖర్చు చేసే అవకాశం ఉంది. దీనిని కిలోమీటర్ల కంటే అడుగులలో లెక్కిస్తే, సుమారు 1200 నుండి 1500 అడుగులు వేస్తే ఒక కిలోమీటర్ పూర్తవుతుంది. క్యాలరీలను ప్రభావితం చేసే అంశాలు కూడా ఉన్నాయి. మెల్లగా నడవడం కంటే వేగంగా (దీతీఱంని ఝెశ్రీఎఱఅస్త్ర) నడవడం వల్ల గుండె వేగం పెరిగి ఎక్కువ క్యాలరీలు కరుగుతాయి. చదునైన రోడ్డుపై కంటే మెట్లు ఎక్కడం లేదా ఎత్తు పల్లాలు ఉన్న చోట నడవడం వల్ల శరీరంపై ఎక్కువ శ్రమ పడి క్యాలరీల వినియోగం పెరుగుతుంది. ప్రతి వ్యక్తి శరీర తత్వాన్ని బట్టి క్యాలరీలు ఖర్చయ్యే రేటు మారుతుంటుంది. ఎన్ని అడుగులు వేయాలి?: ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం 10,000 అడుగులు (సుమారు 7-8 కిలోమీటర్లు) నడవడం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఒకవేళ మీరు కేవలం బరువు తగ్గడానికే నడుస్తుంటే, ఆహార నియంత్రణతో పాటు కనీసం 45 నిమిషాల వేగవంతమైన నడక అవసరం. నడక అనేది కేవలం క్యాలరీలను కరిగించడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ ఫోన్‌లో స్టెప్ కౌంటర్ యాప్ పెట్టుకుని, రోజూ మీరు నడిచే దూరాన్ని గమనించడం వల్ల మీకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది.

## హోటల్ లాంటి క్రిస్పీ దోశలు కావాలా అయితే మీ వంటగదిలో ఈ పెనం ఉండాల్సిందే!











దోశ రుచిగా, కరకరలాడుతూ రావాలంటే పిండితో పాటు వాడే పెనం కూడా చాలా ముఖ్యం. దోశలు సరిగ్గా రాకపోవడానికి పిండి ఒక్కటే కారణం కాదు, మనం వాడే పెనం కూడా ఒక ముఖ్య కారణం. దోశలు పెనానికి అంటుకుపోకుండా, కరకరలాడుతూ రావాలంటే ఏ రకమైన తవా ఎంచుకోవాలో చెప్పే కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. అవును, హోటల్ స్టైల్‌లో క్రిస్పీగా ఉండే దోశలను ఇంట్లోనే వేసుకోవడానికి ఏ రకమైన పెనం (ఖఱ) వాడటం మంచిదో ఇప్పుడు చూద్దాం..

**కాస్ట్ ఐరన్ తవా:** దోశల కోసం ఇదే అత్యంత ఉత్తమమైన ఎంపిక. ఇది వేడిని ఎక్కువసేపు నిలిపి ఉంచుతుంది. సమానంగా పంపిణీ చేస్తుంది. ఐరన్ పెనంపై దోశలు మంచి ఎరుపు రంగులో, క్రిస్పీగా వస్తాయి. దీనిని వాడే కొద్దీ సహజమైన నాన్-స్టిక్ లాగా మారుతుంది.

కాస్ట్ ఐరన్ తవా : దోశల కోసం ఇదే అత్యంత ఉత్తమమైన ఎంపిక. ఇది వేడిని ఎక్కువసేపు నిలిపి ఉంచుతుంది. సమానంగా పంపిణీ చేస్తుంది. ఐరన్ పెనంపై దోశలు మంచి ఎరుపు రంగులో, క్రిస్పీగా వస్తాయి. దీనిని వాడే కొద్దీ సహజమైన నాన్-స్టిక్ లాగా మారుతుంది.

**నాన్-స్టిక్ తవా :** మొదటిసారి దోశలు వేసేవారికి ఇది చాలా సులభం. దీనికి నూనె చాలా తక్కువ అవసరమవుతుంది. దోశలు అసలు అంటుకోవు. అయితే, దీనిని క్లీన్ చేసేటప్పుడు స్క్రాచ్‌లు పడకుండా జాగ్రత్త వహించాలి. నాన్-స్టిక్ తవా (చీశీఅ-ర్‌ఱఎ ఖఱ): మొదటిసారి దోశలు వేసేవారికి ఇది చాలా సులభం. దీనికి నూనె చాలా తక్కువ అవసరమవుతుంది. దోశలు అసలు అంటుకోవు. అయితే, దీనిని క్లీన్ చేసేటప్పుడు స్క్రాచ్‌లు పడకుండా జాగ్రత్త వహించాలి. హార్డ్ అనోడైజ్డ్ తవా (ఖతీశ -ూఅశీఎఱఓవస ఖఱ): ఇది అల్యూమినియం కంటే బలంగా ఉంటుంది మరియు త్వరగా వేడెక్కుతుంది. దీనిపై దోశలు వేయడం సులభం. ఇది ఎక్కువ కాలం మన్నిక వస్తుంది.

**హార్డ్ అనోడైజ్డ్ తవా :** ఇది అల్యూమినియం కంటే బలంగా ఉంటుంది మరియు త్వరగా వేడెక్కుతుంది. దీనిపై దోశలు వేయడం సులభం. ఇది ఎక్కువ కాలం మన్నిక వస్తుంది.

**కార్బన్ స్టీల్ తవా :** ప్రొఫెషనల్ కుక్స్ ఎక్కువగా దీనిని వాడుతుంటారు. ఇది బరువు తక్కువగా ఉంటుంది. ఐరన్ తవా లాగే మంచి ఫలితాలను ఇస్తుంది. దోశ వేసే ముందు పెనం మరీ వేడిగా ఉండకూడదు. కొంచెం నీళ్లు చిలకరించి ఉష్ణోగ్రతను తగ్గించిన తర్వాత పిండి వేయాలి.

**కార్బన్ స్టీల్ తవా :** ప్రొఫెషనల్ కుక్స్ ఎక్కువగా దీనిని వాడుతుంటారు. ఇది బరువు తక్కువగా ఉంటుంది. ఐరన్ తవా లాగే మంచి ఫలితాలను ఇస్తుంది. దోశ వేసే ముందు పెనం మరీ వేడిగా ఉండకూడదు. కొంచెం నీళ్లు చిలకరించి ఉష్ణోగ్రతను తగ్గించిన తర్వాత పిండి వేయాలి. పెనాన్ని కడిగిన తర్వాత తడి లేకుండా తుడిచి, కొద్దిగా నూనె రాసి భద్రపరిస్తే తుప్పు పట్టకుండా ఉంటుంది. మీరు ఆరోగ్యంతో పాటు రుచిని కోరుకుంటే కాస్ట్ ఐరన్ తవాను ఎంచుకోండి. తక్కువ నూనెతో పని పూర్తి కావాలంటే నాన్-స్టిక్ తవా వైపు వెళ్లవచ్చు. సరైన పెనం ఎంపిక మీ బ్రేక్‌ఫాస్ట్‌ను మరింత రుచికరంగా మారుస్తుంది. పెనాన్ని కడిగిన తర్వాత తడి లేకుండా తుడిచి, కొద్దిగా నూనె రాసి భద్రపరిస్తే తుప్పు పట్టకుండా ఉంటుంది. మీరు ఆరోగ్యంతో పాటు రుచిని కోరుకుంటే కాస్ట్ ఐరన్ తవాను ఎంచుకోండి. సరైన పెనం ఎంపిక మీ బ్రేక్‌ఫాస్ట్‌ను మరింత రుచికరంగా మారుస్తుంది.

## నెలకు మీ ఇంట్లో ఎన్ని లీటర్ల నూనె వాడుతున్నారు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ హాఫ్ లీటర్ రూల్ పాటించండి!





చాలామంది హోటల్ ఫుడ్ కంటే ఇంటి భోజనం మేలు అనుకుంటారు. కానీ, ఇంట్లో వండే కూరలు, పప్పుల్లో నూనె ధారగా పోసే అలవాటు ఉంటే, అది తెలియకుండానే మిమ్మల్ని గుండె జబ్బుల వైపు నెడుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంట్లో వండే ఆహారం ఎంత స్వచ్ఛమైనదైనా, అందులో వాడే నూనె పరిమాణం సరిగ్గా లేకపోతే అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని చెబుతున్నారు. ఒక కుటుంబం నెలకు మీ ఇంట్లో ఎన్ని లీటర్ల నూనె వాడుతున్నారు.? ఆరోగ్యంగా ఉండాలంటే ఈ హాఫ్ లీటర్ రూల్ పాటించండి!

## ప్లాస్టిక్ బాటిల్ ఉంటే చాలు.. ఇంట్లోనే తాజా వెల్లుల్లిని పండించవచ్చు! సింపుల్ గార్డెనింగ్ టిప్స్ మీ కోసమే..







ఇంట్లోని ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగించి తక్కువ స్థలంలోనే తాజా వెల్లుల్లి, వెల్లుల్లి ఆకులను ఎలా పండించవచ్చో ఇక్కడ వివరించబడింది. ఈ పద్ధతి ద్వారా కొన్ని నెలల్లోనే తాజా వెల్లుల్లి గడ్డలను పొందవచ్చు. అలాగే మధ్యమధ్యలో వెల్లుల్లి ఆకులను కోసుకుని కూరల్లో వాడుకోవచ్చు. ఇది తక్కువ స్థలం ఉన్న అపార్ట్‌మెంట్‌లలో నివసించే వారికి, బాల్కనీ గార్డెనింగ్ చేసే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది. మార్కెట్లో వెల్లుల్లి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇలాంటి సమయంలో మనకు అవసరమైన వెల్లుల్లిని మనమే పండించుకుంటే డబ్బు ఆదా అవ్వడమే కాకుండా, రసాయనాలు లేని స్వచ్ఛమైన ఆహారాన్ని పొందవచ్చు. ఇందుకోసం ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లను ఎలా ఉపయోగించాలో సరైన పద్ధతి ఇక్కడ ఉంది. అవును మీరు విన్నది నిజమే..పెరుగుతున్న వెల్లుల్లి ధరల నేపథ్యంలో, ఇంట్లోనే ప్లాస్టిక్ బాటిళ్లలో వెల్లుల్లిని పండించడం ఒక అద్భుతమైన ఆలోచన. దీనికోసం పెద్ద తోట లేదా ఖరీదైన కుండీలు అవసరం లేదు. కేవలం 1 లేదా 2 లీటర్ల ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు ఉంటే సరిపోతుంది. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి. సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది. ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు1 లేదా 2 లీటర్లవి తీసుకోవాలి. సారవంతమైన మట్టి, వర్మీ కంపోస్ట్ లేదా పశువుల ఎరువు అవసరం. పెద్ద పరిమాణంలో ఉన్న వెల్లుల్లి రెబ్బలు తీసుకోవాలి. ముందుగా ప్లాస్టిక్ బాటిల్‌ను శుభ్రం చేసి, దాని పైభాగం (మూత ఉండే వైపు) కత్తిరించాలి. బాటిల్ అడుగున, చుట్టూ చిన్న రంధ్రాలు చేయాలి. ఇది అదనపు నీరు బయటకు వెళ్లడానికి, వేర్లకు గాలి అందడానికి సహాయపడుతుంది. ఇప్పుడు బాటిల్‌లో మట్టి, కంపోస్ట్ మిశ్రమాన్ని బాటిల్‌లో నింపాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. మట్టి మరీ గట్టిగా కాకుండా వదులుగా ఉండేలా చూసుకోవాలి. వెల్లుల్లి పాయ నుండి పెద్ద రెబ్బలను వేరు చేయాలి. రెబ్బ మొన (ౌశీఱఅ్‌వస వఅస) పైకి ఉండేలా చూస్తూ, 1-2 సెంటీమీటర్ల లోతులో మట్టిలో నాటాలి. నాటిన తర్వాత కొద్దిగా నీటిని చిలకరించాలి. ఈ బాటిల్‌ను రోజుకు కనీసం 4-6 గంటల ఎండ తగిలే చోట (బాల్కనీ లేదా కిటికీ దగ్గర) ఉంచాలి. మట్టి ఎండిపోయినప్పుడు మాత్రమే నీరు పోయాలి. ఎక్కువ నీరు పోస్తే వెల్లుల్లి కుళ్ళిపోయే ప్రమాదం ఉంది. నాటిన కొన్ని వారాల్లోనే ఆకులు పెరుగుతాయి.

## భారీగా పెరగనున్న ఉద్యోగుల జీతాలు కేంద్ర ప్రభుత్వం సూపర్ న్యూస్..



బ్యాంక్ ఉద్యోగులకు శుభవార్త. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగుల జీతాలు భారీగా పెరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ ప్రక్రియను మొదలుపెట్టనుంది. గతంలో తరహాలో ఏళ్ల పాటు కాకుండా 12 నెలల్లో ప్రక్రియ పూర్తి చేసేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ బ్యాంకుల్లో పనిచేసే ఉద్యోగులకు భారీ గుడ్ న్యూస్. వీరి జీతాలు భారీగా పెరగనున్నాయి. 13వ ద్విపక్ష ఒప్పందం కోసం చర్చలను తక్షణమే ప్రారంభించాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగులు తమ జీతాల కోసం సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రాబోయే 12 నెలల్లో వేతన సవరణ ప్రక్రియ ఖరారు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం వేతన సవరణ ప్రక్రియను ఖరారు చేయాలని సూచించింది. 2017 నవంబర్ 1 నుంచి వేతన సవరణ ప్రక్రియ అమలు చేయాలని ఆర్థిక సేవల విభాగం బ్యాంక్ అధిపతులకు లేఖ రాసింది. ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లతో పాటు గరిష్టంగా 12 నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్ స్పష్టం చేసింది. గతంలో వేతన సవరణ ప్రక్రియ అనేది సంవత్సరాలు తరబడి సాగుతూ ఉండేది. అధికారిక నియమనిబంధనలను సవరించడానికి చాలా సమయం పట్టేది. దీంతో ఉద్యోగుల్లో అసంతృప్తి ఉండేది. కానీ ఈ సారి ఆర్థిక శాఖ వ్యూహం మార్చింది. ఒప్పందంతో పాటు సంబంధిత నియమాలన్నీ ఒకేసారి సవరించే ప్రక్రియను చేపట్టనుంది. సకాలంలో ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా ఉద్యోగులు తదుపరి గడువు తేదీ నుంచే సవరించిన వేతనాల ప్రయోజనం పొందగలరని మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ బ్యాంకులు రికార్డ్ స్థాయి పనితీరును సాధించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 లక్షల కోట్లు సాధించగా.. 2024లో రూ.1.41 లక్షల కోట్లు సాధించాయి. ఇక 2025లో రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంటాయని బ్యాంకులు అంచనా వేశాయి. ప్రభుత్వ బ్యాంకులు లాభాల్లో ఉండటంతో ఉద్యోగులకు మెరుగైన జీతాలు ఇవ్వాలని, దీని వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు బ్యాంకింగ్ రంగం అనేది వెన్నెముక అని, ఉద్యోగులకు మెరుగైన జీతభత్యాలు అందించడం వల్ల వారి నైతిక స్థైర్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని కేంద్ర ప్రభుత్వం కూడా విశ్వసిస్తోంది.

## బంగారం ధరలపై ఎగిరి గంతేసే వార్త.. రాబోయే వారంలో మరింత తగ్గనున్న ధరలు..?



బంగారం కొనుగోలు చేసేవారికి గుడ్ న్యూస్ అందనుందా..? రాబోయే వారంలో ధరలు తగ్గనున్నాయా..? అంటే అవుననే అంటున్నారు నిపుణులు. ఫెడ్ సమావేశం, ఇరాన్-అమెరికా మధ్య చర్చలపై అనిశ్చిత నెలకొంది. అలాగే డాలర్ క్రమక్రమంగా బలపడుతోంది. దీంతో ధరలు మరింత పడిపోతాయని అంటున్నారు. బంగారం, వెండి ధరలు మరింత చౌకగా మారనున్నాయా..? రాబోయే వారంలో ధరలు మరింత తగ్గనున్నాయా..? అంటే అవుననే వార్తలు నిపుణుల నుంచి వినిపిస్తున్నాయి. గత వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూ వస్తోన్నాయి. దీంతో రాబోయే వారంలో కూడా పతనం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తారు. రాబోయే వారంలో గోల్డ్,సిల్వర్ ధరలు ఒత్తిడిలో కొనసాగవచ్చని అంటున్నారు. ఇందుకు అనేక కారణాలు కూడా చెబుతున్నారు. ఫెడ్ సమావేశం, యూఎస్-ఇరాన్ మధ్య చర్చలు, డాలర్ బలపడటం వల్ల గోల్డ్ రేట్లలో పతనం చూడవచ్చని అభిప్రాయపడుతున్నారు. అలాగే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలపై ఇన్వెస్టర్లు ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలో బంగారం ధరలపై దీని ప్రభావం పడే అవకాశముందని అంటున్నారు.


ఉద్రిక్తతలు పెరిగితే..

ఇక డాలర్ బలంగా ఉండి అంతర్జాతీయంగా ఉద్రిక్తలు తగ్గితే గోల్డ్ రేట్లు భారీగా తగ్గే అవకాశముంది. ఇక వెండి ధరల్లో కూడా అస్థిరత కొనసాగే అవకాశముందని నిపుణులు చెబుతున్నారు. అయితే కేంద్ర బ్యాంకులు మృదువైన సంకేతాలు ఇచ్చినా లేదా భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగినా పసిడి ధరలు పుంజుకోవచ్చని అంటున్నారు. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తగ్గితే బంగారం, వెండి ధరలు భారీగా కుప్పకూలే అవకాశముందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఉద్రిక్తతలు తగ్గడం వల్ల బంగారంపై డిమాండ్ తగ్గుతుంది. దీని వల్ల ధరలు తగ్గుతాయని అంటున్నారు. అదే ఉద్రిక్తతలు పెరిగే మాత్రం ధరలు పెరిగే అవకాశముంటుందని నిపుణులు అంచనా వేస్తారు. అలాగే ఇరాన్ హోర్ముజ్ జలసంధిపై పరిమితులు విధించింది. అక్కడ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

కొనసాగుతున్న టెన్షన్

హర్ముజ్ జలసంధి వద్ద టెన్షన్ వాతావరణం ఉండటంతో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం పెరిగి మార్కెట్ అస్థిరత పెరిగే అవకాశాలుంటాయని చెప్పవచ్చు. ఇక ఏప్రిల్ 29వ తేదీన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ సమావేశం జరగనుంది. వడ్డీ రేట్లు, ఆర్థిక సూచిలు, ద్రవ్యోల్బణంపై ఫెడ్ వైఖరిని బట్టి మార్కెట్లు ప్రభావితం అవుతాయి. ఫెడ్ కఠిన వైఖరి ప్రదర్శిస్తే డాలర్ బలపడుతుంది. దీని వల్ల బంగారం, వెండిపై ఒత్తిడి మరింత పెరగవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,54,040 వద్ద కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,41,200 వద్ద ట్రేడవుతోంది.

## బ్యాంకు అకౌంట్ లేకున్నా గూగుల్ పేతో పైసలు పంపొచ్చు ఎలా అంటే..?




బ్యాంకు ఖాతా ఉంటేనే యూపీఐ పేమెంట్స్ చేయొచ్చు.. ఇది ఇప్పటివరకు మనందరికీ తెలిసిన రూల్.. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. మీ దగ్గర బ్యాంకు అకౌంట్ లేకపోయినా, మీరు గూగుల్ పే ద్వారా చిటికెలో పేమెంట్స్ చేయొచ్చు. ఇది ఎలా సాధ్యం అనుకుంటున్నారా..? గూగుల్ పే తీసుకొచ్చిన సరికొత్త యాప్షన్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..మన దేశంలో ఎక్కడ చూసిన డిజిటల్ చెల్లింపులే. ఫోన్ పే, గూగుల్ పే వచ్చాక నగదు వాడకమే లేకుండా పోయింది. అయితే ఇప్పటి వరకు ఉన్న ఒకే ఒక్క నిబంధన ఏంటంటే.. యూపీఐ ద్వారా డబ్బులు పంపాలన్నా, క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నా ఖచ్చితంగా బ్యాంకు ఖాతా ఉండాలి. కానీ దేశంలోని అత్యధిక శాతం మందికి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులకు, విద్యార్థులకు సొంతంగా బ్యాంకు అకౌంట్స్ ఉండవు. ఈ అడ్డంకిని తొలగిస్తూ టెక్ దిగ్గజం గూగుల్ పే ఒక సంచలన ఫీచర్‌ను తీసుకువచ్చింది. అదే పాకెట్ మనీ.

ఏమిటీ పాకెట్ మనీ ఫీచర్..?

ఈ ఫీచర్ ద్వారా ఒక వ్యక్తి తన బ్యాంకు ఖాతాను మరొకరి గూగుల్ పే ఖాతాకు లింక్ చేయవచ్చు. అంటే అకౌంట్ ఉన్న వ్యక్తి తన ఖాతా నుంచి కొంత యాక్సెస్‌ను అకౌంట్ లేని వ్యక్తికి ఇస్తాడు. తద్వారా రెండో వ్యక్తి తన ఫోన్ ద్వారా యూపీఐ చెల్లింపులు చేసినా ఆ సొమ్ము మాత్రం మొదటి వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచే డెబిట్ అవుతుంది. దీనివల్ల ప్రతి ఒక్కరికీ సొంత అకౌంట్ ఉండాలనే నిబంధన లేకుండానే డిజిటల్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు.

ఈ ఫీచర్‌ను సెటప్ చేయడం ఎలా..?

ఈ ప్రక్రియ చాలా సులభంగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.

అకౌంట్ ఉన్నవారు: మీ గూగుల్ పే యాప్‌లోకి వెళ్లి.. పాకెట్ మనీ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ కాంటాక్ట్ లిస్ట్ నుండి ఎవరినైతే లింక్ చేయాలనుకుంటున్నారో వారి నంబర్‌ను సెలెక్ట్ చేయాలి.

అకౌంట్ లేనివారు: మీరు ఎంపిక చేసిన వ్యక్తి ఫోన్‌లో కూడా గూగుల్ పే యాప్ ఉండాలి. వారికి ఒక ఇన్విటేషన్ లింక్ వెళ్తుంది, దానిని వారు యాక్సెప్ట్ చేయాలి.

రిలేషన్‌షిప్: సెటప్ చేసే సమయంలో సదరు వ్యక్తితో మీకు ఉన్న రిలేషన్ ఏంటో చెప్పాలి.

లిమిట్ సెట్టింగ్: ఒక నెలలో వారు గరిష్టంగా ఎంత ఖర్చు చేయవచ్చో మీరు ముందే నిర్ణయించవచ్చు.

భద్రత నియంత్రణ

డబ్బు మీ అకౌంట్ నుంచి పోతుంది కాబట్టి, గూగుల్ పే ఇందులో పూర్తి కంట్రోల్‌ను మీకు ఇచ్చింది.

మీ అకౌంట్‌ను వాడుతున్న వ్యక్తి ఎక్కడ, ఎంత ఖర్చు చేస్తున్నారో మీ యాప్‌లో రియల్ టైమ్ నోటిఫికేషన్లు వస్తాయి.

# మీరు వాడిన దానికంటే ఎక్కువ కరెంట్ బిల్లు వస్తుందాఒక్క కాల్‌తో సమస్యకు చెక్ పెట్టండిలా..




ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు ఫుల్ స్పీడ్‌లో తిరుగుతున్నాయి. అయితే గాలి చల్లగా ఉన్నా.. నెలాఖరున వచ్చే కరెంట్ బిల్లు మాత్రం చెమటలు పట్టిస్తోంది.. మీరు వాడిన దానికంటే ఎక్కువ బిల్లు వస్తోందా మీటర్ రీడింగ్‌లో తప్పులున్నాయని అనుమానంగా ఉందా ఆందోళన వద్దు.. ఒక్క కాల్‌తో మీ సమస్యకు ఎలా చెక్ పెట్టాలో తెలుసుకుందాం. భానుడి భగభగలు మొదలయ్యాయి. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే వీటి వాడకంతో పాటు నెలాఖరున వచ్చే విద్యుత్ బిల్లు కూడా సామాన్యుల జేబుకు చిల్లు పెడుతోంది. చాలా సందర్భాల్లో మనం వాడిన దానికంటే ఎక్కువ బిల్లు రావడం, రీడింగ్‌లో తప్పులు జరగడం చూస్తుంటాం. ఇలాంటప్పుడు ఆందోళన చెందకుండా, మీ హక్కులను ఎలా ఉపయోగించుకోవాలో, బిల్లును ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**అధిక బిల్లుకు కారణాలేంటి..?**

కేవలం వాడకం పెరగడమే కాకుండా ఇతర సాంకేతిక కారణాల వల్ల కూడా బిల్లు భారీగా రావచ్చు.

మీటర్ లోపాలు: విద్యుత్ మీటర్ మొరాయించడం లేదా వేగంగా తిరగడం.

రీడింగ్ తప్పులు: సిబ్బంది రీడింగ్ తీసేటప్పుడు అంకెలు తప్పుగా నమోదు చేయడం.

బకాయిలు: గత నెల కట్టిన బిల్లు అప్‌డేట్ కాకపోవడం వల్ల, ఆ మొత్తం ప్రస్తుత బిల్లులో కలిసి రావడం.

పరిష్కారం మీ చేతుల్లోనే: హెల్ప్‌లైన్ నంబర్ 1912

విద్యుత్ బిల్లులో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే మీరు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా 1912 అనే ఒకే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 1912కు కాల్ చేసి, మీ కస్టమర్ ఐడి లేదా == నంబర్ చెబితే ప్రతినిధులు ఫిర్యాదు నమోదు చేసుకుంటారు. ఈ నంబర్ రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

వాట్సాప్ ద్వారా సులభంగా..

కాల్ చేయడం ఇబ్బందిగా అనిపిస్తే, మీరు వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫోన్‌లో 8800001915 నంబర్‌ను సేవ్ చేసుకోండి.

అని మెసేజ్ పంపి, అక్కడ వచ్చే ఆప్షన్లలో మీ భాషను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయండి.

ఫిర్యాదు చేశాక మీకు వచ్చే రిఫరెన్స్ నంబర్ ద్వారా మీ సమస్య ఏ దశలో ఉందో ట్రాక్ చేయవచ్చు. సాధారణంగా 3 నుండి 7 రోజుల్లో అధికారులు మీ ఇంటికి వచ్చి మీటర్ తనిఖీ చేస్తారు.

బిల్లు తగ్గించుకోవడానికి చిట్కాలు

ఫిర్యాదు చేయడంతో పాటు మనం కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బిల్లును నియంత్రించవచ్చు..

బల్బులు: పాత ఫిలమెంట్ బల్బుల స్థానంలో ూజుఱ బల్బులను వాడండి. ఇవి 80శాతం వరకు విద్యుత్‌ను ఆదా చేస్తాయి.

స్టార్ రేటింగ్: ఏసీ లేదా ఫ్రిజ్ కొనేటప్పుడు 5-స్టార్ రేటింగ్ ఉన్నవి ఎంచుకోండి.సీ టెంపరేచర్: ఏసీని ఎప్పుడూ 24ళీజ నుండి 26ళీజ మధ్య ఉంచడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గి బిల్లు తక్కువగా వస్తుంది.

అనవసర ప్లగ్స్: వాడనప్పుడు మొబైల్ ఛార్జర్లు, టీవీ స్విచ్‌లు ఆపివేయండి. ప్లగ్ పాయింట్లలో ఉండే లీకేజ్ కరెంట్ కూడా బిల్లు పెరగడానికి కారణమవుతుంది.

# ఆక్సిజన్ సిలిండర్ లేకుండా ఈ రైలు ఎక్కలేరయ్యో.. ప్రపంచంలోనే అత్యంత సాహసోపేత ప్రయాణం ఎక్కడో తెలుసా..?



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు మార్గంలో ప్రయాణించడం అంటే అది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, అదొక గొప్ప సాహసం. సముద్ర మట్టానికి వేల అడుగుల ఎత్తులో, మేఘాల మధ్య సాగే ఈ అద్భుత రైలు ప్రయాణం గురించి వింటే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. టికెట్ ధర సామాన్యులకు అందుబాటులో ఉన్నా, ఈ ప్రయాణానికి గుండె ధైర్యం మాత్రం పుష్కలంగా ఉండాలండోయ్..! ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే లైన్‌గా పేరుగాంచిన క్వింగ్హై-టిబెట్ రైల్వే మార్గం అద్భుతాలకు నిలయం. దాదాపు 1,956 కిలోమీటర్ల పొడవున్న ఈ రైలు మార్గం ప్రయాణికులకు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తుంది. ఈ ప్రయాణంలో రైలు సగటున 4,000 మీటర్ల (సుమారు 13,123 అడుగులు) ఎత్తులో పరుగులు తీస్తుంది. ప్రయాణంలో అత్యున్నత పాయింట్ అయిన 'టాంగులా పాస్' వద్ద రైలు ఏకంగా 5,072 మీటర్ల (16,640 అడుగుల) ఎత్తుకు చేరుకుంటుంది. ఆ సమయంలో మనం భూమిపై ఉన్నామా లేక ఆకాశంలో విహరిస్తున్నామా అన్నంత అనుభూతి కలుగుతుంది.

**ప్రాణవాయువు పడిపోయే ఎత్తులో అత్యాధునిక రక్షణ..**

సాధారణంగా ఇంత ఎత్తులో ఆక్సిజన్ స్థాయిలు భూమిపై కంటే 40 శాతం తక్కువగా ఉంటాయి. శ్వాస తీసుకోవడం చాలా కష్టతరంగా మారుతుంది. అందుకే ఈ రైలును ప్రత్యేకంగా రూపొందించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రైలులో రెండు రకాల ఆక్సిజన్ వ్యవస్థలు పనిచేస్తాయి. ఈ వ్యవస్థల ద్వారా రైలు లోపల ఆక్సిజన్ పరిమాణాన్ని బయటి వాతావరణం కంటే 23 శాతం అదనంగా పెంచుతారు. అయినప్పటికీ, రైలు గరిష్ట ఎత్తుకు చేరుకున్నప్పుడు ప్రయాణికుల సీట్ల పైన ఉండే ఆక్సిజన్ మాస్కులు వాటంతట అవే కిందకు వస్తాయి. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించేందుకు రైలులోనే ఆసుపత్రి తరహా ఏర్పాట్లు ఉంటాయి.

**కనువిందు చేసే ప్రకృతి దృశ్యాలు..**

ఆక్సిజన్ సమస్యలు ఉన్నప్పటికీ, కిటికీ గుండా కనిపించే ప్రకృతి దృశ్యాలు ప్రయాణికుల అలసటను మర్చిపోయేలా చేస్తాయి. బీజింగ్, షాంఘై వంటి నగరాల నుంచి ప్రారంభమై టిబెట్ మంచు కొండల గుండా ఈ రైలు సాగుతుంది. నీలిరంగు ఆకాశం కింద తెల్లటి మంచుతో కప్పబడిన పర్వతాలు, పచ్చని లోయలు ప్రయాణికులకు మరపురాని జ్ఞాపకాలను మిగిలిస్తాయి. ఈ అద్భుత దృశ్యాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు.

**సామాన్యులకు అందుబాటులో టికెట్ ధరలు..**

ఇంతటి సాహసోపేతమైన, విలాసవంతమైన ప్రయాణానికి లక్షల రూపాయలు ఖర్చవుతాయని అనుకుంటే పొరపాటే. ప్రయాణికుల సౌకర్యార్థం ఇందులో మూడు రకాల తరగతులు ఉన్నాయి:

హార్డ్ సీట్: ఇది అత్యంత చౌకైనది. దీని ధర కేవలం 212 రూపాయలు (360 యెన్లు) మాత్రమే.

హార్డ్ స్లీపర్: దీని టికెట్ ధర సుమారు 425 రూపాయలు (720 యెన్లు).

సాఫ్ట్ స్లీపర్: ఇది అత్యంత విలాసవంతమైనది. ప్రతి క్యాబిన్‌లో 4 బెర్త్‌లు, టీవీ స్క్రీన్, టేబుల్, ప్రతి ప్రయాణికుడికి ప్రత్యేక ఆక్సిజన్ అవుట్‌లెట్ ఉంటాయి. దీని ధర దాదాపు 675 రూపాయలు (1144 యెన్లు).20 నుంచి 22 గంటల పాటు సాగే ఈ సుదీర్ఘ ప్రయాణం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అద్భుతమైన అనుభవంగా మిగిలిపోతుందనడంలో సందేహం లేదు.

# వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌పై మరో అప్డేట్.. కేవలం 4 గంటల్లోనే ప్రయాణంఈ రూట్లోనే..









వందే భారత్ బుల్లెట్ రైళ్లను వచ్చే ఏడాదిలో వచ్చే ఏడాదిలో ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తోంది. ఈ రైళ్లు అత్యంత వేగంగా ప్రయాణిస్తాయి. ప్రస్తుతం ఉన్న వందే భారత్ రైళ్ల తరహాలోనే వీటి డిజైన్ అనేది ఉంటుంది. కానీ బుల్లెట్ రైళ్ల వేగాన్ని ఇవి కలిగలి ఉంటాయి.

రైల్వేశాఖ వచ్చే ఏడాదిలో బుల్లెట్ రైళ్లను తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ బుల్లెట్ రైళ్లను తీసుకురానుంది. ఇప్పటికే వందే భారత్, వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌లు ఉండగా.. ఇప్పుడు వందే భారత్ బుల్లెట్ రైళ్లను కూడా ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంగా ఇవి ప్రయాణిస్తాయి. తొలి రైలు ఢిల్లీ-పాట్నా మధ్య ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు

**1 / 5**

ఇటీవల బెంగళూరులోని బీఈఎంఎల్ ప్లాంట్‌ను రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆదిత్య కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఇది ప్రత్యేక కాంప్లెక్స్ కాగా.. ఇక్కడ బీ28 అని పిలవబడే భారత్ మేడ్ బుల్లెట్ ట్రైన్ సెట్ తయారుకానుంది. ఇక్కడ హైస్పీడ్ రూళ్లు, బీ28 రైళ్లు తయారుచేస్తారు. ఈ కాంప్లెక్స్‌లో తయారయ్యే బీ28 ట్రైన్ సెట్‌ను వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు.

**2 / 5**

స్వదేశీ టెక్నాలజీతో ఈ వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ ట్రైన్ చూడటానికి వందే భారత్ రైలు తరహాలో ఉంటుంది. కానీ బుల్లెట్ రైలు వేగాన్ని పోలి ఉంటుంది. దీని వల్ల ఈ రైలుకు వందే భారత్ బుల్లెట్ ట్రైన్‌గా పిలుస్తున్నారు. ఈ ట్రైన్ తయారీని వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. వచ్చే ఏడాదికల్లా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు.

3 / 5

మరోవైపు కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. బీ28 బుల్లెట్ రైలు అనేది స్వయం సమృద్ధి గల వెర్షన్ అని, బీఈఎంఎల్, ఐసిఎఫ్ సంయుక్తంగా డిజైన్ చేశాయన్నారు. బీఈఎంఎల్‌లోనే దీని తయారీ జరుగుతుందని, బుల్లెట్ రైళ్ల తయారీ కోసమే ప్రత్యేకంగా ఆదిత్య కాంప్లెక్స్ రూపొందించామన్నారు. ఇక్కడ అత్యాధునిక యంత్రాలు ఉంటాయని, అవి అత్యంత ఖచ్చితత్వంతో పని చేస్తాయన్నారు. దీనికి అనుగుణంగానే ఇక్కడ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు.

**4 / 5**

వందే భారత్ బుల్లెట్ రైలు బెంగళూరు నుంచి చెన్నైకు 73 నిమిషాల్లో చేరుకుంటుంది.


# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!



మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు.

సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం. వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్: రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్: తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం: రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం. సోషల్ మీడియా క్వీన్: మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.





# బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి డేట్ ఫిక్స్? ఎప్పుడంటే?



ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్ లో మరో శుభవార్త చక్కర్లు కొడుతోంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన వ్యక్తిగత జీవితంలో కొత్త ఛాప్టర్ కు రెడీ అవుతున్నారు. ఆయన వివాహం గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలకు ఇప్పుడు స్పష్టత వచ్చింది. తాజాగా అందిన సమాచారం ప్రకారం.. ఆయన నిశ్చితార్థం ఈ నెల 5న తిరుమలలో జరగనుంది. తిరుమలలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో సాయి శ్రీనివాస్ ఎంగేజ్మెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యే ఆ వేడుకతో వివాహ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. నిశ్చితార్థం తర్వాత వివాహ వేడుకలు గ్రాండ్ నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. వివాహానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ అన్ని ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలుపెట్టారని వినికిడి. ఇటీవలే సాయి శ్రీనివాస్ రోకా వేడుక సాదాసీదాగా కుటుంబ సభ్యుల మధ్య జరిగింది. సాయి శ్రీనివాస్ కు కాబోయే వధువు పేరు కావ్య రెడ్డి. హైదరాబాద్ కు చెందిన ఆమెకు సినీ రంగంతో ఎలాంటి సంబంధం లేదని సమాచారం. ఆమె ప్రముఖ న్యాయవాది కుమార్తెగా తెలిసింది. కొంతకాలంగా వీరిద్దరూ పరస్పరం పరిచయం పెంచుకుని ప్రేమలో ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఇరువైపుల కుటుంబ సభ్యుల అంగీకారంతో ఒక్కటవుతున్నారట. అయితే అల్లుడు శీను చిత్రంతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్.. ఆ తర్వాత జయ జానకి నాయక వంటి యాక్షన్ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే రాక్షసుడు వంటి థ్రిల్లర్ తో నటుడిగా తన ప్రతిభను మరోసారి నిరూపించారు. కమర్షియల్, యాక్షన్, థ్రిల్లర్ జానర్లలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయి. హైందవ, టైసన్ నాయుడు వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా గడుపుతున్నారు. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! కెరీర్ పరంగా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. వివాహానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు సినీ ప్రముఖులు కూడా వేడుకల్లో పాల్గొనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా శ్రీనివాస్ వివాహం ఇటీవలి కాలంలో టాలీవుడ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన వేడుకల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.

# ట్రెండింగ్ లో సమంత.. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్!

రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో మనందరికీ తెలిసిందే. తాజాగా ఒక చిన్న పాపతో సామ్ మాట్లాడిన క్యూట్ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. గతంలో ఒక మహిళా ట్రైలర్ తన ప్రమోషన్ కోసం సమంత, సుమల ఫోన్ కాల్ సంభాషణను వాడగా, ఇప్పుడు ఈ చిన్నారి వీడియో సమంతను సైతం కట్టిపడేసింది. ఆ పాప ముద్దు ముద్దు మాటలకు ముగ్ధురాలైన సామ్, స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఆ పాప ముద్దు మాటలు.. సామ్ ఫిదా: రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో సమంత ఆ పాపను తన ఇంటికి రమ్మని పిలవడం, దానికి ఆ చిన్నారి "మా అమ్మను అడిగి వస్తాను" అని చెప్పడం భలే గమ్మత్తుగా ఉంది. ఈ క్యూట్ సంభాషణ సమంత దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా సెలబ్రిటీలు ఇలాంటివి పెద్దగా పట్టించుకోరు కానీ, ఆ పాప అమాయకత్వం నచ్చడంతో సామ్ వెంటనే తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి ప్రశంసలు కురిపించింది. ఆ స్టార్ హీరోయిన్ గుర్తింపు దక్కడంతో ఆ చిన్నారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. డబ్బింగ్ మోడ్ లో 'మా ఇంటి బంగారం': ఇక సినిమాల విషయానికి వస్తే, సమంత ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తోంది. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిపోయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించినట్లు మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. సమంత తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతుండటంతో ఆ క్యారెక్టర్ ఎమోషన్స్ ఇంకా బాగా పండుతాయని చిత్ర యూనిట్ నమ్ముతోంది. ఓ బేబి' కాంబో మ్యాజిక్.. మే 15న రిలీజ్: గతంలో సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన 'ఓ బేబి' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో 'మా ఇంటి బంగారం' పై క్యూరియాసిటీ నెలకొంది. ఇక ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, సీనియర్ నటి గౌతమి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ నారాయణన్ అదిరిపోయే సంగీతాన్ని అందిస్తున్నారు.ఇక అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు గుండెకు హత్తుకునే బలమైన ఎమోషన్స్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. సమ్మర్ కానుకగా మే 15న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. సమ్మర్ లో సామ్ సందడి: మొత్తానికి సమంత అటు సోషల్ మీడియాలో తన క్యూట్ పోస్ట్‌లతో, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతోంది. 'మా ఇంటి బంగారం' టీజర్ మరియు సమంత లుక్స్ చూస్తుంటే ఈసారి బాక్సాఫీస్ వద్ద సామ్ మ్యాజిక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పై వస్తున్న సినిమా కావడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. మరి మే 15న థియేటర్లలో ఈ 'బంగారం' ఎలాంటి వసూళ్లను రాబడుతుందో వేచి చూడాలి. సమ్మర్ సెలవుల్లో ఫ్యామిలీతో కలిసి చూసే పక్కా ఎంటర్టైనర్ కాబోతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# దళపతి విజయ్ యుద్ధం ఇప్పుడే మొదలైందా?

దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు.



సమాజంలో పేరు, పాపులారిటీ, పలుకుబడి ఉన్నవాళ్లు, ముఖ్యంగా సినిమా స్టార్లు రాజకీయాల్లోకి వస్తున్నారంటే ఉండే హంగామా..అప్పటి వరకు రాజకీయాల్లో ఉన్న పార్టీలు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఇది తమిళ రాజకీయాల్లో ఎంజీఆర్, జయలలిత, తెలుగు దేశం పార్టీని స్థాపించి స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలోనూ.. ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించి చిరంజీవి ఎంట్రీ ఇవ్వాలనుకున్న టైమ్‌లోనూ..పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన టైమ్‌లోనే ఇదే జరిగింది. వీరంతా రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలో వీళ్లపై బురద చల్లని రాజకీయ పార్టీ లేదు. రాజకీయ నాయకుడు లేడు. కారణం భయం. ఎక్కడ తమని మించి పోయి ఏళ్లుగా గూడుకట్టుకున్న పార్టీలని పాతరేస్తారేమోననే భయం. తమిళనాట స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న వేళ కూడా ఇదే తంతు రిపీట్ అవుతోందనే చర్చ జరుగుతోంది. దీనికి విజయ్ పార్టీ ప్రచార సభల్లో జరుగుతున్న సంఘటనలు కూడా ఆజ్యం పోస్తున్నాయి. విజయ్ టీవీకే పార్టీని ప్రకటించి భారీ బహిరంగ సభని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఎట్టకేలకు యష్ స్టార్‌డమ్‌ని ఒప్పుకున్న హిందీ స్టార్ పార్టీ ప్రకటన అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తడం తెలిసిందే. ఆ తరువాత కరూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఘోరం జరిగింది. కెపాసిటీకి మించి అభిమానులు భారీ స్థాయిలో పాల్గొనడంతో అక్కడ సెక్యూరిటీ చేతులెత్తేసింది. ఫలితం 40 మందికి పైగా నిండు ప్రాణాలు బలయ్యాయి. అబిమానులతో పాటు దారిలో వెళుతూ వెళుతూ విజయ్ కనిపించగానే చూడాలనే ఉత్సాహంతో అక్కడికి చేరిన వారు కూడా మృత్యువాతపడటం అందరిని కలిచివేసింది. దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు. పార్టీ జెండాపై వివాదం. దీనిపై కొన్ని రోజులు వివాదం నడిచింది. ఇక విజయ్ నటించిన -జన నాయగన్- చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం..సినిమా రిలీజ్‌కు రెడీగా ఉన్నా గత మూడు నెలలుగా రిలీజ్‌కు నోచుకోకపోవడం. దీని వెనుక తనని ఇబ్బంది పెట్టాలనే కుట్ర కోణం ఉందని విజయ్ బాహాటంగానే స్టేట్మెంట్ ఇవ్వడం సంచలనం సృష్టించింది. ఇవన్నీ ఒకెత్తయితే భార్య సంగీత తన నుంచి విడాకులు కోరుతూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని ఆశ్రయించడం సంచలనంగా మారింది. అంతే కాకుండా విడాకులు మంజూరు అయ్యేంత వరకు తనని విజయ్ ఇంటిలోనే ఉండేలా చూడాలని సంగీత మరో పిటీషన్ వేయడం. అదే సమయంలో త్రిషతో కలిసి విజయ్ చెన్నైలో ఓ పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొనడంతో వివాదం మరో మలుపు తిరిగింది. తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విజయ్, త్రిషల బంధంపై సంచలన వ్యాఖ్యలు చేయడం, త్రిష ఇంటిని వీడి విజయ్ బయటికి రావాలని సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఏప్రిల్‌లో జరగనున్న తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తన టీవీకే పార్టీ అత్యధిక సీట్లని గెలిస్తేనే విజయ్‌కి ప్రశాంతత లేదంటే గెలిచిన పార్టీ విజయ్‌ని టార్గెట్ చేయడం ఖాయమని,విజయ్ అసలు యుద్ధం ముందుందని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మరి విజయ్ కూడా దీనికి రెడీగానే ఉన్నట్టుగా కనిపిస్తున్నాడు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com